ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

గురువారం 1 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 105 | పేజీలు 12 | వెల: 6.50


Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

ట్రంప్- మోదీ

ఫోన్ సంభాషణ

ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై చర్చ!

ప్రపంచ శాంతి భద్రతలపైనా సమాలోచనలు



2



2

ఏఐ కాదు.. ఇకపై ఎస్ఐ

సూపర్ ఇంటెలిజెన్స్‌గా పేరు మార్పు

డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం



నేడు తెలంగాణ

కేబినెట్ సమావేశం

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన భేటీ

కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్

పలు అంశాలపై చర్చ జరిగే అవకాశం

కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం!

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (సింగిడి):
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత త్వంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నేడు జరగనుంది.

2

రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి

బొగ్గు, నీళ్లు, స్థలం మనది..రాజస్థాన్‌తో ఒప్పందం ఎందుకు

రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూటి ప్రశ్న

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (సింగిడి):
తెలంగాణ విద్యుత్ రంగంలో సింగరేణి–రాజస్థాన్ ఒప్పందం మరోసారి రాజకీయ చర్చకు దారితీసింది. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో ఉత్పత్తయ్యే విద్యుత్‌లో రాజస్థాన్‌కు వాటా ఇవ్వడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి అని.. దాని పెట్టుబడులు, వనరులు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలకు ఎందుకు వినియోగించాలంటూ ప్రశ్నించారు. హరీశ్‌రావు లేఖలో ప్రధానంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ప్రస్తావించారు.



2

కాంగ్రెస్ పాలనపై

ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు

బీఆర్ఎస్-బీజేపీ మధ్య పొత్తు ఉండబోదు

రాష్ట్ర రాజకీయాలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (సింగిడి):
వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని.. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ స్పష్టం చేశారు.



2



22ఏలో మరిన్ని రకాల


ఆస్తుల రిజిస్ట్రేషన్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

2

నిషేధిత ఆస్తుల జాబితాపై పునఃపరిశీలన

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (సింగిడి):
22ఏలోని నిషేధిత జాబితా పరిధిలో ఉన్న పలు రకాల ఆస్తులకు సంబంధించి ప్రభుత్వం మరింత ఉపశమనం కల్పించేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఇదివరకు ప్రభుత్వ సంస్థల నుంచి అనుమతులు పొందిన లేదా కోర్టు తీర్పులు ఉన్న ఆస్తులను సెక్షన్ 22ఏ పరిమితి నుంచి మినహాయించి రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇస్తున్న విధానాన్నే, ఇప్పుడు సెక్షన్ 22ఏ(1)బి కింద ఉన్న ఆస్తులకు కూడా వర్తింపజేయాలని సర్కార్ నిర్ణయించింది.



ఈ సారి ఎంత..?

40 శాతం సాధ్యమేనా..?

2

- **డిమాండ్ గా మిగిలిపోతుందా..?**
- **సింగరేణి లాభాల వాటా పై కార్మికుల్లో చర్చ.**
- **10 శాతం నుంచి 34 శాతానికి పెరిగిన వాటా.**
- **గతేడాది ఒక్కో కార్మికునికి రూ.1.95 లక్షలు.**
- **20 ఏళ్ల లాభాలు.. లెక్కలు..**

ఏదాది పొడవునా బొగ్గు గనుల్లో శ్రమించే కార్మికుడికి సంస్థ లాభాల్లో కొంత వాటా దక్కుతోంది. ఒకప్పుడు 10 శాతంగా ప్రారంభమైన లాభాల వాటా.. క్రమంగా పెరుగుతూ 34 శాతానికి చేరింది.ఇప్పుడు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంస్థ ఎంత లాభం ఆర్జించింది..? అందులో కార్మికులకు ఎంత వాటా ఇస్తారు..? ఒక్కో కార్మికుడి చేతికి ఎంత వస్తుంది..? అనే ప్రశ్నలు సింగరేణి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారాయి.
(స్టేట్ బ్యూరో - సింగిడి)

గతేడాది సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల వాటా ప్రకటించింది.2024-25లో పన్నులు పోగా సంస్థకు రూ.6,394 కోట్ల లాభం వచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో రూ.4,034 కోట్లను సంస్థ విస్తరణకు కేటాయించగా, మిగిలిన రూ.2,360 కోట్లలో 34 శాతం లెక్కన రూ.819 కోట్లను కార్మికుల బోనస్‌గా ప్రకటించారు.దాదాపు 71 వేల మంది కార్మికులకు ప్రయోజనం కలిగేలా తీసుకున్న ఈ నిర్ణయంతో ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 చొప్పున అందింది.

రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సిరిసిల్లలో "పాదయాత్ర" చేసిన తొలి ముఖ్యమంత్రి

జన సంద్రంగా మారిన సిరిసిల్ల

దమ్ముంటే అసెంబ్లీలో తేల్చుకుందాం రా..

అంటూ కేటీఆర్ సవాల్

రాజకీయంగా హిట్ పెంచిన సభ

నిర్వాసిత గ్రామాలకు సిరిసిల్ల నేతన్నలకు వరాలు

పద్మశాలీలకు ప్రాధాన్యత





తెలంగాణ రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా సిరిసిల్లకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వం విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు.
సిరిసిల్ల ప్రతినిధి,
సెప్టెంబరు 30 (సింగిడి)

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా బహిరంగ సభ వేదికు వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంత ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామని అన్నారు. సిరిసిల్ల నేత కార్మికుల కోసం 1741 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లాకు 17వేల కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. నులుడిపోఏర్పాటు విషయాన్ని ప్రస్తావించారు. కోటి ఆరు లక్షల కుటుంబాలకు మూడు కోట్ల 46 లక్షల లబ్ధిదారులకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా 12,000 కోట్ల రూపాయలతో ఉచిత బస్సు కోసం చెల్లించినట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన బతుకమ్మ చీరలు కట్టుకునేలా లేవని కానీ ఇందిరమ్మ చీరల విషయంలో అక్కాచెల్లెళ్లు మురిసిపోతున్నారని అన్నారు. ఈసారి ఆకుపచ్చ చీరలను అందిస్తామని తెలిపారు. 36 వేల కోట్లు రుణమాఫీ కింద రైతులకు చెల్లించడం ...మిగతా 2లో



అదనపు డిక్లరేషన్

2

తొలగింపు

ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

ఫారం-6లో కీలక మార్పు చేసిన ఈసీ

సర్ పూర్తయిన రాష్ట్రాలకు వర్తింపు

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) వివాదం కొనసాగుతున్న వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునే వారికి సంబంధించిన ఫారం-6లో కీలక మార్పు చేసింది.

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 (సింగిడి)

చిన్న పొదుపు పథకాలపై

వడ్డీ రేట్లు యథాతథం

2

ఎలాంటి మార్పు లేదని

ప్రకటించిన కేంద్ర ఆర్థిక శాఖ

క్లబ్బు పేరుతో గబ్బు పనులు

వెలుగుచూసిన రూ 30 కోట్ల భాగోతం.. ప్రతీ దందాలో వాటాలు

అనుకూలంగా లేని సభ్యులపై కుట్రలు.. నమ్మితే నట్టేటముంచిండని ఆరోపణలు.. అవిశ్వాసం దిశగా సంతకాలు



ప్రముఖ రాజకీయపార్టీ నుండి అసెంబ్లీ టికెట్ అయినా తెచ్చుకోవచ్చుగానీ ఆ ప్రెస్ క్లబ్ లో మెంబర్ షిప్ సాధ్యం కాదన్న సందర్భాలూ లేకపోలేవు.అంతటి ఘన చరిత్రగల సదరు క్లబ్ కు ప్రస్తుతం కెప్టెన్ గా ఉన్న వ్యక్తి చెరపలేని మచ్చతెచ్చాడట. స్థానిక ప్రజాప్రతినిధి పంచన చేసి చేయకూడని గబ్బుపను లన్నీ చేస్తున్నాడట. మిగతా సభ్యుల ఆత్మగౌరవాన్ని సదరు ప్రజాప్రతినిధి వద్ద తాకట్టు పెట్టి లెక్కకు మించిన రొక్కం తానొక్కడే జేబులో వేసుకుంటూ, కొందరి ఉపాది సైతం పోగొట్టే కుటిల యత్నాలు చేస్తున్నాడట.ఇక సహించేది లేదంటూ మిత్రులంతా అవిశ్వాసం వైపు మొగ్గు చూపుతున్నారట.
ఇంతకీ అది ఏ ప్రాంతం ప్రెస్ క్లబ్, ఆ అధ్యక్షుడు ఎవరో తెలియాలంటే ఓసారి కోల్ సిటీవైపు తొంగిచూడాల్సిందే.

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 30 (సింగిడి)

అదొక గౌరవ ప్రద గుర్తింపు గల ప్రెస్ క్లబ్.. పాత్రికేయ విలువలకు నాలుగు దశాబ్దాలుగా పేరుగాంచిన కేంద్రం. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సాధించిన జర్నలిస్టులు సైతం సదరు క్లబ్ లో నేటికీ సభ్యులుగా ఉన్నారు.ఈ క్లబ్ నూతన భవనానికి శాసనసభ, పార్లమెంటు స్థాయి ప్రజాప్రతినిధులు సైతం వారి సొంత నిధులను విరాళాలుగా అందించారు. ఉత్తర తెలంగాణ లోని ఓ కోల్ సిటీకి చెందిన అలాంటి ప్రెస్ క్లబ్ కు ఇటీవలే సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఓ అధ్యక్షున్ని ఎన్నుకున్నారు. ఇది జరిగి కొన్ని రోజులు కూడా గడవకముందే సదరు అధ్యక్షుడు స్థానిక ప్రజాప్రతినిధి పంచన చేరి మోచేతి నీళ్లకు మరిగాడు. ముందే గలీజు కీర్తికారుడైన ఈయన... ఎలాగూ పెబ్బనయ్యాను కదాని క్లబ్బు పేరుతో మరిన్ని గబ్బు పను లను మొదలెట్టాడు.ఆ ప్రాంత విలేకరులందరికీ తానే బాస్ అని నమ్మిస్తూ విచ్చలవిడి వసూళ్లకు తెగబడ్డాడు.ప్రముఖంగా స్థానికంగా గల పాలనా సంస్థలో అన్ని విభాగాలను బ్లాక్మెయిల్ చేస్తూ అక్రమ సంపాదనకు ఎగబడ్డాడు.వెరసీ ఇలాంటి పనుల్లో తనకు గల అనుభవమూ తోడైంది.అక్కడి ప్రజాప్రతినిధి ఆశీస్సులు సైతం తనకే ఉన్నాయంటూ జనంతో పాటు తోటి పాత్రికేయుల్ని నమ్మించటంతో అతనికి అడ్డూఅదుపూ లేకుండాపోయింది.

ఎసరుతెచ్చిన రూ 30 కోట్ల వ్యవహారం

అక్కడి ఇసుక,మట్టి,ఇండస్ట్రీకి చెందిన వేస్టేజీ మొదలగు దందాల్లో ఇస్సా పొందటమే కాకుండా ఇతగాడికి చెందిన మరో పెద్ద భాగోతం వెలుగు చూసింది. స్థానిక పాలనా సంస్థలో ఇటీవల నిర్వహించిన టెండర్లలో ఓ బినామీ కాంట్రాక్టర్ పేరున సుమారు రూ 30 కోట్ల పనులు దక్కించుకున్నట్లు తెలిసింది.టెండర్లు బహిరంగమే అయినా అక్కడి ప్రధాన ప్రజాప్రతినిధి పవర్ వాడి తన పని చక్కబెట్టుకున్నట్లు వినికిడి. ఇవేవీ చాలవన్నట్లుగా ఉపాధి పోగొట్టే కుట్రలు తోటి విలేకరులపైనే చేసినట్లు సమాచారం. దీంతో కడుపుమండిన ఆ కలం కార్మికులు సదరు అధ్యక్షున్ని ఎలాగైనా గద్దెదించాలని నిశ్చయించుకున్నారట.ఇందులో భాగంగా ఇప్పటికే దాదాపు 60 శాతం సభ్యుల సంతకాలు సైతం సేకరించినట్లు తెలిసింది. మరికొందరి మద్దతు కూడగట్టుకుని రేపో ఎల్లుండో సదరు అధ్యక్షున్ని మాజీని చేయటం ఖాయమని బాధిత జర్నలిస్టులు స్పష్టం చేస్తున్నారు.



అక్టోబర్ 2 నుంచి

'సేవ్ డెమోక్రసీ'

ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం..

2

దేశవ్యాప్త ఆందోళనలకు కూటమి పిలుపు

అక్టోబర్ 6న విపక్ష ఎంపీల ప్రదర్శన

కూటమి ఉద్యమ కార్యాచరణ ఖరారు

కాంగ్రెస్‌ను వీడిన వారంతా

వెనక్కి రావాలి

జగన్, మమత, పవార్

కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలి

రేవంత్‌తో ఎలాంటి విభేదాలు లేవు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యలు

2

అదనపు డిక్లరేషన్ తొలగింపు

సర్ ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఫారం-6తో పాటు జత చేసిన అదనపు సర్ డిక్లరేషన్‌ను తొలగించింది. అదనపు నిబంధన కేవలం సవరణ ప్రక్రియ జరిగే సమయంలో మాత్రమే వర్తిస్తుందని, సర్ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో మాత్రం వర్తించదని తెలిపింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషితో కూడిన పూర్తిస్థాయి కమిషన్ ఈనెల 26న సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.ఈసీ నిర్ణయం ప్రకారం, సర్ ప్రక్రియ పూర్తయిన ప్రాంతాల్లో కొత్త ఓటర్లు ఇకపై ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్దేశించిన సాధారణ ఫారం-6ను మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుంది. సర్ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం అదనపు డిక్లరేషన్ అందుబాటులో ఉంది. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే దరఖాస్తుదారులు తాము లేదా తమ తల్లిదండ్రులు, తాతయ్యలు, అమ్మమ్మలు గతంలో జరిగిన ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో రూపొందించిన ఓటర్ల జాబితాల్లో ఉన్నారనే వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ అదనపు ప్రకటనను సర్ ప్రక్రియలో భాగంగానే ఎన్నికల సంఘం తీసుకొచ్చింది. అయితే సవరణ పూర్తయిన ప్రాంతాల్లో దాని అవసరం ఉండదని స్పష్టం చేస్తూ తాజాగా ఆప్షన్‌ను తొలగించింది. సర్ పూర్తయిన ప్రాంతాల్లో అదనపు డిక్లరేషన్‌ను ఈసీఐనెట్ యాప్, పోర్టల్ నుంచి తొలగించారు. సంబంధిత రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) వెబ్‌సైట్లలోనూ ఇదే మార్పు చేశారు. ఇక ఆయా రాష్ట్రాల్లో ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునే పౌరులు రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం నిర్దేశించిన ఫారం-6లో అవసరమైన వివరాలను మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది. ఫారం- 6కు జత చేసిన అదనపు డిక్లరేషన్ కేవలం సర్ ప్రక్రియ కోసమేనని అందులో ఈసీ పేర్కొంది. సర్ అమలు లేని సమయంలో రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం వర్తించే సాధారణ ఫారమ్‌లనే ఉపయోగిస్తామని స్పష్టం చేసింది. దీంతో సర్ పూర్తయిన ప్రాంతాల్లో సాధారణ ఫారం-6 ప్రక్రియకు తిరిగి వెళ్లేలా ఆన్‌లైన్ వ్యవస్థలో మార్పులు చేశారు. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన చట్టబద్ధ ప్రక్రియలో అదనపు సర్ వివరాలను అడగడం ఇకపై ఉండదు. ఫారం-6కు సంబంధించిన మార్పులపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు రావటం ఇటీవల వివాదాస్పదంగా మారింది. ఫారం-6లో చేసిన మార్పుల అంశం గతంలో ఎన్నికల సంఘంలోనే చర్చనీయాంశమైంది. ఓటర్ల జాబితాలో పేరు చేర్చుకునేందుకు అర్హులైన భారతీయ పౌరులు ఉపయోగించే చట్టబద్ధమైన ఫారమ్‌గానే ఫారం-6ను రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 నిర్దేశిస్తుంది. ఈ ఫారమ్‌లో మార్పులు చేయడంపై ఎన్నికల కమిషనర్ వివేక్ జోషి,సుఖ్‌బీర్ సింగ్ సంధు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. నిబంధనల ద్వారా నిర్దేశించిన ఫారమ్‌ను సంబంధిత నిబంధనలను సవరించకుండా మార్చలేదని, అలాగే ఈసీఐనెట్‌లో ఫారం-6 దరఖాస్తు ప్రక్రియకు సర్‌కు సంబంధించిన అదనపు డిక్లరేషన్‌ను జత చేయడంపైనా సంధు అభ్యంతరం వ్యక్తం చేశారు.



ఈ సారి ఎంత..?

గత ఏడాది లెక్క

లాభం — రూ.6,394 కోట్లు
లాభాల వాటా — 34 శాతం
కార్మికులకు బోనస్ — రూ.819 కోట్లు
ఒక్కో కార్మికుడికి — రూ.1,95,610.

ఇక 2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి నికర లాభం, లాభాల వాటా ప్రకటన కోసం కార్మికులు ఎదురుచూస్తున్నారు. సాధారణంగా ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత ఆడిట్ ప్రక్రియ పూర్తయి లాభాలను ప్రకటించాల్సి ఉంటుంది. ఈసారి ప్రకటన ఆలస్యమవడంపై కూడా ఉద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

ఏటా పెరుగుతున్న వాటా.

లాభాల వాటా శాతం పెరుగుతున్న కొద్దీ కార్మికుడికి వచ్చే ప్రయోజనం కూడా పెరుగుతోంది. 10 శాతం... 16 శాతం... 20 శాతం... 23 శాతం... 28 శాతం... 30 శాతం... 32 శాతం... 33 శాతం... 34 శాతం... ఇలా సింగరేణి కార్మికుల లాభాల వాటా క్రమంగా పెరిగింది.2021-22లో రూ.1,227.04 కోట్ల నికర లాభంపై 30 శాతం, అంటే రూ.368.11 కోట్లను కార్మికులకు చెల్లించినట్లు సింగరేణి రికార్డులు చెబుతున్నాయి.2022-23లో నికర లాభం రూ.2,222 కోట్లకు చేరగా 32 శాతం మేర రూ.711 కోట్లకుపైగా కార్మికులకు లభించింది.

40 శాతం డిమాండ్

ఇప్పుడు 2025-26కు సంబంధించి కొన్ని కార్మిక సంఘాలు 40 శాతం లాభాల వాటా డిమాండ్ చేస్తున్నాయి. 2026 సెప్టెంబర్‌లో ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ లు 40 శాతం వాటా డిమాండ్ చేస్తున్నారు.అయితే ఎంత శాతం ఇస్తారనేది ప్రభుత్వం, యాజమాన్యం తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది.

20 ఏళ్లుగా లాభం...వాటా..

సింగరేణిలో లాభాల వాటా 1999-2000లో 10 శాతంతో ప్రారంభమైనట్లు రికార్డులు చెబుతున్నాయి.ఆ తర్వాత సంవత్సరాల వారీగా వాటా క్రమంగా పెరిగింది. 2005-06 నుంచి 2021-22 వరకు లాభం, కార్మికుల వాటా, శాతం వివరాలు ఈ విధంగా నమోదయ్యాయి.

ఆర్థిక సంవత్సరం	నికర లాభం ₹కోట్లు	కార్మికుల వాటా ₹కోట్లు	వాటా
2005-06	184.63	22.15	15%
2006-07	63.83	9.57	15%
2007-08	176.17	28.19	16%
2008-09	132.83	21.25	16%
2009-10	286.01	42.88	16%
2010-11	351.00	56.17	16%
2011-12	359.00	60.09	17%
2012-13	401.00	71.05	18%
2013-14	419.00	83.63	20%
2014-15	490.44	103.11	21%
2015-16	1,066.13	230.26	23%
2016-17	395.38	98.84	25%
2017-18	1,212.00	327.24	27%
2018-19	1,766.66	494.66	28%
2019-20	993.86	278.28	28%
2020-21	272.20	79.09	29%
2021-22	1,227.04	368.11	30%
2022-23	2,222.46	711.19	32%
2023-24	4,701	796	33%
2024-25	6,394	819	34%

10 నుంచి 34 శాతానికి...

సమ్మెలు చేయకుండా ఉంటే 10 శాతం లాభం నుంచి వాటా ఇస్తామంటూ కార్మికులకు ప్రోత్సాహకంగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో అప్పటినుండి వరుసగా ప్రతి ఏటా లాభాలు వస్తూనే ఉన్నాయ. కార్మికుడికి లాభాల వాటా పెరుగుతూనే ఉంది. 10% నుండి 34% వరకు చేరింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. 2005-06లో రూ.184.63 కోట్ల లాభంపై కార్మికుల వాటా రూ.22.15 కోట్లు ఉండగా, 2024-25లో లాభం రూ.6,394 కోట్లకు, ప్రకటించిన కార్మికుల బోనస్ రూ.819 కోట్లకు చేరింది.

ఈసారి ఎంత..?

ఏటా ఇంత వాటా పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి కార్మికుల వాటా శాతంపై కొత్త కొత్త డిమాండ్లు పుట్టుకొచ్చే అవకాశం లేకపోలేదు. ఎవరికి వారే సింగరేణి కార్మికుల్లో మళ్లీ పట్టు సాధించాలని ఆత్రుత మొదలైంది.సాధ్యమైనా కాకున్నా కొంచెం పెద్ద డిమాండే పెట్టి లొల్లి లొల్లి చేయాలనే ఉబలాటం కనిపిస్తున్నది.ఈ నేపథ్యంలో 40% వాటా సాధ్యమవుతుందా.. 34 శాతమే ఉంటుందా... ఒకటో రెండో శాతం పెరుగుతుందా అనేది వేచి చూడాలి. అయితే ఈసారి నికర లాభం ఎంత చూపిస్తారు.. ఎలా లెక్క చేస్తారనేది నిశితంగా దృష్టి పెట్టాల్సిన అంశం.

ఉత్పత్తి తగ్గిందా... లెక్క తప్పిందా.. కొంటెతనం ఎవరిది..? నెక్స్ట్...

రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నాం

జరిగిందని స్పష్టం చేశారు. పద్మశాలి సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ గా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. సిరిసిల్ల గడ్డమీద గడిని కూల్చుచేస్తామని విమర్శించారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలంటూ కేటీఆర్ ను ఉద్దేశించి అన్నారు. సిరిసిల్ల మహిళలు ప్రత్యేకంగా ఇందిరమ్మ చీరలు ధరించి సభలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ట్రాక్టర్లతో నిర్వహించిన ర్యాలీని సైతం ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ముఖ్యమంత్రి రాకకు ముందు అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు ప్రత్యారోపణలతో సిరిసిల్ల రాజకీయాలు వేడెక్కాయి. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మాట్లాడారు.పలువురు బిజెపి బీఆర్ఎస్ పార్టీల నాయకులను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై విమర్శలు వినిపించాయి. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు, వేమూరి నరేందర్ రెడ్డి, మల్లు రవి, చామల కిరణ్ కుమార్, ప్రభుత్వ విప్ లు విజయ రమణారావు, ఆది శ్రీనివాస్, వేముల వీరేశం , కవ్వంపల్లి సత్యనారాయణ, కేకే మహేందర్ రెడ్డి, బల్మూరి వెంకట్ సంబంధిత అధికారులు నాయకులు పాల్గొన్నారు.

ఏఐ కాదు.. ఇకపై ఎస్ఐ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 (సింగిడి):

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ అధికారిక వ్యవహారాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే పదానికి బదులుగా సూపర్ ఇంటెలిజెన్స్ అనే పదాన్ని ఉపయోగించాలని ఆదేశిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. వైట్‌హౌస్‌లో టెక దిగ్గజాలతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో 'సూపర్ ఇంటెలిజెన్స్ శకానికి నాంది' అనే పేరుతో ఉత్తర్వును జారీ చేశారు. దీని ప్రకారం చట్టం అనుమతించే మేరకు అమెరికా ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్‌లో ఇకపై ఏఐ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పదాల స్థానంలో ఎస్ఐ, సూపర్ ఇంటెలిజెన్స్ పదాలను ఉపయోగించాల్సి ఉంటుంది. అలాగే క త్రిమ మేధ సాంకేతికతపై అంతర్గత, బాహ్య సమీక్షలు నిర్వహించేందుకు టెక సంస్థల సీఈఓలు ఒక స్వచ్ఛంద ఒప్పందంపై సంతకం చేసినట్లు ట్రంప్ ప్రకటించారు. కొత్త ఉత్తర్వు ప్రకారం అమెరికా ఫెడరల్ ప్రభుత్వంలోని అన్ని ఎగ్జిక్యూటివ్ విభాగాలు, ఏజెన్సీలు తమ అధికారిక సూపర్ ఇంటెలిజెన్స్, ఎస్ఐ పదాలను ఉపయోగించాలి. ప్రభుత్వ వెబ్‌సైట్లు, ప్రజా ప్రకటనలు, నివేదికలు, పరిపాలనా విధాన పత్రాలు, ఇతర అధికారిక సమాచారంలోనూ ఇదే పదాన్ని అమలు చేయాలని ఆదేశించింది. అయితే ఈ మార్పు గతంలో జారీ చేసిన నిబంధనలకు వర్తించదని ఉత్తర్వు స్పష్టం చేసింది.

కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (సింగిడి):

వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

22ఏలో మరిన్ని రకాల

ఆస్తుల రిజిస్ట్రేషన్

ఈ మేరకు స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం దీనికి సంబంధించిన మెమోను జారీ చేశారు. సెక్షన్ 22ఏకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల శాసనసభ సమావేశాల్లో ప్రకటించారు. ఈ క్రమంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) పరిధిలోని ఆస్తులు, సింగరేణి భూములతో పాటు ఎల్బీ నగర్ ప్రాంతంలోని ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు ఇప్పటికే ఆదేశాలు సైతం జారీ చేశారు. దీనికి కొనసాగింపుగా ప్రభుత్వ ఖాళీ స్థలాలు, ఇతర స్థలాలు, చెరువులు, కుంటలు, కాలువలు, ప్రభుత్వ మిగులు భూముల వంటి తదితర సెక్షన్ 22ఏ(1)బి పరిధిలోకి వచ్చే ఆస్తులపై మరోసారి పరిశీలన చేయనున్నారు. కోర్టు తీర్పులతో పాటు జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సంస్థలు లేదా ఇతర స్థానిక అధికారుల నుంచి 22ఏ(1)బి ఆస్తులకు సంబంధించి అనుమతులు ఉన్నట్లయితే వాటిని కూడా నిషేధిత జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్‌కు అర్హత కల్పించనున్నారు. ఇలాంటి ఆస్తుల రిజిస్ట్రేషన్‌ను సులభతరం చేయాలని జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని అనేక మందికి ఉపశమనం కలిగిస్తుందని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 24వ తేదీ నుంచి ఈ తరహా రిజిస్ట్రేషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ మినహాయింపులు వర్తిస్తాయని అధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి

ఈ ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు సింగరేణి గనుల నుంచే అందుబాటులో ఉందని.. నీటి అవసరాలను సమీపంలోని గోదావరి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. ప్లాంట్ ఉన్న స్థలం కూడా తెలంగాణలోనే ఉన్నందున ఇక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్‌పై రాష్ట్ర ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే సింగరేణి, రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీయూఎన్ఎల్) మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. తెలంగాణలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును చేపట్టే ప్రతిపాదన ఉంది. ఇందులో తెలంగాణ, రాజస్థాన్‌కు చెరో 800 మెగావాట్ల విద్యుత్ కేటాయింపు ఉంటుందని ఒప్పంద సమయంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే బొగ్గు మనది, నీళ్లు మనవి, స్థలం మనది.. కానీ ఇక్కడ ఉత్పత్తయ్యే 800 మెగావాట్ల విద్యుత్‌లో వాటా రాజస్థాన్‌కు ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సింగరేణి-ఆర్‌వీయూఎన్ఎల్ భాగస్వామ్యంలో చేపట్టే విద్యుత్, సౌర ప్రాజెక్టులకు కలిపి సుమారు రూ.22 వేల కోట్ల పెట్టుబడి ఉంటుందని ఒప్పంద సమయంలో ప్రకటించారు. తెలంగాణలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుతో పాటు రాజస్థాన్‌లో 1,500 మెగావాట్ల సోలార్ పార్క్ ఏర్పాటు ప్రతిపాదన కూడా ఇందులో ఉంది. ఈ పెట్టుబడిలో సింగరేణి వనరులను రాజస్థాన్ అభివృద్ధికి మళ్లించాల్సిన అవసరం ఏముందని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణలోనే విద్యుత్ అవసరాలు ఉన్న సమయంలో ఇతర రాష్ట్రానికి విద్యుత్ కేటాయించే నిర్ణయం ఎందుకు తీసుకున్నారో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. కనీసం 7, 8 గంటల విద్యుత్ కూడా అందని పరిస్థితులు ఉన్నాయని ఆయన విమర్శించారు. విద్యుత్ కొరత, పవర్ హాలిడేల వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ నిర్వహణపై ప్రశ్నలు సంధించారు.

అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ'

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 (సింగిడి):

ఓటరు జాబితా సవరణలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలకు ఇండియా కూటమి సిద్ధమైంది. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసింది. యువత, ఎన్జీవోలను కలుపుకుని అక్టోబర్ 2 నుంచి 8 వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలు చేపట్టనున్నారు. అలాగే జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేయనున్నారు. అక్టోబర్ 6న విపక్ష ఎంపీలంతా ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ర్యాలీగా చేపట్టనున్నారు. అక్టోబర్ రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎంలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్ కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు.

నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఈ కేబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న 37వ మంత్రివర్గ సమావేశం కావడం విశేషం. ఈ అత్యున్నత స్థాయి సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యాంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల్లోని ముఖ్యమైన సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించనున్నారు. ముఖ్యంగా ఎంతోమంది ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. దరఖాస్తు చేసుకున్న పేదలు, అర్హులందరికీ త్వరగా లబ్ధి చేకూర్చేలా స్పష్టమైన మార్గదర్శకాలను ఈ కేబినెట్ భేటీలో ఖరారు చేయనున్నారు. వీటితో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ మార్గాలు, రాబోయే రోజుల్లో కొత్తగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు తదితర అంశాలపై కూడా మంత్రులు సమాలోచనలు చేయనున్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అందించాల్సిన సాయం, పెండింగ్ బకాయిలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను మరింత వేగవంతం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తారని భావిస్తున్నారు. పాలిటెక్నిక్‌లేను స్కిల్ యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రిమండలిలో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.

కాంగ్రెస్ పాలనపై

ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన తెలంగాణ రాజకీయాలు, బీఆర్ఎస్ భవిష్యత్తు, బీజేపీతో పొత్తు, డీలిమిటేషన్, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై మాట్లాడారు. తాను ప్రధాన రాజకీయ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నందున వచ్చే ఎన్నికల్లో సీఎం అభ్యర్థి మీరేనా అని అడిగిన ప్రశ్నకు కేటీఆర్ స్పష్టంగా సమాధానం ఇచ్చారు. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని చెప్పారు. 2 ఏళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ స్వల్ప తేడాతో అధికారాన్ని కోల్పోయిందని చెబుతూ.. ప్రస్తుతం ప్రజలు గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ముఖ్యంగా కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రస్తావిస్తూ అనే 3 పదాలను కేటీఆర్ ఉపయోగించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు పునరాలోచన చేస్తున్నారని.. పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారని.. భవిష్యత్తులో తిరుగుబాటు వస్తుందని ఆయన తన రాజకీయ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందన్న ఊహాగానాలపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పార్టీల సిద్ధాంతాలు పరస్పరం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని.. తాము బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ 26 ఏళ్ల చరిత్రలో బీజేపీతో పొత్తు పెట్టుకోలేదని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చినప్పటికీ పార్టీ సిద్ధాంతంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పార్టీ డీఎన్ఏ మారలేదని.. అందువల్ల సిద్ధాంతం కూడా మారలేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేసిన కేటీఆర్.. తమ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే సమయంలో గత పరాజయం కంటే పెద్ద స్థాయిలో పునరాగమనం ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ అంశంపైనా కేటీఆర్ తన అభిప్రాయాలను వెల్లడించారు. లోకసేభ స్థానాలను పెంచడంపై మాత్రమే ఎందుకు దృష్టి పెట్టాలని ప్రశ్నించిన ఆయన.. ప్రజలకు ఎమ్మెల్యేలే తొలి స్థాయి ప్రజా ప్రతినిధులుగా ఉంటారని అన్నారు. జనాభా నియంత్రణ చర్యలను అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో ప్రాతినిధ్యం విషయంలో అన్యాయం జరగకూడదన్న ఆందోళనను కేటీఆర్ వ్యక్తం చేశారు. పార్లమెంట్ స్థానాల సంఖ్యను ప్రస్తుత స్థాయిలో కొనసాగించడంతో పాటు, ప్రాతినిధ్యం విషయంలో అనుపాత విధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అవసరాన్ని పూర్తిగా వ్యతిరేకించడం లేదని కేటీఆర్ చెప్పారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సవరించడం అవసరమేనని పేర్కొన్నారు. అయితే ఈ ప్రక్రియ పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు.



ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 (సింగిడి):

భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం అత్యంత ప్రాధాన్యత కలిగిన ఫోన్ సంభాషణ జరిగింది. ప్రపంచవ్యాప్తంగా న

ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 30 (సింగిడి): రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, ఆరోగ్యం, భద్రత కల్పించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు మాత్రమే కాకుండా ప్రత్యేక అధికారులు కూడా క్షేత్రస్థాయిలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి విద్యాశాఖకు సంబంధించిన పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఎస్ మాట్లాడుతూ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, ఆహార పదార్థాల నిల్వ, వంటశాలల పరిశుభ్రత, పారిశుధ్యం, ఉపాధ్యాయులు--విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితుల పర్యవేక్షణకు రూపొందించిన డ్యాష్‌బోర్డ్‌ను క్రమం తప్పకుండా పరిశీలించి, విద్యా సంస్థల్లోని సౌకర్యాలు, లోపాలు, చేపట్టిన చర్యలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దసరా పండుగ నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫారాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలి

రేజింతల్ సిద్ధి వినాయక ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 30(సింగిడి): అంగారక సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని రేజింతల్లోని సిద్ధి వినాయక ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆలయాన్ని సందర్శించి భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు, భక్తుల భద్రత, రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను పరిశీలిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున క్యూలైన్ల నిర్వహణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. భక్తులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకుని తిరిగి వెళ్లేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంబడి జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంతు, ఎస్ఐ లు సుజిత్, క్రాంతి పాటిల్ ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ నడవాలి

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 4 కి.మీ వాకథాన్

బీరంగూడ కమాన్ నుంచి లింగంపల్లి చౌరస్తా వరకు ర్యాలీ





రామచంద్రాపురం, సెప్టెంబర్ 30(సింగిడి): మారుతున్న జీవనశైలిలో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు పేర్కొన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ సమీప ప్రాంతాలతో పాటు చందానగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం "వాక్ ఫర్ ఎ హెల్తియర్ హార్ట్" పేరిట 4 కిలోమీటర్ల భారీ అవగాహన వాకథాన్ నిర్వహించారు. ఉదయం 6:30 గంటలకు బీరంగూడ కమాన్ వద్ద ప్రారంభమైన ఈ వాకథాన్ రామచంద్రాపురం పరిసరాల మీదుగా లింగంపల్లి బిహెచ్ఈఎల్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, యువత, విద్యార్థులు, స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికవర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు డాక్టర్ భారవి చుండూరి, డాక్టర్ శ్రవణ్ కుమార్ వి. ప్రసంగిస్తూ.. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో గుండె సంబంధిత సమస్యలు యువతలో కూడా విపరీతంగా పెరుగుతుండటం ఆందోళనకరమని తెలిపారు. రోజువారీ వ్యాయామం, సమతుల్య పోషకాహారం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం ద్వారా గుండె జబ్బులను నివారించవచ్చని సూచించారు. రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) ఉన్నవారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని స్పష్టం చేశారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు ప్రతి పౌరుడూ సీపీఆర్ ప్రక్రియపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ మల్లేష్, ఆసుపత్రి వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 30(సింగిడి): తాండూర్ మాజీ ఎమ్మెల్యే ఫైలెట్ రోహిత్ రెడ్డి యాలాల మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. పగిడ్యాల గ్రామ మాజీ సర్పంచ్ బసిరెడ్డి తల్లి తండ్రులు బిచ్చిరెడ్డి, సత్యమ్మ ఆనారోగ్యంతో బాధపడుతూ ప్రస్తుతం కోలుకుంటున్న తరుణంలో వారి నివాసానికి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆకాక్షించారు. అనంతరం దేవనూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ యువనాయకుడు మహమ్మద్ తల్లి అమీనా బేగం ఇటీవల మృతి చెందడంతో ఆయన నివాసానికి వెళ్ళిన రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సి రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లా రెడ్డి, సీనియర్ నాయకులు ఆశన్న, మాజీ జడ్పిటీసి సిద్రాల శ్రీనివాస్, బసిరెడ్డి, శేఖర్ రెడ్డి, చిట్టిపటేల్, విక్రాంత్, లాలు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ
- పరిగి మహాత్మా జ్యోతిబా ఫూలే బిసీ బాలికల హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30(సింగిడి): మంగళవారం పరిగి మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటశాలను పరిశీలించి, వంట సామగ్రి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, ప్రతిరోజూ అమలు చేస్తున్న మెనూ వివరాలను పరిశీలించారు. మెనూ బోర్డును తనిఖీ చేసి, నిర్ణీత మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను సూచించారు. బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి మాధవరెడ్డిని హాస్టల్‌కు సంబంధించిన నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో సుమారు 450 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రిన్సిపల్ కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్, ఇతర రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థులకు డ్రెస్సులు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి చదువు, విద్యా ప్రగతి గురించి ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల స్టడీ మెటీరియల్‌ను పరిశీలించి, వారిని పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు క్రమం తప్పకుండా చదువుకునేలా ప్రోత్సహించాలని, పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. హాస్టల్‌లోని లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, విద్యార్థుల విశ్రాంతి గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం. పరిగి మున్సిపల్ లో ఎస్ ఐఆర్ ఓటరు సవరణ నోటీసులపై జిల్లా కలెక్టర్ పరిశీలించారు.హనుమాన్ మందిరం సమీపంలోని పీఎస్ నంబర్లు 210, 211, 212, 213 ఎస్ఐఆర్ సమగ్ర ఓటరు సవరణకు సంబంధించిన నోటీసుల జారీ ప్రక్రియను బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత బీఎల్ఓలను నోటీసుల జారీ, పెండింగ్‌లో ఉన్న నోటీసులు, ఓటర్లకు నోటీసులు అందించిన తీరుపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అక్కడే ఉన్న ఇంటి వద్దకు వెళ్లి నోటీసులు జారీ చేసిన ఇళ్లను పరిశీలించి, ఇంటి యజమానులను నోటీసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు జారీ చేసే నోటీసులను సక్రమంగా అందజేసి, సంబంధిత వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బీఎల్ఓలకు సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్‌ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ నాణ్యత, పనుల స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులకు సంబంధించిన మిగతా వివరాలను మున్సిపల్ కమిషనర్ మల్లేశంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంక్‌ల నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాలతో, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ల్యాబ్, ఎక్స్‌రే రూమ్‌లను పరిశీలించి, వాటి వినియోగం, అందుతున్న సేవల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు వినియోగించే మందులను పరిశీలించి, మందుల నిల్వలు, స్టాక్ వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రక్తపరీక్ష కేంద్రం, బ్లడ్ బ్యాంక్ స్టోర్ రూమ్, మందుల నిల్వ గది, ఆపరేషన్ థియేటర్, ఎమర్జెన్సీ విభాగం, ఐసీయూలను పరిశీలించారు. ఆసుపత్రిలోని మహిళలు, పురుషుల వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే రోగులకు వండుతున్న ఆహార పదార్థాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రోగులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని, ఆసుపత్రిలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని జిల్లాకలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి మాధవరెడ్డి, ఆర్డీవో వాసు చంద్ర, ప్రిన్సిపల్ సౌజన్య, మున్సిపల్ కమిషనర్, మల్లేశం, తహసిల్దార్ వెంకటేశ్వరి, ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయండి

ధాన్యం కొనుగోలు సమస్యలను సానుకూలంగా పరిష్కరించండి

మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశం



మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 30(సింగిడి): జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి, లక్ష్యాన్ని త్వరలోనే 70% దాటించాలని క్షేత్రస్థాయి సిబ్బందిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు సన్నాహాలు, రైతుల సంక్షేమంపై నిర్వహించిన సమీక్షా సమావే శానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడానికి సన్నాహాలను సమీక్షించడానికి జిల్లా అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు (ఏవోస్),వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓస్) మరియు కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జులతో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడమైనది. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలానికి కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని, స్థల సేకరణ, రవాణా ఆలస్యం కాకుండా నివారిం చేందుకు జిల్లాల్లో ప్రత్యామ్నాయ గోదాములు అదనపు నిల్వ స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్ షీట్లు, సుత్తిలి, మాయిశ్చర్ మీటర్లు (తడి కొలిచే పరికరాలు) ఆటోమేటిక్ క్లీనింగ్ మిషన్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే లా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని గోదాములకు తరలించేందుకు తగినన్ని వాహనాలను సిద్ధం చేయాలని రవాణా కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. అన్-లోడింగ్ వద్ద ఎలాంటి ట్రాఫిక్ నిరీక్షణ, కూలీల కొరత వంటి ఇబ్బం దులు లేకుండా గోదాముల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్లతో సమన్వయం చేసుకొని ధాన్యం ఆరబోసుకోవడానికి అదనపు స్థలం కోసం కేంద్రాల సమీపంలో ఉన్న ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఖాళీ స్థలాలను పరిశీలించాలన్నారు. అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించడానికి వాతావరణ హెచ్చరికలు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ ధాన్యం తడవకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు తలెత్తితే శాంతియుతంగా పరిష్కరించేందుకు అధికారులు మరియు ఇన్‌చార్జులు రైతులతో ఓపికతో, సానుకూలంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని వ్యవసాయ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లను అడుగగా, వారు తెలిపిన సమస్యలను తప్పకుండా పరిష్కరి స్తామని, అదేవిధంగా అవసరమైన మేరకు వ్యవసాయ మిషినరీని అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై డిఎం సుగుణ బాయి, సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణదారులకు జీహెచ్ఎంసీ షాక్!

ఎంఐజీ ఫేజ్-2 విద్యుత్ నగర్‌లో అదనపు అంతస్తు నేలమట్టం

ఉన్నతాధికారుల ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారుల కొరడా




రామచంద్రపురం, సెప్టెంబర్ 30(సింగిడి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని భారతి నగర్ డివిజన్ పరిధిలో అనుమతులు లేకుండా చేప ట్టిన అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం కొరడా ఝుళిపిం చింది. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ ఫేజ్-2 విద్యుత్ నగర్ రోడ్ నెంబర్ 12లో నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా నిర్మించిన ఒక భవనం అదనపు అంతస్తును మంగళవారం జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కూల్చివేశారు. స్థానికంగా రోడ్ నెంబర్ 12లో నిబంధనలు పాటించకుండా అక్రమంగా అంతస్తు నిర్మాణం చేపడుతున్నట్లు అధికారుల దృష్టికి రావడంతో, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అనంతరం ఈ చర్యలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు మాట్లాడుతూ... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే క్షేత్రస్థాయిలో తనిఖీలు ముమ్మరం చేసి అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు స్పష్టం చేశారు. అనుమతులు లేని భవనాలపై స్థానికులు సమాచారం అందించాలని, నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు వేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. భవన యజమానులు జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం ముందస్తు అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కూల్చివేత కార్యక్రమంలో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఖరీఫ్ పత్తి కొనుగోళ్లు పగడ్బందీ చర్యలు

- ఏంఎస్పితో రైతుల నుంచి పత్తి కొనుగోలు సజావుగా నిర్వహించాలి
- అదనపు కలెక్టర్ సంగీత



సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 30 (సింగిడి): జిల్లాలో వానాకాలం 2026-27 సీజన్‌లో పత్తి కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంగీత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో పత్తి కనీస మద్దతు ధర కొనుగోళ్లపై మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సంగీత మాట్లాడారు. రాష్ట్రంలో పత్తి సేకరణ ప్రారంభమైన వెంటనే అన్ని అధీకృత జిన్నింగ్ మిల్లులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతులు తమకు సమీపంలోని మిల్లులకు పత్తిని తరలించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఈ సీజన్‌లో 3,57,246 ఎకరాల్లో పత్తి సాగు కాగా, సుమారు 3,16,520 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు. 2026-27 సీజన్‌కు పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 8,667గా నిర్ణయించబడిందని తెలిపారు. రైతుల నుంచి మీ్రాతో పత్తి సేకరణలో CCI కీలకంగా వ్యవహరించనుందని తెలిపారు. ప్రతిపాదిత కొనుగోలు కేంద్రాలకు కొనుగోలు అధికారులను కేటాయించి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అన్ని జిన్నింగ్ మిల్లుల్లో అవసరమైన సాఫ్ట్‌వేర్‌తో పాటు వెబ్ కెమెరాలు, వేలిముద్ర స్కానర్లు, సక్రమమైన ఇంటర్నెట్ సౌకర్యం, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుల్లోని వేబ్రిడ్జ్‌లను లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా ధ్రువీకరించి, తూకం ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని సూచించారు. నిబంధనల ప్రకారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని ఆదేశించారు. తూనిక యంత్రాల్లో ఎలాంటి తేడాలు లేకుండా లీగల్ మెట్రాలజీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రైతు దిగుబడి 40 క్వింటాళ్లలోపు ఉంటే ఏఈఓ, 40 క్వింటాళ్లకు మించి ఉంటే ఏఓ ధ్రువీకరణ పత్రం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అంతర్‌జిల్లా మ్యాపింగ్‌కు సంబంధించిన ప్రతిపాదనలు ఉంటే సెప్టెంబర్ 30లోగా ఖరారు చేసి జజ×కి పంపాలని ఆదేశించారు. దీనివల్ల రైతుల రవాణా భారం తగ్గడంతో పాటు స్లాట్‌ల లభ్యత కూడా పెరుగుతుందని అధికారులు తెలిపారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ , జిల్లాలో సదాశివపేట, రైకోడ్, నారాయణఖేడ్, జోగిపేట, వట్‌పల్లి, జహీరాబాద్‌లలో ఆరు కాటన్ ఏఎంసీలు ఉన్నాయని, గత సీజన్‌లో 24 జిన్నింగ్ మిల్లులు ఉండగా, ఈ సీజన్‌లో 23 జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించినట్లు వివరించారు. పత్తి కొనుగోళ్లకు ముందే కాపాస్ కిసాన్ యాప్‌లో రైతుల నమోదు, స్లాట్ బుకింగ్, మీ్రా, పత్తి నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, పత్తిని వదులుగా తీసుకురావడం తదితర అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం, ఉత్పత్తి వివరాలతో పాటు రైతుల డేటాను సెప్టెంబర్ 30లోగా CCI ద్వారా కాపాస్ కిసాన్ యాప్‌కు బదిలీ చేయాలని సూచించారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం ద్వారా కాపాస్ కిసాన్ యాప్‌లో నమోదు, స్లాట్ బుకింగ్, కొనుగోలు కేంద్రాల వివరాలను రైతులకు తెలియజేయాలని సూచించారు. కౌలు రైతుల వివరాలను ఏఈఓలు, ఏఓలు క్రాప్ బుకింగ్ సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు సజావుగా, పారదర్శకంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సంగీత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ , జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివప్రసాద్ ,సంబంధిత శాఖల అధికారులు జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు ,సిబ్బంది పాల్గొన్నారు .



బహుజన జర్నలిస్టులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (సింగిడి): వికారాబాద్ జిల్లా కుల్కచర్లలో మంగళవారం టీ యూ డబ్ల్యూ జే (హెచ్ 143) ఆధ్వర్యంలో జర్నలిస్టులు మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి బహుజన జర్నలిస్టుల, జర్నలిస్ట్ యూనియన్లపై అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, జర్నలిస్టు సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. స్పందించకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఉన్నత స్థానంలో బాధ్యత యుతమైన పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చౌకభారు రాజకీయాలు సముచితం కాదని అన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం



రామచంద్రాపురం, సెప్టెంబర్ 30(సింగిడి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం 268 డివిజన్ పరిధిలోని చెరువు కట్టపై ఉన్న ప్రముఖ ఆలయాలు, కమ్యూనిటీ హాల్‌కు సీసీ రోడ్డు నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. చెరువు కట్టపై కొలువైన పోచమ్మ దేవాలయం, నాగులమ్మ గుడి, దుర్గామాత

ఎడిటోరియల్

Editorial

బలమైన నేతగా ప్రపంచ వేదికపై
భారత్ ను నిలిపిన ప్రధాని మోదీ



భారత ప్రధానిగా నరేంద్ర మోదీ 12వ ఏట అడుగు పెట్టారు. 2014లో ప్రారంభమైన ఆయన ప్రయాణం, 2024లో మూడోసారి వరుసగా ప్రధాని కావడంతో చరిత్ర సృష్టించింది. ఈ మూడో టర్మ్ ఒక కూటమి ప్రభుత్వంగా సాగుతున్నప్పటికీ, పాలనలో కొనసాగింపు, స్థిరత్వం కనిపిస్తోంది.

ఆర్థికం , అభివృద్ధి నమూనా

మోదీ ప్రభుత్వ ప్రధాన నినాదం "వికసిత్ భారత్ 2047". 2047 నాటికి భారత్ ను ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక వ్యవస్థలలో నిలపాలన్నది ఆయన హామీ. ఈ దిశగా గత 9 ఏళ్లలో సుమారు 34 లక్షల కోట్ల రూపాయలు ఆధునిక మౌలిక వసతులపై పెట్టుబడి పెట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. గతంలో 70 ఏళ్లలో కేవలం 20 వేల కి.మీ రైల్వే విద్యుదీకరణ జరిగితే, గత 9 ఏళ్లలోనే 40 వేల కి.మీ విద్యుదీకరణ పూర్తయ్యిందని, విమానాశ్రయాల సంఖ్య 70 నుంచి 150కి పెరిగిందని ప్రధాని తరచూ ప్రస్తావిస్తారు. రక్షణ ఉత్పత్తులు 4 రెట్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ 7 రెట్లు, మొబైల్ తయారీ 33 రెట్లు పెరిగిందని ఆగస్టు 15 ప్రసంగంలో వెల్లడించారు.

విదేశాంగ విధానం - వాణిజ్యం:

"ప్రపంచం వాణిజ్య ఆంక్షలు పెడుతుంటే, భారత్ ఆర్థిక వారధులు నిర్మిస్తోంది" అని మోదీ ఇటీవల బ్రిక్స్ బిజినెస్ ఫోరంలో అన్నారు. 2014 నుంచి భారత్ దాదాపు 40 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఖీూూ) కుదుర్చుకుందని ఆయన తెలిపారు. జపాన్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ భారత్ రేటింగ్ నూూ- కి పెంచడం, ఎగుమతులు రికార్డు స్థాయిలో ఉండడం ఆర్థిక విశ్వసనీయతకు సంకేతాలుగా చెబుతున్నారు.

యువత, స్టార్టప్ ఇండియా:

దేశంలో ప్రస్తుతం 2.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్ లు ఉన్నాయని, ఆవిష్కరణల కోసం లక్ష కోట్ల రూపాయల నిధిని ఏర్పాటు చేసినట్లు ప్రధాని ప్రకటించారు. పేద, మధ్యతరగతి యువత కోసం ఉచిత కోచింగ్ నెట్వర్క్ ఏర్పాటు చేయబోతున్నట్లు కూడా హామీ ఇచ్చారు.

సవాళ్లు ,విమర్శలు


అయితే, ప్రతి విజయం వెనుక సవాళ్లు ఉంటాయి. కూటమి రాజకీయాల్లో సంస్కరణల వేగం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతు సమస్యలు, ప్రతిపక్షాలతో సయోధ్య వంటి అంశాలు మోదీ 3.0 ముందున్న ప్రధాన సవాళ్లు. ఆర్థిక సంస్కరణల్లో రాష్ట్రాలను కలుపుకొని పోవాల్సిన అవసరం ఎక్కువగా ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఒక బలమైన నాయకుడిగా, ప్రపంచ వేదికపై భారత్ ను నిలిపిన ప్రధానిగా మోదీకి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. అదే సమయంలో కూటమి ధర్మం, సమ్మిళిత అభివృద్ధి, ఉపాధి కల్పనలో ఆయన తదుపరి అడుగులు ఎలా ఉంటాయనేది భారత భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170.



హాస్య నటనకు నిఘంటువు రమణారెడ్డి

అక్టోబర్ 1... బహుముఖ ప్రజ్ఞాశాలి జయంతి



తెలుగులో తొలి తరం హాస్య నటన లో సాటి లేని మేటి, బహుముఖ కళాకారుడు, ఇంద్ర జాలికుడు, రంగస్థల నటుడు, సమాజ సేవకుడు, ఉదారుడు, తెలుగు చలన చిత్ర పరిశ్రమలో రాణించిన హాస్య రత్నం తిక్కవరపు వెంకటరమణారెడ్డి. ఒకనాడు తెలుగునాట ప్రతి ఇంటా నవ్వుల పువ్వులు పూయించి, ముప్పై ఏళ్ల క్రితం హాస్య నటుడుగా ఒక వెలుగు వెలిగిన మహా నటుడు రమణారెడ్డి. అప్పట్లో సన్నగా, బక్కపల్చగా ఎత్తుగా ఉన్న వాళ్లని రమణారెడ్డి లా ఉన్నావని పోలుస్తుండే వారు. నేటికీ రమణారెడ్డి ఆట, పాట, నటన టీవీలలో చూసి ఆనందించటమే కాకుండా నేటి యువ కళాకారులు కూడా ఆదర్శ ప్రాయంగా తీసుకునే గొప్ప నటుడుగా నిలిచి పోయాడు. నేటి తరానికి కూడా ఆయన నటనా నిఘంటవు.

ఆయన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకొని సినీ రంగప్రవేశం చేశాడు. మూడు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరించాడు. మానవతా గుణంతో ఉచితంగా మ్యూజిక్ ప్రదర్శనలు ఇచ్చారు. సమాజ సేవలో ఉదార స్వభావాన్ని చూపాడు రమణారెడ్డి.

నెల్లూరు జిల్లా జగదేవిపేట గ్రామంలో అక్టోబరు 1, 1921లో తండ్రి సుబ్బరామిరెడ్డి, తల్లి కోటమ్మలకు రెండో సంతానంగా జన్మించాడు. ప్రాథమిక విద్యను అభ్యసించే రోజుల నుంచే ఆయన నాటకాలలో నటించటం మొదలు పెట్టాడు. నెల్లూరు వీఆర్ కాలేజీలో ఎఫ్ఏ చదివేటప్పుడు మన మససు కవి ఆచార్య ఆత్రేయ, డాక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి ఊరూర నాటక ప్రదర్శనలు ఇస్తుండేవాడు. అదీకాక ఆత్రేయ రాసిన ఎన్జీవో నాటకంలో రమణారెడ్డి తండ్రి పాత్ర పోషించి తాను ఏడవకుండా ప్రేక్షకులను కంట తడిపెట్టించటమే ఆయనను సహజ నటుడుగా చేసింది.

రమణారెడ్డి కేవలం నటుడే కాకుండా ఒక రచయితగా కూడా సుప్రసిద్ధుడు. ఆ రోజుల్లో నెల్లూరులో నారపరెడ్డి రామిరెడ్డి నడిపిన మెరుపు సాహిత్య పత్రికలో మరణరే కలం పేరుతో రమణారెడ్డి ఒక ప్రత్యేక కాలం రాయటం గమనించాల్సిన అంశం. సినిమా రంగానికి రాక ముందు గుంటూరు మున్సిపాలిటీలో శానిటరీ ఇన్ స్పెక్టర్ గా పని చేస్తూ మంచి మెజీషియన్ గా ఎన్నో ప్రదర్శనలు ఇస్తూ ఆ తరువాతనే సినిమా పరిశ్రమలో అడుగు పెట్టాడు. సినిమా పరిశ్రమలో కూడా ఆ విద్యను హాబీగా ప్రదర్శిస్తూ ఉండేవాడు. లవకుశ చిత్ర నిర్మాత నెల్లూరు జిల్లా వాసి అయిన శంకర్ రెడ్డి ప్రోత్సాహంతో ఆయన మద్రాసుకు వెళ్లేందుకు మార్గం సులువైయింది. మొదటి నుంచి మ్యూజిక్ చేయటం సరదా అయినా దానిని అతి కొద్ది కాలంలోనే అభ్యసించాడు. తీరిక దొరికినప్పుడల్లా మ్యూజిక్ విద్యలో మరింత మెలకువలు నేర్చుకుంటూ కడుపుబ్బా నవ్వించేవాడు.

రమణారెడ్డి మ్యూజిక్ ప్రదర్శనలు ఉచితంగా ఇచ్చేవాడు. సేవా సంఘాల సహాయ నిధికి ఉచితంగా ప్రదర్శనలు ఇచ్చేవాడు. డబ్బు సంపాదించేందుకు సినిమా ఉంది కదా, ఇది సమాజ సేవ కోసం అంటూ తన ఉదార స్వభావాన్ని చాటుకునేవాడు. నా మ్యూజిక్ పేదలకు ఏ మాత్రం ఉపయోగ పడినా తనకు ఆనందమే. అనటమే కాకుండా ఇందులో అనేక మంది వారసులను కూడా తీసుకు రాగలిగాడు. కొన్ని తెలుగు చిత్రాల షూటింగ్ విరామం సమయంలో అనేక గమ్మత్తులు ప్రదర్శించేవాడు. ఆ సమయంలోనే కవి రచయిత ఆరుద్ర కూడా చిన్న చిన్న మ్యాజికు చేస్తూ కలిసి మెలసి ఉండేవాడు. సినిమా పరిశ్రమలో ఏ పర్సనాల్టీతో మొదలయ్యాడో ఆదే శరీర ఆకృతితో ఉండేవాడు. కాని రబ్బరు బొమ్మలాగా చేతులు, కాళ్లు శరీరాన్ని తిప్పుతూ అత్యంత చలాకీగా ఉండేవాడు. కొన్ని సమయాల్లో ఉన్నట్టుండి కూలి పోవటం, దబాలమని పడిపోవడం, జరుగు తుండేది. ఆయన తొలిచిత్రం మానవతి. దర్శకులు వైవీ రావు. జంగం దేవర పాత్ర పోషించి తొలి ప్రయత్నంలోనే మంచి పేరు సంపాదించు కున్నాడు. పరిశ్రమలో రేలంగి, రమణారెడ్డి జంట హాస్యం చాలా కాలం గొప్ప స్థాయిలో నడుస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునేది. అటు జానపదాలైన, సాంఘికమైనా, పౌరాణికమైనా నెల్లూరు యాస ఆయన మాటల్లో దోబూచులాడు తుండేది. నీ పాసుగోల.. అనే పదం రమణారెడ్డి నోట ప్రత్యేకంగా ఉచ్చరించ బడుతుండేది. పైకి తమాషాగా కనిపిస్తూ ప్రదర్శించే విలన్ పాత్రకు పెట్టింది పేరు. ముఖ్యంగా హాస్యం కోసం కోతి చేష్టలు వేయటం, వెలికి వేషాలు వేయటం ఆయన పాత్రలలో మచ్చుకైనా కనిపించేది కాదు. కేవీస్ ప్రకాష్ రావు, తిలక్ వంటి ప్రసిద్ధ దర్శకుల చిత్రాలలో రమణారెడ్డి ఉండి తీరాల్సిందే రోజుల్లో ప్రేక్షకులతో పాటు దర్శక నిర్మాతలు ఎక్కువగా రమణారెడ్డి హాస్యాన్ని కోరుకునే విషయం అక్షర సత్యం. డిస్ట్రిబ్యూటర్లు కొనుగోలు దారులు రమణారెడ్డి ఉన్నారా అని అడిగి వ్యాపారం చేసుకునే వారు. వ్యక్తిగా ఆయన సౌమ్యుడు. తెరమీద ఎంత అల్లరి ఆర్భాటాలు చేసి నవ్వించే వాడో బయట అంత సీరియస్ గా ఉంటారు ఏమైన జోకు వేసినా సైలెంట్ గా ఉండేది. గట్టిగా కూడా మాట్లాడేవాడు కాదు. ఆయన సున్నిత మనస్కుడు. ఏనాడు ఏ ఒక్కరి గురించి చెడుగా గానీ, విమర్శలు కానీ చేయరనేది పరిశ్రమలో ఆయనకు ఉన్న మంచి పేరు. ఆయన నటించిన ఒక చిత్రానికి రఘుపతి వెంకయ్య కుమారుడు ప్రకాష్ దర్శకత్వం వహించాడు. వాహిణి వారి సుమంగళి, దేవత చిత్రాలతో పాటు బంగారు పాప, మిస్సమ్మ చిత్రాలలో ముఖ్య భూమికలు పోషించాడు. ముఖ్యంగా మిస్సమ్మ, బంగారు పాప చిత్రాల ద్వారా ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యాడు. కేవీ రెడ్డి పౌరాణిక చిత్రం మాయా బజారులో రమణారెడ్డి పోషించిన చిన్మయ పాత్ర గుర్తిండి పోయేదిగా మలచ బడింది. తొలి రోజుల్లో వేషాల వేటలో అనుభవం కోసం డబ్బింగ్ చిత్రాలకు గాత్ర దానం కూడా చేశాడు. నిర్మాతలు డబ్బులు ఎగ్గొట్టిన సందర్భాలలో, తన గాత్రం, దానంగానే మిగిలి పోయిందని, సరదాగా అనేవాడు. గుండమ్మ కథ చిత్రంలో సూర్యకాంతం అన్న గరటయ్యగా ఆయన పోషించిన పాత్ర గొప్ప పేరు ప్రఖ్యాతలు పొందింది. ఆ చిత్రం యావత్తు ఆయన ఒకే ఒక కోటుతో కనిపించడం ఆశ్చర్యం. కుల గోత్రాలు చిత్రంలో పేకాట ప్రియుడుగా ప్రేక్షకులను మెప్పించాడు. అయ్యయ్యో జేబులో డబ్బులు పోయనే పాటలో నటన అతి సహజంగా అభిమానాన్ని పొందింది. అలాగే మిస్సమ్మలో డేవిడ్ పాత్ర కూడా అంతే సహజంగా నిలిచింది. కేవీస్ ప్రకాష్ రావు ఒక సినిమాలో నారదుడి వేషం వేయించటం, ముందుగా రమణారెడ్డి నేను నారదుడుని ఏమిటని, ఈ రోజు నారదుడు అంటారు.. రేపు హనుమంతుడు అంటారని ప్రకాష్ రావుతో వాదించినా దర్శకుడైన ప్రకాష్ రావు వినలేదు. రమణారెడ్డి నటన పట్ల ఆయనకు ఉన్న నమ్మకం అటువంటిది. అందువలనే ప్రకాష్ రావు నారదుడి వేషం వేయించి ఆయన ఎముకలు కూడా కనిపించకుండా జుబ్బా తొడిగి నటింప చేసిన ఘనత ఆయనకే దక్కింది. బంగారు పాపలో కూడా ముక్కు గొంతుతో మాట్లాడినట్లు అత్యంత వెరైటీగా పాత్రను మలిచాడు. భానుమతితో అంతస్తులలో నటిస్తూ దులపర బుల్లోడా.. పాటలో నటించటం అప్పట్లో సంచలనంగా మారింది. శంకర్ రెడ్డి లవకుశలో సూర్యకాంతం ఆయనకు అర్ధాంగిగా నటించింది. ఇందులో వీరి హాస్యం ప్రేక్షకులను తెలిగింతులు పెడుతుంది. ఇంకా ఎన్నో చిత్రాల్లో ఎన్నో జిమ్మిక్స్ మ్యాజిక్స్ చేసి ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానం పొందాడు. కొంగ కాళ్ల వంటి చేతుల విసుర్లు, స్పీడ్ నటన రమణారెడ్డి పేరు వినగానే గుర్తుకొస్తాయి. మనసారా నవ్వు పుట్టిస్తాయి. దాదాపు మూడున్నర దశాబ్దాలకు పైగా స్టేజి, సినిమా, ప్రదర్శనలతో ఆయన తెలుగు ప్రేక్షకులను అలరించి, చిరస్మణీయుడుగా నిలిచి పోయాడు. అనారోగ్యానికి గురైన ఆయన 1974 నవంబరు 11న శాశ్వతంగా తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయాడు. ఆయన నటన ముఖ్యంగా హాస్యం, పెద్దరికం పాత్రలు, సాఫ్ట్ విలనిజం లాంటి పలు అంశాల పాత్రలకు ఆయన మోడల్ గా నిలుస్తూ ఎందరికో ఆధ్యయనం కలిగిస్తూ తెలుగు చలన చిత్ర పరిశ్రమలో నేటికీ, రేపటికి కూడా చిరస్మరణీయుడుగా మిగిలిపోయిన మహానటుడు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్....
9440595494

కుదిరితే ఓ కప్పు కాఫీ...!

(1 అక్టోబర్ "అంతర్జాతీయ కాఫీ దినోత్సవం" సందర్భంగా)

కాఫీ అనే మాట వినగానే ఒళ్లు ఉత్తేజితం అయిపోతుంది. ఉషోదయాన మనసు కాఫీ కప్పు కోసం ఎదురు చూస్తుంది. వంటింటిలో ఇల్లాలు కాఫీ తయారు చేయడానికి రెండు గ్లాసుల్లో కాఫీని తొర్లించిన సంగీత శబ్దం 'చెవుల'కు వీనుల విందును కల్పిస్తుంది. వేడి వేడి కాఫీ కప్పు చేతులను 'స్పర్శించ'గానే ఒళ్లంతా ఉత్తేజితం అవుతుంది. నురగలు కమ్మిన కాఫీ కప్పు 'కంట్లో' పడగానే ప్రాణం లేచి వచ్చినంత పని అవుతుంది. నోటి దగ్గరకు రాగానే 'నాసికాపుటాలు' నాట్యమాడినంత పని అవుతుంది. వేడి వేడి కాఫీ గొంతులోకి చేరగానే 'రుచి'కి నాలుక తన్మయత్వంలోకి జారుతుంది. ఇలా 'పంచేంద్రయాల'ను పశపరుచుకునే కాఫీ మహత్యంతో క్రియాశీల దిన చర్యను తట్టి లేపుతుంది. నేడు పట్టణ, పల్లె ప్రాంతాల్లో కాఫీ అనే పదం సర్వవ్యాప్తం అయ్యింది. ప్రత్యేక కాఫీ షాపులు వెలిశాయి. ఇన్‌స్టంట్, ఫిల్టర్ కాఫీలు మన జీవనశైలిలో భాగం అయ్యాయి. అలాంటి కాఫీ పుట్టుపూర్వోత్తరాలను తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

కాఫీ చరిత్ర శతాబ్దాల నాటిది. 9వ శతాబ్దంలో ఇథియోపియాలో మేకల కాపరి తన మేకలు చిన్న బెర్రీలు (కాఫీ గింజలు) తిన్న తర్వాత వింతగా ప్రవర్తించడం గమనించాడు. అలాంటి కాఫీ గింజల పట్ల ఆసక్తి పెరిగిన, అతను స్వయంగా రుచి చూడడంతో కెఫీన్ కొంటెదంట వల్ల నాడీమండలం ప్రభావితం గమనించాడు. అలా కనుగొన్న కాఫీ గింజలను పానీయంగా తయారు చేయడంతో కాఫీ చరిత్ర మొదలైంది. కాఫీ సాగు, దాని వ్యాపారం అరేబియా ద్వీపకల్ప యెమెన్‌లో మొదలు కావడం, 15వ శతాబ్దంలో మోచా ఓడరేవు నగరానికి, 16వ శతాబ్దంలో కాఫీ వ్యాపారం మధ్యప్రాచ్యం, యూరోప్ ప్రాంతాలకు చేరడం జరిగింది. మధ్యప్రాచ్యంలో యురోపియన్ కాఫీ హౌజ్‌లు ఏర్పడడంతో పాటు పారిస్, లండన్, వియన్నాల్లో ప్రాచుర్యం పొందింది. మోధో మార్పిడి, చర్చల కేంద్రాలు మారిన కాఫీ సంస్కృతి 17వ శతాబ్దంలో అమెరికాలోకి అడుగిడింది. అలా కాఫీ రుచులు వ్యాప్తి చెందుతూ 18వ, 19వ శతాబ్దంలో అంతర్జాతీయ వాణిజ్య రంగంలోకి చేరడం, పారిశ్రామికీకరణ కాఫీ ఉత్పత్తులు ప్రారంభమై విభిన్న సామాజిక తరగతులకు అందుబాటులోకి వచ్చాయి.

ఆధునిక యుగంలో కాఫీ ప్రజాదరణ పెరుగుతూ అత్యధిక వర్తకం చేయబడిన వస్తువుల జాబితాలోకి చేరింది. ప్రపంచవ్యాప్తంగా సంస్కృతులు, ఆర్థిక వ్యవస్థలు, సామాజిక సంబంధాల్లో అంతర్భాగంగా మారిన కాఫీ ఉత్తేజిత పానీయంగా అందరి ప్రేమను ఆకర్షించింది. మన నిత్య జీవితంలో ఒక భాగమైన కాఫీ ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రపంచ మానవాళి ప్రతి ఏట 01 అక్టోబర్ రోజున "అంతర్జాతీయ కాఫీ దినోత్సవం" పాటించడం ఆనవాయితీగా మారింది. ఓ కప్పు కాఫీని జుర్రుకొంటూ కాఫీ ఉత్పత్తి, ప్రాసెసింగ్ చేస్తున్నరైతుల కృషిని గుర్తిద్దాం, మనసారా ప్రశంసిద్దాం.

డాక్టర్ మధుసూదన్ రెడ్డి
9949700037

ఒకే నంబర్.. రెండు వాహనాలా? ఏది నిజం?

రోడ్డు భద్రతలో వాహనాన్ని సరిగ్గా గుర్తించడం, దానికి సంబంధించిన సమాచారాన్ని కచ్చితంగా నమోదు చేయడం, ఉల్లంఘనను సరైన వాహనంతో అనుసంధానించడం కీలక అంశాలు. స్వీడన్‌లో 1997లో 'విజన్ జీరో'ను రహదారి భద్రతకు ప్రాతిపదికగా స్వీకరించారు. మానవ ప్రాణాలకు తీవ్రమైన నష్టం కలగకుండా రహదారి వ్యవస్థను రూపొందించాలన్నదే దాని ప్రధాన భావన. బ్రిటన్‌లో ఏఎన్‌పీఆర్ సాంకేతికత ద్వారా వాహన రిజిస్ట్రేషన్ నంబర్‌ను చదివి, సంబంధిత డేటాబేస్ రికార్డులతో తనిఖీ చేసే విధానం అమల్లో ఉంది. యూరోపియన్ యూనియన్‌లోనూ సరిహద్దులు దాటి జరిగే రహదారి ఉల్లంఘనలకు సంబంధించి వాహన, డ్రైవర్ గుర్తింపుపై సమాచార మార్పిడిని బలోపేతం చేసే వ్యవస్థలు ఉన్నాయి. ఇలాంటి ప్రపంచ పరిణామాల మధ్య ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు వద్ద కనిపించిన ఒక భారీ లారీ ఒక ప్రశ్నను ముందుకు తెచ్చింది. వాహనంపై కనిపిస్తున్న రిజిస్ట్రేషన్ నంబర్ు+19ు3499. అదే నంబర్‌ను అధికారిక ఈ-చలాన్ వెబ్‌సైట్‌లో పరిశీలించినప్పుడు, 17 జూలై 2026 ఉదయం 10.49 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎల్‌అండ్‌ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో సీటు బెల్ట్ ఉల్లంఘనకు సంబంధించిన ఈ-చలాన్ నమోదైనట్లు కనిపిస్తోంది. అయితే ఆ చలాన్‌కు జోడించిన ఫోటోలో కనిపించేది పసుపు రంగు ట్యాంకర్. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. ఒకే నంబర్‌కు రోడ్డుపై ఒక వాహనం.. డిజిటల్ రికార్డులో మరో వాహనం ఎందుకు కనిపిస్తోంది?





రోడ్డుపై ఒక వాహనం.. రికార్డులో మరో చిత్రం!

వాహన రిజిస్ట్రేషన్ నంబర్ సాధారణ గుర్తు కాదు. అది వాహనం అధికారిక గుర్తింపులో కీలక భాగం. మోటార్ వెహికల్స్ చట్టం, 1988లోని సెక్షన్ 39 రిజిస్ట్రేషన్ అవసరాన్ని నిర్దేశిస్తుంది. సెక్షన్ 63 రాష్ట్ర రిజిస్ట్రేషన్ రికార్డుల నిర్వహణకు సంబంధించినది. ప్రమాదానికి గురైన వాహనాన్ని పరిశీలించేందుకు సెక్షన్ 136లో నిబంధనలు ఉన్నాయి. ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ, రహదారి భద్రత అమలుకు సెక్షన్ 136ఎ ప్రత్యేక నిబంధనను కల్పించింది. అందువల్ల డిజిటల్ రహదారి వ్యవస్థలో వాహన గుర్తింపు సమాచారం కేవలం పరిపాలనా వివరంగా చూడలేం. చలాన్ నమోదు, వాహన గుర్తింపు, ఉల్లంఘన పరిశీలన, అవసరమైన తదుపరి చర్యల్లో అది ఉపయోగపడుతుంది. ఒకే నంబర్‌కు వేర్వేరు వాహనాలు కనిపిస్తే ప్రశ్న ఎవరి తప్పిదం? అన్నది కాదు. ఆ వ్యత్యాసానికి కారణం ఏమిటి? అన్నదే. పాత సమాచారం కొనసాగిందా, రికార్డుల అనుసంధానంలో తేడా ఏర్పడిందా, లేక మరేదైనా పరిపాలనా కారణమా అన్నది సంబంధిత అధికారిక రికార్డులను పరిశీలించిన తర్వాతే తేలాలి. అందువల్ల ఆధారాలు లేకుండా ఆరోపణకు వెళ్లకుండా, రికార్డుల ధృవీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం సముచితం.

నంబర్ స్కాన్ సరిపోదు.. డబుల్ చెక్ కావాలి!

భారతదేశంలో సాంకేతిక ఆధారిత ట్రాఫిక్ పర్యవేక్షణ విస్తరిస్తోంది. 2021లో రూపొందించిన ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ నిబంధనల్లో స్పీడ్ కెమెరాలు, సీసీటీవీలు, ఏఎన్‌పీఆర్ వంటి పరికరాలను ఎలక్ట్రానిక్ అమలు పరికరాలుగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నంబర్ ప్లేట్‌ను డిజిటల్‌గా గుర్తించడం మాత్రమే కాకుండా, దానికి అనుసంధానమైన వాహన వివరాలు సరిపోతున్నాయా లేదా అన్నదీ పరిశీలించడం ప్రాధాన్యం సంతరించుకుంటుంది. క్షేత్రస్థాయిలో కనిపించిన లారీకి, ఈ-చలాన్‌కు జోడించిన ఫోటోలో కనిపిస్తున్న ట్యాంకర్‌కు మధ్య స్పష్టమైన తేడా కనిపిస్తోంది. అయితే ఈ వ్యత్యాసం వెనుక ఉన్న అసలు కారణాన్ని అధికారిక రికార్డుల సమగ్ర పరిశీలన లేకుండా నిర్ధారించలేం. భవిష్యత్తులో వాహనం రకం, తయారీ, మోడల్, చిత్ర ఆధారాలను పరస్పరం సరిపోల్చే ఏఐ ఆధారిత క్రాస్-వెరిఫికేషన్ వ్యవస్థలు ఇలాంటి వ్యత్యాసాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించేందుకు తోడ్పడవచ్చు. సాంకేతికత మానవ తప్పిదాలను తగ్గించాలి. అదే సమయంలో డిజిటల్ రికార్డుల్లో కనిపించే వ్యత్యాసాలను గుర్తించి సరిచేసే మానవ పర్యవేక్షణ కూడా కొనసాగాలి.

గ్లోబల్ స్కాన్ సరే.. లోకల్ వెరిఫికేషన్ ఎక్కడ?

బ్రిటన్‌లో డీవీఎల్‌ఏ ఏఎన్‌పీఆర్ ద్వారా చదివిన రిజిస్ట్రేషన్ నంబర్‌ను సంబంధిత డేటాబేస్ రికార్డులతో తనిఖీ చేస్తోంది. యూరోపియన్ యూనియన్‌లో రహదారి ఉల్లంఘనలకు సంబంధించి దేశాల మధ్య సమాచార మార్పిడి, వాహన గుర్తింపు, అమలు ప్రక్రియలను మరింత సమర్థవంతం చేసే చర్యలు కొనసాగుతున్నాయి. 2024లో ఆమోదించిన సవరణలు కూడా సరిహద్దులు దాటి జరిగే ఉల్లంఘనల్లో గుర్తింపు, పరస్పర సహకారం, అమలు ప్రక్రియలను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాయి. స్వీడన్ 'విజన్ జీరో' ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడానికే పరిమితం కాకుండా, రహదారి వ్యవస్థ రూపకల్పనలోనే ప్రాణనష్టం, తీవ్ర గాయాలను నివారించే దృక్పథాన్ని ముందుకు తెచ్చింది. ఈ నమూనాలను తెలుగు రాష్ట్రాల్లో యథాతథంగా అన్వయించడం ఉద్దేశం కాదు. కానీ వాటి నుంచి ఒక ముఖ్యమైన సందేశం తీసుకోవచ్చు. రోడ్డుపై ఉన్న వాహనం, దాని రిజిస్ట్రేషన్ నంబర్, డిజిటల్ రికార్డులోని వివరాలు పరస్పరం సరిపోవడం ఆధునిక రహదారి భద్రతలో కీలకం. ఒకే నంబర్‌కు భిన్నమైన వాహనాలు కనిపించినప్పుడు, దాని కారణాన్ని అధికారికంగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయడం డిజిటల్ పరిపాలనలో ముఖ్యమైన ప్రక్రియ.

సేఫ్ సిస్టమ్ అంటే.. డేటా కూడా సురక్షితం!

ప్రపంచ రహదారి భద్రతా విధానాలు స్పష్టం చేస్తున్న మరో అంశం ఏమిటంటే.. భద్రత అనేది కేవలం డ్రైవర్‌ను నియంత్రించడం, జరిమానాలు విధించడంతో పూర్తికాదు. సురక్షితమైన వాహనం, రహదారి మౌలిక వసతులు, సమర్థవంతమైన అమలు, కచ్చితమైన సమాచారం, వేగవంతమైన అత్యవసర స్పందన కలిసే సమగ్ర 'సేఫ్ సిస్టమ్'గా వ్యవస్థ పనిచేయాలి. ఈ నేపథ్యంలో వాహన రిజిస్ట్రేషన్, ఈ-వాహన్, ఈ-చలాన్ వంటి డిజిటల్ నెట్‌వర్క్‌ల మధ్య డేటా సమన్వయానికి, నిరంతర ధృవీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలి. క్షేత్రస్థాయిలో ఉన్న లారీకి, ఈ-చలాన్ ఫోటోలోని ట్యాంకర్‌కు మధ్య తేడా ఉన్నట్లుగా ఒకే నంబర్‌పై భిన్నమైన వాహన గుర్తింపులు కనిపించినప్పుడు, ప్రమాదం లేదా గుర్తింపు వివాదం తలెత్తే వరకు వేచి చూడకుండా రికార్డులను పరిశీలించాలి. దీనికి ఎవరి ఉద్దేశాలనూ ఆపాదించాల్సిన అవసరం లేదు. వ్యత్యాసాన్ని గుర్తించడం, రికార్డులను పరస్పరం తనిఖీ చేయడం, అవసరమైన సవరణలు చేపట్టడం డిజిటల్ పరిపాలనలో సహజమైన భద్రతా ప్రక్రియగా ఉండాలి. రహదారిపై ప్రయాణించే వాహనాన్ని సరిగ్గా గుర్తించే యంత్రాంగానికి, డిజిటల్ వ్యవస్థలోనూ అదే వాహనానికి సంబంధించిన కచ్చితమైన రికార్డు తోడుకావాలి. రోడ్డుపై నంబర్‌ను గుర్తించడం మొదటి అడుగు అయితే.. ఆ నంబర్ వెనుక ఉన్న నిజమైన సమాచారాన్ని విశ్వసనీయంగా నిలబెట్టడమే డిజిటల్ పరిపాలనలో కీలకమైన తదుపరి అడుగు.

వ్యాసకర్త: ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ 9640466464



నాణ్యతకు ప్రమాణం.. విశాల్ మార్ట్



- విశాల్ మార్ట్ ఏర్పాటుతో పట్టణానికి కొత్త హంగులు
- యువతకు ఉద్యోగ అవకాశాలు
- మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్‌కుమార్

జమ్మికుంట, సెప్టెంబర్ 30 (సింగిడి): నాణ్యతకు మన్నికకు విశాల్ మార్ట్ కు ఎంతో పేరు ఉందని ఇలాంటి పెద్ద షాపులు గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. ఇలాంటి మాల్స్ ప్రారంభించడం ద్వారా యువతకు ఉపాధి లభిస్తుందని అంతేకాకుండా మల్టీ బ్రాండెడ్ వస్తువులు యువతకు అందుబాటులో లభిస్తాయని ఇది యువతకు ఎంతో ఉపయోగకరమని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. బుధవారంజమ్మికుంట పట్టణ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విశాల్ మార్ట్‌ను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడం స్థానిక ప్రజలకు మరింత సౌకర్యంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని విశాల్ మార్ట్ నిర్వాహకులకు సూచించారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధికి వ్యాపార వర్గాల సహకారం ఎంతో అవసరమని,స్థానికంగా వ్యాపారాలను ప్రోత్సహించేందుకు తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ రావు,నూతాల శ్రీనివాస్,రవీందర్ రావు,సత్యం నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

హామీ ఇచ్చారు.. అమలు చేశారు..

మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన కౌన్సిలర్ దంపతులు



జమ్మికుంట, సెప్టెంబర్ 30 (సింగిడి): ఎన్నికలలో ఇచ్చిన మాటను పెడచెవిన పెట్టేవారు ఎందరో.. కానీ ఇక్కడ మాట ఇచ్చి.. ఇచ్చిన మాటకు కట్టుబడి మరణించిన వారి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్న నాయకుడు చాలా అరుదు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ గత కొన్ని సంవత్సరాలుగా ఆ వార్డులో మృతి చెందిన వారికి ఆర్థిక సాయం కింద 5000 ఇస్తూ వస్తున్నాడు. బుధవారం హౌసింగ్ బోర్డు ప్రాంతానికి చెందిన దుంప మధుకర్ గారు (40) గత రెండు నెలలుగా అనారోగ్య బారిన పడి హైదరాబాద్ లో చికిత్స పొంది మరణించగా నిరుపేద కుటుంబానికి చెందిన దుంప మధుకర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి దహన సంస్కారాల ఖర్చు కోసం వారి భార్య రాధాకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కౌన్సిలర్ ఇప్పటికీ చాలా మంది మృతి చెందగా వారి కుటుంబాలకు 5000 ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేదలను అందుకుంటున్న కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్‌ను పలువురు ప్రశంసిస్తున్నారు.

అక్రమ అరెస్టులు హేయమైన చర్య



జమ్మికుంట, సెప్టెంబర్ 30 (సింగిడి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వస్తున్నారని అతనిని అడ్డుకునే ప్రయత్నం చేస్తారని అపోహతో దళిత బంధు లబ్ధిదారులను ముందస్తుగా అరెస్టు చేయడం దిక్కుమాలిన చర్య అని దళిత బందు లబ్ధి దారుడు ఆకినపల్లి ప్రవీణ్ అన్నారు. బుధవారం సీఎం పర్యటనకు ముందుగానే పోలీసులు తమను అన్యాయంగా అరెస్టు చేసి హుజురాబాద్ పోలీస్ స్టేషన్కు తరలించారని ఇది హేయమైన చర్య అని వారు ఖండించారు. గత ప్రభుత్వ హయాం లో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని హుజురాబాద్ కేంద్రంగా ప్రకటించి అమలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దళిత బంధు రెండో విడత నిధులు విడుదల కోసం గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కరించడం లేదని దానికోసం దళిత బంధు లబ్ధిదారులు అధికారులను కాంగ్రెస్ పార్టీ నాయకులను కలిసిన ఫలితం శూన్యమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పర్యటన అడ్డుకుంటామని అపోహతో దళిత బంధు లబ్ధిదారులను ముందస్తుగా అరెస్టు చేయడం దిక్కుమాలిన చర్య అని వారు అన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఆ కింద పల్లి ప్రవీణ్ బొట్టు భాస్కర్ సుధాకర్ అంజాద్ ఖాన్ ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

ఊపిరి తీసుకోవడం కష్టమైనా..

తల్లీబిడ్డను కాపాడిన యశోదా వైద్యులు

బీఐపీఏపీ శ్వాస సహాయంతో ఐసీయూలో చికిత్స..

సురక్షితంగా సిజేరియన్

2.2 కిలోల మగ శిశువు జననం..

బహుళ విభాగాల వైద్యుల సమన్వయంతో విజయం



కోదాడ, సెప్టెంబర్ 30 (సింగిడి) : తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యలు, పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న 37 ఏళ్ల గర్భిణికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా ప్రసవం నిర్వహించారు. కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జోష్ణ మాట్లాడారు. చిన్ననాటి నుంచి పోలియోతో పాటు కైఫోస్కోలియోసిస్, రిస్ట్రిక్టివ్ లంగ్ డిసీజ్, టైప్-2 రెస్పిరేటరీ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్న ఆమె 34 వారాల 4 రోజుల గర్భంతో తీవ్రమైన శ్వాస సమస్యతో ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఐసీయూలో ఉంచి దీఘ్ఘాకాల శ్వాస సహాయం అందిస్తూ నిరంతరం పర్యవేక్షించారు. వల్మనాలజీ, కార్డియాలజీ, గైనకాలజీ, అనస్థీషియా, నియోనాటాలజీ నిపుణుల సమన్వయంతో చికిత్స అందించి రీజినల్ అనస్థీషియాతో సిజేరియన్ నిర్వహించారు. 2.2 కిలోల బరువున్న మగ శిశువు సురక్షితంగా జన్మించాడు. ప్రసవం అనంతరం తల్లికి ఐసీయూలో బీఐపీఏపీ కొనసాగించి ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత డిశ్చార్జి చేశారు. క్లిష్టమైన హైరిస్క్ గర్భధారణను బహుళ విభాగాల వైద్యుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు రామకృష్ణ, యుగంధర్ బట్టు మేనేజింగ్ డైరెక్టర్ వాసు కిరణ్ రెడ్డి, వెంకటరత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి అర్బన్ బ్యాంక్‌లో కస్టమర్లకు మెరుగైన సేవలు

- బంగారంపై అత్యధిక రుణం అందిస్తున్న ఏకైక సంస్థ
- జమ్మికుంట గోదావరి బ్యాంకు సేవలు అభినందనీయం
- అవార్డు అందుకున్న మేనేజర్ సుజన్‌కుమార్



జమ్మికుంట, సెప్టెంబర్ 30 (సింగిడి) : జమ్మికుంట గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ తాళ్లపల్లి సుజన్ కుమార్ కు అరుదైన గౌరవం దక్కింది. 2025-26 సంవత్సరంలో ఉత్తమ సేవలు అందించిన జమ్మికుంట బ్రాంచ్ ఇన్చార్జి సుజన్ కుమార్ ను గోదావరి అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాజశ్రీ హేమంత్ పటేల్ ఎండి ధనుంజయ్ తాంబేకర్ డీజీఎం సురేఖ ఏజీఎం రవింగ్లే చేతుల మీదుగా బ్రాంచ్ హెడ్ ఆఫీస్ నాందేడ్ లో రెండు రోజుల క్రితం ఉత్తమ బ్రాంచ్ ఇన్చార్జి గా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సుజన్ కుమార్ మాట్లాడుతూ, ఖాతాదారుల నమ్మకమే మా పెట్టుబడి అని ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ఏ బ్యాంకు అందించలేని సేవలను గోదావరి అర్బన్ బ్యాంక్ అందిస్తుందని తెలిపారు. గోదావరి అర్బన్ బ్యాంక్ లో బంగారంపై ఒక గ్రాము కు 12,800 రుణం అందిస్తున్నామని అలాగే ఫిక్స్డ్ డిపాజిట్లపై నెలకు 900 రూపాయలు వడ్డీ అందించడం జరుగుతుందని తెలిపారు. మిగతా బ్యాంకులతో పోల్చుకుంటే గోదావరి అర్బన్ బ్యాంక్ అందిస్తున్నటువంటి సేవలు వేరే బ్యాంకుల్లో లభించవని తెలిపారు. జమ్మికుంట బ్రాంచ్ ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు ఎంతోమందికి బంగారం పై రెండు సదుపాయం అందించామని చాలామంది కస్టమర్లు మా బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్లు చేస్తున్నారని వారికి మేము అందిస్తున్న సేవలే ఇందుకు నిదర్శనమని సుజన్ తెలిపారు. జమ్మికుంట పట్టణ వ్యాపారస్తులు మా గోదావరి అర్బన్ బ్యాంకు కస్టమర్ల సహకారంతోనే జమ్మికుంట బ్రాంచ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని అందుకు బ్రాంచ్ లో పనిచేస్తున్న సిబ్బంది అందిస్తున్న ప్రోత్సాహం తోనే ఇదంతా సాధ్యమైందని ఆయన తెలిపారు. గోదావరి అర్బన్ బ్యాంకు కు వచ్చే కస్టమర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అతి తక్కువ సమయంలోనే వారికి సేవలు అందిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సేవలు అందిస్తూ కస్టమర్లకు అందుబాటులో మా సేవలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం బ్యాంకు సిబ్బంది సుజన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

కవ్వంపల్లి ఆదేశంతో సిరిసిల్లకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు





మానకొండూర్, సెప్టెంబర్30(సింగిడి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సిరిసిల్లలో నిర్వహించిన బహిరంగ సభకు మానకొండూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలను సభకు సుమారు 110 బస్సుల్లో తరలించారు. మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లను సిరిసిల్లకు తరలించారు. ఇందుకోసం బస్సులు, ఇతర వాహనాలను సమకూర్చారు. సిరిసిల్ల జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఇల్లంతకుంట, బెజ్జంకి, గన్నేరువరం మండలాల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సభకు తరలివెళ్లారు. సీఎం సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేశాయి. సీఎం సభకు తరలి వెళ్లిన వారిలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేష్, ద్యావ శ్రీనివాసరెడ్డి, బండారు తిరుపతి,బొడ్డు సునీల్, లింగాల శ్రీనివాస్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు ఒగ్గు దామోదర్, ఊట్కూరు వెంకట రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, కేసర సంపత్, గోపగోని బసవయ్య గౌడ్, నాయకులు ముసుకు ఉపేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, గట్టు తిరుపతి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేష్, మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, రామిడి శ్రీనివాసరెడ్డి, నాంపల్లి తిరుపతి, ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మామిడి రాజు,కనకం అశోక్,రంగపేట సర్పంచ్ కొత్త రాంరెడ్డి,మందల బక్కారెడ్డి,లలితపూర్ ఉప సర్పంచ్ మర్రి కుమారస్వామి యాదవ్,కట్కం తిరుపతి, పెంచాల కిషన్‌రావు, గూడెల్లి శ్రీకాంత్, కొమ్మెర రవీందర్ రెడ్డి, మన్మోహన్ రావు, ఉప్పు గళ్ళ మల్లారెడ్డి, గొట్టే మధుకర్, బోల్ల మురళి, చిరంజీవి, మ్యాద తిరుపతిరెడ్డి, బుర్ర శ్రీధర్, గుడాల మహేందర్ తోపాటు గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జగ్గయ్యపల్లిలో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

హాజరైన పలువురు అధికారులు

అంటరానితనం కులవివక్ష నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత



జమ్మికుంట, సెప్టెంబర్ 30 (సింగిడి) : జమ్మికుంట మండలం జగ్గయ్య పల్లి గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెల 30వ తేదీన మండలంలోని ఒక గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం జగ్గయ్యపల్లి గ్రామంలో గల అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంటరానితనం కులవివక్ష ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఎస్సీ ఎస్టీలపై కుల వివక్ష చూపరాదని ఆలయాల్లో ప్రవేశాలను అడ్డుకోరాదని తెలిపారు. మనుషులంతా సమానమే అని ఒకరికి కష్టం వస్తే కలిసికట్టుగా ఆ కష్టాన్ని తీర్చే ప్రయత్నం చేయాలని తెలిపారు. అంటరానితనం కుల వివక్ష రెండు గ్లాసుల విధానం చేయకూడదని అలా ఎవరైనా చేస్తే వారిపై చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని దానిని అందరూ గౌరవించాలని సూచించారు. కుల వివక్ష చూపెడితే సహించేది లేదని గ్రామాల్లో సామాజిక సమానత్వాన్ని పెంపొందించడం కోసమే పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీల పైన ఎలాంటి వివక్ష జరిగిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్ జగ్గయ్య పల్లి గ్రామ సర్పంచ్ గట్టు హేమలత సెక్రటరీ స్వప్న జిపిఓ తిరుపతి ఉప సర్పంచ్ వెంగళరావు పాల్గొన్నారు.

వరసిద్ధి షాపింగ్‌మాల్‌ను సందర్శించిన ఎసిపి ప్రశాంత్ రెడ్డి





జమ్మికుంట, సెప్టెంబర్ 30 (సింగిడి): హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా ప్రారంభించిన వరసిద్ధి సిల్క్స్ షాపింగ్ మాల్ ను కాజీపేట ఏసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి బుధవారం సందర్శించారు. వరసిద్ధి సిల్క్స్ యజమాన్యం ఆహ్వానం మేరకు బుధవారం షాపింగ్ మాల్ సందర్శించి యజమాన్యాన్ని అభినందించిన ఎసిపి. పింగళి ప్రశాంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన వరసిద్ధి సిల్క్స్ యజమాన్యం సిబ్బంది. అనంతరం షాపింగ్ మాల్ లో విక్రయిస్తున్న నూతన వస్త్రాలను పరిశీలించి యజమాన్యాన్ని అభినందించారు. అనంతరం ఎసిపి మాట్లాడుతూ, వరంగల్ పట్టణానికి చెందిన ఆడబిడ్డ తన వ్యాపార భాగస్వాములతో కలసి ఇంత పెద్ద షాపింగ్ మాల్ ఏర్పాటు చేయడం శుభ సూచకమని పేర్కొన్నారు. ఎంతో అభివృద్ధి చెందుతున్న జంట నగరాలైన హన్మకొండ వరంగల్ లో నాణ్యమైన దుస్తులను సరసమైన ధరలకు అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వరసిద్ధి సిల్క్స్ లో నాణ్యమైన వస్త్రాలను విక్రయిస్తూ కస్టమర్ల నమ్మకాన్ని పొందాలని యాజమాన్యానికి సూచించారు. ఇలాంటి షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేయడం వల్ల సుమారు 60 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరిగిందని భవిష్యత్తులో వీరి వ్యాపారం అభివృద్ధి చెంది మరికొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని యజమాన్యానికి సిబ్బంది సహకరిస్తూ వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. అనంతరం ఏసీబీ తో ఫోటోలు దిగడానికి సిబ్బంది ఉత్సాహం చూపడంతో వారితో కలిసి ఎసిపి ప్రశాంత్ రెడ్డి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి సిల్క్స్ యజమానులు పబ్బ శ్రీధర్ బండారి సుధాకర్ సందీప్ సూరిశెట్టి ఓరుగంటి సుధాకర్ తో పాటు షాపింగ్ మాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి ప్రత్యేక చోరువ కోరిన మేయర్

- పెండింగ్‌లో ఉన్న రూ.50 కోట్ల సీఎం హామీ నిధులు విడుదల చేయాలని వినతి
- విలీన గ్రామాల అభివృద్ధికి రూ.300 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- నగర అభివృద్ధికి రూ.350 కోట్ల నిధులు కోరిన మేయర్ కోలగాని శ్రీనివాస్



కరీంనగర్, సెప్టెంబర్30(సింగిడి): నగర అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు కొత్తగా విలీనమైన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిని కోరారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌తో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన మేయర్ నగర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వినతిపత్రం సమర్పించారు. గతంలో కరీంనగర్ అభివృద్ధికి ముఖ్యమంత్రి హామీ కింద మంజూరైన నిధుల్లో ఇంకా రూ. 50 కోట్లు విడుదల కావాల్సి ఉందని మేయర్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. నిధుల జాప్యంతో కొన్ని అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, మిగిలిన మొత్తాన్ని వెంటనే విడుదల చేసి పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. నగరపాలక సంస్థ పరిధిలోకి కొత్తగా విలీనమైన గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 300 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విలీన ప్రాంతాల్లో అంతర్గత రహదారులు, సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువలు, వర్షపు నీటి కాలువలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేపట్టాల్సిన అవసరం ఉందని మేయర్ పేర్కొన్నారు. పాత నగర ప్రాంతాలతో పాటు విలీన గ్రామాలను కూడా సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. కరీంనగర్ నగర అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం. పెండింగ్‌లో ఉన్న రూ. 50 కోట్ల నిధులను విడుదల చేయడంతో పాటు, విలీన గ్రామాల సమగ్ర అభివృద్ధికి రూ. 300 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరాం. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ సహకారంతో నగరానికి అవసరమైన నిధులు సాధించి, అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తాం" అని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.

బిజెపి మండల ఉపాధ్యక్షులుగా మర్రి ఆంజనేయులు నియామకం



మానకొండూర్, సెప్టెంబర్30 (సింగిడి): భారతీయ జనతా పార్టీ మానకొండూర్ మండల ఉపాధ్యక్షులుగా మర్రి ఆంజనేయులు నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఒక ప్రకటనలో నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా నియమితులైన మర్రి ఆంజనేయులు పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీ తలపెట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, జిల్లా నాయకులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, రాపాక ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శులు బాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్ యాదవ్ తో పాటు పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఘనంగా 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమం అంగన్వాడీ సిబ్బందికి సన్మానం



మానకొండూర్, సెప్టెంబర్30 (సింగిడి): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవా సంకల్ప అభియాన్ అంగన్ మిలన్ సేవ కార్యక్రమంలో భాగంగా మానకొండూర్ మండలం లో పచ్చునూర్ గ్రామంలోని యాదవ నగర్ అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లను,ఆయాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్, లక్ష్మీపూర్ గ్రామ ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో చిన్నారుల సంరక్షణకు, గర్భిణీలకు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని, మోడీ జన్మదినం సందర్భంగా వారికి సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో లో గ్రామ సర్పంచ్ పార్నంది కేశవ్, ఉప సర్పంచ్ ముడగాని అనిల్, వార్డు మెంబర్లు, బిజెపి నాయకులు పోచంపల్లి శ్రీనివాస్, కూరాకుల రాజు, పిన్నింటి రాజేందర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారుల తల్లులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదలకు నమ్మకం కలిగించేలా కలెక్టరేట్ పనిచేయాలి

- పేదల కన్నీరు తుడిచేలా అధికారులు పనిచేయాలి
- ప్రజల సమస్యలను కుటుంబ సభ్యుల సమస్యలుగా భావించాలి
- కేంద్రంతో సఖ్యతగా ఉంటూ రాష్ట్ర ప్రయోజనాలు సాధిస్తాం.
- ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్30(సింగిడి): సమస్యలు, బాధలతో కలెక్టరేట్ గడప తొక్కే పేదలకు ప్రభుత్వం అండగా ఉందనే నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రజల సమస్యలను కుటుంబ సభ్యుల సమస్యలుగా భావించి పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అత్యంత నిరుపేదలకు చేరేలా ఉద్యోగులు కృషి చేయాలని అన్నారు.బుధవారం కరీంనగర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.51 కోట్లతో నిర్మించిన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయాన్ని ప్రారంభించి, కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.రూ. 29.62 కోట్లతో నిర్మించనున్న మూడు తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలకు, పట్టణ సవాళ్ల నిధుల కింద రూ. 840 కోట్లతో చేపట్టనున్న నగరాభివృద్ధి పనులకు, రూ. 21.60 కోట్లతో చేపట్టిన వరదనీటి కాలువల నిర్మాణానికి, రూ. 25 కోట్లతో నిర్మించనున్న బహుళ అంతస్తుల వాహన నిలుపుదల కేంద్రానికి శంకుస్థాపన చేశారు. రూ. 5.70 కోట్లతో నిర్మించిన కేంద్ర గ్రంథాలయం, రూ. 6.50 కోట్లతో నిర్మించిన కశ్మీరీగడ్డ సమీకృత మార్కెట్, రూ. 16.50 కోట్లతో నిర్మించిన సమగ్ర నియంత్రణ కేంద్రం, విపత్తు ప్రతిస్పందన కార్యాలయాలను ప్రారంభించారు.

ఉద్యోగుల పనితీరే ప్రభుత్వానికి ప్రతిష్ఠ..

ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉద్యోగులు సమర్థంగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, వారి పనితీరు సరిగా లేకపోతే ప్రభుత్వానికే చెడ్డపేరు వస్తుందని చెప్పారు. ఉద్యోగుల జీతభత్యాలు, పదోన్నతులు, బదిలీలు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఆరోగ్య భద్రత వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకుంటూనే ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తాం...

ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉన్నప్పటికీ, మిగిలిన సమయంలో కేంద్రంతో సఖ్యతగా ఉంటూ రాష్ట్రానికి అవసరమైన పనులు సాధించుకుంటామని సీఎం స్పష్టం చేశారు. కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తున్నందుకు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు 98 శాతం పూర్తయిందని, మిగిలిన పనులకు అవసరమైన పర్యావరణ అనుమతుల కోసం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఎన్నిసార్లయినా ఢిల్లీకి వెళ్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాలకు రాకపోకల్లో కంటోన్మెంట్ ప్రాంతం ప్రధాన అడ్డంకిగా ఉందని, రహదారి నిర్మాణం కోసం 170 ఎకరాల రక్షణ శాఖ భూమిని కేంద్రం రాష్ట్రానికి అప్పగించిందని తెలిపారు. బేగంపేట ప్రాంతంలో సొరంగ రహదారి నిర్మాణానికి కూడా అనుమతులు లభించాయని చెప్పారు.సిద్ధాంతపరమైన వైరుధ్యాలను పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని రేవంత్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధి, సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులపై పూర్తిస్థాయి సమీక్ష కోసం మరోసారి జిల్లాకు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో కేంద్ర మంత్రి బండి సంజయ్, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఏఐఎల్‌ఎల్‌ఎం,మేడిపెల్లిసత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, కార్పొరేషన్ చైర్మన్ లు, ఏఐఎల్‌సి లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





కశ్మీర్ పాకిస్థాన్‌లో అంతర్భాగమని చెబుతారా?

- సంఘ్ పరివార్ లేని భారత్‌ను ఊహించలేం
- కాంగ్రెస్ ముక్త్ భారత్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు
- కరీంనగర్ అభివృద్ధికి రూ.840 కోట్లతో పనులు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



కరీంనగర్, సెప్టెంబర్30(సింగిడి): సంఘ్ పరివార్ ప్రస్తావన లేని పాఠ్యాంశాలను రూపొందించాలంటూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆ పార్టీ నాయకత్వం సూచించడం విడ్డూరంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. సంఘ్ పరివార్ లేని భారత్‌ను ఊహించుకునే పరిస్థితి ప్రపంచానికే లేదని, కాంగ్రెస్ లేని భారత్‌ను చూడాలని దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. కరీంనగర్ కలెక్టరేట్ వద్ద మేయర్ ఏఐఎల్ని మల్కాకొమురయ్య, కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్‌రావుతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రస్తుతం మూడు, నాలుగు రాష్ట్రాలకే పరిమితమైందని, కాంగ్రెస్ ముక్త్ భారత్ బీజేపీ లక్ష్యమని తెలిపారు.సంఘ్ పరివార్‌ను పాఠ్యాంశాల నుంచి తొలగించాలనే ప్రయత్నాలపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. 370వ అధికరణాన్ని మళ్లీ తీసుకురావాలని బోధిస్తారా? కశ్మీర్ పాకిస్థాన్‌లో అంతర్భాగమని చెబుతారా? అయోధ్యలో రామమందిరం లేదని, బాబ్రీ మసీదు ఉందని చెబుతారా? సర్జికల్ దాడులు జరగలేదని, సైనికులకు స్వేచ్ఛ ఇవ్వకూడదని పాఠ్యాంశాల్లో పేర్కొంటారా? అని ప్రశ్నించారు.నిజాం పాలనను గొప్పగా చూపించేలా, రజాకార్ల దాడుల్లో ప్రాణత్యాగం చేసిన వారి చరిత్రను మరుగునపడేలా పాఠ్యాంశాలను మార్చే ప్రయత్నం చేయవద్దని అన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ పాత్రను విస్మరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ హిందూ సమాజాన్ని విభజించేందుకు కుట్ర చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. రాముడు, శివుడి పేరుతో దేవుళ్ల మధ్య విభజన సృష్టించే ప్రయత్నం చేస్తే హిందూ సమాజం స్పందిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. రాముడిని బీజేపీకే పరిమితం చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు చెప్పాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు.ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ అని, దాని వ్యవస్థపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ బీజేపీ అనుబంధ సంస్థ కాదని, ఒకే భావజాలంతో పనిచేస్తున్న సంస్థలని స్పష్టం చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని విమర్శించిన ఆయన.. పరస్పరం విమర్శలు చేసుకుంటూ ఆరు హామీలను ప్రజల దృష్టి నుంచి పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ దిశగా బీజేపీ రెండు పార్టీలతో పోరాడుతోందని తెలిపారు.

కరీంనగర్ అభివృద్ధికి రూ.840 కోట్లు...

కరీంనగర్ నగర అభివృద్ధికి పట్టణ సవాళ్ల నిధుల కింద రూ. 840 కోట్లతో పలు పనులు చేపడుతున్నట్లు బండి సంజయ్ తెలిపారు. చెత్త నిర్వహణ, పాత చెత్తకుప్పల శుద్ధీకరణ, నదీతీర అభివృద్ధి, పట్టణ రవాణా, మురుగునీటి కాలువలు, పునరావాసం, వరదల నివారణకు అవసరమైన మౌలిక వసతులు ఇందులో ఉన్నాయని చెప్పారు. రూ. 5.70 కోట్లతో నిర్మించిన కేంద్ర గ్రంథాలయం, రూ. 16.50 కోట్లతో నిర్మించిన సమగ్ర నియంత్రణ కేంద్రం, విపత్తు ప్రతిస్పందన భవనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కశ్మీర్ గడ్డలో రూ. 6.50 కోట్లతో నిర్మించిన సమగ్ర మార్కెట్‌ను కూడా ప్రారంభించామని చెప్పారు.వర్షపు నీటి కాలువల నిర్మాణానికి రూ. 21 కోట్లతో పనులు ప్రారంభించామని, టవర్ సర్కిల్ వద్ద పార్కింగ్ సమస్య పరిష్కారానికి రూ. 25 కోట్లతో బహుళ అంతస్తుల వాహన నిలుపుదల కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అక్టోబర్ 4న తెలంగాణకు రానున్నారని, కరీంనగర్‌లోని ప్రతిమ వైద్య కళాశాల కార్యక్రమంతో పాటు మెదక్ జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని బండి సంజయ్ తెలిపారు.

అవినీతికి పాల్పడిన గత డీపీఆర్ఓపై చర్యలు తీసుకోవాలి



- కలెక్టర్‌కు హన్మకొండ అక్రిబేషన్ కమిటీ కలెక్టర్ ఫిర్యాదు
- విచారణ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ నియామకం

హనుమకొండ, సెప్టెంబర్ 30 (సింగిడి) : హన్మకొండ అర్హులైన జర్నలిస్టులకు జారీ చేయాల్సిన అక్రిడేషన్ కార్డులను గత డీపీఆర్ ఓ,ప్రస్తుత నగరపాలక సంస్థలో ప్రజా సంబంధాలు అధికారిగా పనిచేస్తున్న ఆయూబ్ ఖాన్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని హన్మకొండ జిల్లా అక్రిడేషన్ కమిటీ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ కి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన కలెక్టర్ కమిటీ ఫిర్యాదు మేరకు ఆయూబ్ ఖాన్ పై విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసులు నియమించారు. ఆక్రిడేషన్ల జారీ విషయంలో కమిటీ రెండు పర్యాయాలు సమావేశమై జర్నలిస్టుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించామని పేర్కొన్నారు. అయితే అర్హతలేని జర్నలిస్టులను పెండింగ్లో పెట్టి అర్హత ఉన్న జర్నలిస్టులను గుర్తించి తీర్మానం చేశామని తెలిపారు. అక్రిడేషన్ల జారీ విషయంలో కమిటీ సిఫార్సులను పక్కన పెట్టడమే కాకుండా కలెక్టర్ ఆదేశాలను కూడా తప్పుదోవ పట్టించడం జరిగిందని వివరించారు. అర్హులైన జర్నలిస్టులను పక్కనపెట్టి రాజకీయ నాయకుల వద్ద పనిచేసే వారికి, రియల్ టర్లకు, జర్నలిస్టు కుటుంబ సభ్యులకు కార్డులు జారీ చేశారని స్పష్టం చేశారు. డీపీఆర్ ఓ ఆయూబ్ ఖాన్ సమక్షంలో జరిగిన రెండు అక్రిడేషన్ కమిటీ సమావేశాల జాబితాను సభ్యులకు ఇవ్వకుండా తన ఇష్టానుసారంగా అక్రిడేషన్లను జారీ చేయడం జరిగిందని కమిటీ సభ్యులు వినతిపత్రంలో స్పష్టం చేశారు. ఫిర్యాదు చేసిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు గాడిపల్లి మధు, బీఆర్ లెనిన్, గడ్డం కేశవమూర్తి, మస్కపురి సుధాకర్, కంకణాల సంతోష్, బోల్ల అమర్, గోకారపు శ్యాం, వల్లాల జగన్, ఎన్. బుచ్చిరెడ్డి, నయీమ్ తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న నిరసనలు

ఐజేయూ పిలుపుతో దేశవ్యాప్తంగా డిమాండ్ల దినోత్సవం

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్



భూపాలపల్లి, సెప్టెంబర్ 30 (సింగిడి) : జర్నలిస్టుల హక్కులు సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం ఐజేయూ పిలుపుమేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా" డిమాండ్ల దినోత్సవం" నిర్వహించనున్నట్లు టియుడబ్ల్యూజే తెలిపింది. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్,కు ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందజేయున్నట్లు జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, స్టేట్ హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్‌లు తెలిపారు. ఇటీవల బెంగళూరులో జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, చట్టపరమైన, సామాజిక సమస్యల పరిష్కారానికి 'డిమాండ్ల దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించినట్లు టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కే.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాం నారాయణ తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద నిరసనలు నిర్వహించి కలెక్టర్ల కు,ఎంపీలకు, మంత్రులకు,ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ప్రధాన డిమాండ్లు

నూతన మీడియా కమిషన్:మారుతున్న మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించేందుకు కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి. యాజమాన్య కేంద్రీకరణ, డిజిటల్, సోషల్ మీడియా, డిజిటల్ మనిటైజేషన్, జర్నలిజం నైతిక ప్రమాణాలను దాని పరిధిలోకి తేవాలి.

జర్నలిస్టులకు ప్రత్యేక భద్రత చట్టం: విధి నిర్వహణలో భౌతిక, చట్టపరమైన,డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు జాతీయస్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకురావాలి. చట్టబద్ధ హక్కుల పునరుద్ధరణ జర్నలిస్టుల ఉద్యోగ భద్రత పని పరిస్థితులు వేతనాలు ఫిర్యాదులు పరిష్కారానికి ప్రత్యేక రక్షణలు కల్పించాలి.

కొత్త వేజ్ బోర్డు : జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బంది వేతనాలను పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా సవరించేందుకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు: ఎన్నికల హామీ మీదకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి. హెల్త్ కార్డు: ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీచేసి, నగదు రహిత వైద్య సేవలు అందించాలి. అక్టోబర్ 2న జరిగే నిరసన కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల,జర్నలిస్టులు, పాత్రికేయులు, పౌర సమాజ ప్రతినిధులు హాజరై మన డిమాండ్ల ను మనమే పరిష్కరించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సతీష్ కుమార్ కోరారు.

సంక్షేమ హాస్టళ్లను గాలికి వదిలేసిన ప్రభుత్వం

బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణ



చింతపల్లి, సెప్టెంబర్ 30 (సింగిడి) : ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. హాస్టళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు కావడం లేదని, నాణ్యత లేని ఆహారం అందడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మౌలిక వసతుల కొరత, మెస్, పారిశుద్ధ్య సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న కాస్మొటిక్, మెస్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని, హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో వాటి పరిస్థితి దయనీయంగా మారుతోందని బొడ్డుపల్లి కృష్ణ విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

బిఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యరాంబాబు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 30 (సింగిడి) : మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ పరిధిలోని రెండు పోలింగ్ బూత్‌లలో SIR ప్రక్రియలో భాగంగా వందలాది మంది ఓటర్లకు నోటీసులు అందాయి. ఓటర్ల నుండి అవసరమైన పత్రాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోందని 6వ వార్డు దీ=నా పార్టీ ఇంచార్జ్ భూక్య రాంబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్పందించిన ఆయన, నోటీసులు అందుకున్న ఓటర్లను తక్షణమే గుర్తించి, వారి నుంచి ధృవీకరణ పత్రాలను స్వీకరించి ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ మిర్యాలగూడ తహసీల్దార్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భూక్యరాంబాబు మాట్లాడుతూ.. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు విషయంలో ఇబ్బందులు ఎదుర్కోకూడదని స్పష్టం చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు పత్రాల సమర్పణ మరియు ఆన్‌లైన్ నమోదులో అధికారులు ప్రత్యేక చొరవ చూపి తగిన సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మాటలు కాదు.. ములుగు ప్రజలకు అభివృద్ధి కావాలి

- ఇసుక లారీలతో రహదారులు ఛిద్రమవుతున్నా పట్టించుకోరా?
- బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి



ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 30 (సింగిడి) : మాటలు, హామీలు కాకుండా ములుగు జిల్లా ప్రజలకు అభివృద్ధి, మౌలిక వసతులు కావాలని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. మంగపేట మండల మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలమని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేసి ములుగు నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని అన్నారు. రాబోయే శాసన మండలి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పట్టభద్రుల ఓటరు నమోదుపై కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

రోడ్ల పరిస్థితిపై ప్రశ్నలు: ములుగు జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి సీతక్క తీరును బడే నాగజ్యోతి తప్పుబట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంగపేట నుంచి ఏటూరునాగారం వరకు రహదారులు గుంతలమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్ల పరిస్థితిపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని అన్నారు. గిరిజన విద్యార్థుల హాస్టళ్లు, విద్య, గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.**ఇసుక లారీలతో రహదారులు ధ్వంసం:** మంగపేట మండలంలో అధిక సంఖ్యలో ఇసుక లారీలు తిరుగుతున్నాయని, భారీ వాహనాల రాకపోకలతో ఇప్పటికే దెబ్బతిన్న రహదారులు మరింత దెబ్బతింటున్నాయని నాగజ్యోతి పేర్కొన్నారు. ఇసుక లారీల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. భారీ వాహనాల రాకపోకలపై నియంత్రణ, రహదారుల పరిరక్షణ, ప్రజల భద్రతకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.**రైతులకు 24 గంటల విద్యుత్ ఇవ్వాలి:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని నాగజ్యోతి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు తగినంత త్రీఫేజ్ విద్యుత్ అందించలేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆమె ఆరోపించారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ప్రయాణించే రహదారులు గుంతలమయంగా మారుతుంటే భారీ ఇసుక లారీల రాకపోకలు కొనసాగడం పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ములుగు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గమనించారని నాగజ్యోతి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రోడ్లు, హాస్టళ్లు, విద్య, గిరిజన ప్రాంతాల మౌలిక వసతులు, గ్రామీణ అభివృద్ధిపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని కోరారు. కేవలం ప్రకటనలు, హామీలతో ప్రజల సమస్యలు పరిష్కారం కావని, క్షేత్రస్థాయిలో పనులు జరగాలని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీఆర్ఎస్ ప్రశ్నిస్తూనే ఉంటుందని, అవసరమైతే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కోరం సంతోష్, మల్లూరు దేవస్థాన మాజీ చైర్మన్ నూతులకంటి ముకుందం, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ కాడబోయిన నరేందర్, పార్టీ సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, కర్రి శ్యాంబాబు, గుమ్మల వీరాస్వామి, గుండారపు రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ అచ్చ సత్యనారాయణ, సింగారిబోయిన నర్సయ్య, బాబురావు, మాజీ మహిళా మండల అధ్యక్షురాలు కాటూరి సుగుణ, పార్టీ నాయకులు యూనిస్, అఫ్జల్, భుట్టో, చల్లగురుగుల తిరుపతి, బాలకృష్ణ, వస్ర నాయక్, ఇడునూరి రవీందర్, అమిలి చంద్రం, ఉడుగుల శ్రీనివాస్‌యాదవ్, మార్పుల వెంకట్‌రెడ్డి, రావుల రమణ, రొడ్డ సుదర్శన్, తోలెం నర్సింహారావు, గోపాల్, కోరెం వెంకటేశ్వర్, పంజాల సత్యం, నాగరాజు, యూత్ నాయకులు గౌని రమేష్, పిల్లలమర్రి వేణు, కేక్కం జగదీష్, నాగవెంకట్ కృష్ణ, సత్తార్, ఎల్‌పీ లక్ష్మణ్, చిట్యాల నరేష్, బొడ మహేష్, సాధనపల్లి రవి, గారే అరుణ్, పురుషోత్తం, గద్దల శ్రీకాంత్, నూతిలకంటి గౌరిశంకర్, నవీన్, గంధం కిషోర్, కొమరం సిద్ధు, కోట సురేష్, గుడివాడ శ్రీహరి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండె ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం



ఆలేరు, సెప్టెంబర్ 30 (సింగిడి): ప్రపంచ గుండె భద్రత వారోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గుండె ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ ఈసీ మెంబర్, ఉత్తమ వైద్యశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ చింతకింది మురహరి ప్రజలకు గుండె ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం, పని ఒత్తిడి, నిద్రలేమి తదితర కారణాలతో గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.

రోజూ వ్యాయామం చేయాలి

ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 30 నిమిషాల పాటు నడక లేదా తగిన వ్యాయామం చేయాలని తెలిపారు. సమతుల, పోషకాహారం తీసుకోవడంతో పాటు జంక్‌ఫుడ్, అధిక నూనె, ఉప్పు, చక్కెర పదార్థాల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ధూమపానం, మద్యపానం, గుట్కా వంటి ఆరోగ్యానికి హానికరమైన అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని పేర్కొన్నారు.

బీపీ, షుగర్‌ను నియంత్రించాలి

బీపీ, మధుమేహం ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడుతూ, ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించుకోవాలని డాక్టర్ మురహరి సూచించారు. రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం గుండె ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమన్నారు.

లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం వద్దు

ఛాతీలో నొప్పి లేదా బిగుతుగా అనిపించడం, ఎడమ భుజం లేదా చేతిలో నొప్పి, ఆయాసం, అసాధారణంగా చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గుండెపోటు లక్షణాలను తొందరగా గుర్తించి వైద్యం పొందడం అత్యంత కీలకమన్నారు.

ఏటా ఆరోగ్య పరీక్షలు

మారుతున్న జీవనశైలి నేపథ్యంలో 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఏడాదికి కనీసం ఒకసారి ఆరోగ్య, గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవడం మంచిదని డాక్టర్ చింతకింది మురహరి తెలిపారు. ముందస్తు పరీక్షలు, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని వ్యా




చికెన్ స్కిన్ తింటే బాడీలో

ఇన్ని జరుగుతాయా..?

తినేముందు ఈ విషయాలు తెలుసుకోండి..

చికెన్ అంటే పడిచచ్చే వారు చాలా మంది ఉంటారు. కొందరు స్కిన్ లెస్ చికెన్ ఇష్టపడితే, మరికొందరు గ్రిల్డ్ లేదా ఫ్రైడ్ చికెన్‌ను చర్మంతో సహా తినడానికి మొగ్గు చూపుతారు. అయితే కోడి చర్మం తినడం ఆరోగ్యానికి మంచిదేనా..? దీనివల్ల గుండెకు ఏమైనా ముప్పు ఉందా..? అనే డౌట్లు చాలా మందికి వస్తాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. చికెన్ చర్మంలో సంతృప్త కొవ్వు చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరానికి మేలు చేసే కొవ్వు కాదు. మీరు రెగ్యులర్‌గా చికెన్‌ను చర్మంతో సహా తింటే ఆ కొవ్వు మీ రక్తంలో చేరి అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.

గుండె జబ్బుల ముప్పు



కోడి చర్మంలో ఉండే అధిక కొవ్వు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. ఈ కొవ్వు రక్తనాళాలలో పేరుకుపోవడం వల్ల రక్త ప్రసరణకు ఆటంకం కలుగుతుంది. దీనివల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. పక్షవాతం వచ్చే అవకాశం పెరుగుతుంది. రక్తపోటు నియంత్రణ తప్పుతుంది. ముఖ్యంగా ఇప్పటికే గుండె సమస్యలు లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు దీనికి దూరంగా ఉండటమే శ్రేయస్కరం.

ఎప్పుడు తినాలి..?

చికెన్ చర్మం పూర్తిగా విషం ఏమీ కాదు. దీనిపై కొన్ని నియమాలు ఉన్నాయి.. రెండు మూడు నెలలకు ఒకసారి కాల్చిన లేదా బేక్ చేసిన చికెన్ చర్మాన్ని రుచి చూడటంలో పెద్ద ప్రమాదం లేదు. వారం వారం చికెన్ చర్మం తినే అలవాటు ఉంటే వెంటనే మానుకోవాలి. అంతేకాకుండా చిన్న పిల్లలు, వృద్ధులు మరియు ఏదైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు చికెన్ స్కిన్ తినకుండా ఉండటమే ఉత్తమం. రుచి కంటే ఆరోగ్యమే ముఖ్యం. చికెన్ వండుకునేటప్పుడు చర్మం తొలగించడం వల్ల మీరు అధిక క్యాలరీలను, కొవ్వును తగ్గించుకోవచ్చు.



ఊబకాయం- ఇతర సమస్యలు

చికెన్ చర్మంలో క్యాలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో దొరికే డీప్ ఫ్రైడ్ చికెన్ చర్మం ఎక్కువ నూనెను పీల్చుకుంటుంది. దీనివల్ల వేగంగా బరువు పెరుగుతారు. అధిక బరువు వల్ల టైప్-2 డయాబెటిస్ వచ్చే ఛాన్స్ ఉంది. థైరాయిడ్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు కూడా తలెత్తవచ్చు.



ఖరీదైన ఫేస్ వాష్‌లకు

గుడ్ బై చెప్పండి..

వంటగదిలోని ఈ వస్తువులతో మీ ముఖాన్ని తాజాగా మార్చుకోండిలా!

పూర్వీకులు చర్మ సంరక్షణ కోసం సహజ పదార్థాలనే నమ్ముకున్నారు. నేటి తరం వారు ప్రకటనల ప్రభావంతో రసాయన ఉత్పత్తుల వైపు వెళ్తున్నారు, కానీ ఇవి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. ఆరోగ్య నివేదికల ప్రకారం, శనగపిండి పెరుగు కలయిక చర్మాన్ని శుభ్రపరచడమే కాకుండా సహజమైన స్క్రబ్‌లా పనిచేసి మృతకణాలను తొలగిస్తుంది. ఈ ఫేస్ వాష్ తయారీకి అయ్యే ఖర్చు చాలా తక్కువ దీని ఫలితాలు మాత్రం దీర్ఘకాలం పాటు అద్భుతంగా ఉంటాయి.

వాడే పదార్థాలు..
శనగపిండి (2 టీస్పూన్లు): ఇది చర్మ రంధ్రాల్లోని మురికిని తొలగించి, అధిక నూనెను నియంత్రించడంలో సహాయపడుతుంది.

పెరుగు (1 టీస్పూన్): పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని మృదువుగా చేసి, సహజమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది.

పసుపు (చిటికెడు): పసుపులోని యాంటీ సెప్టిక్ గుణాలు మొటిమలను నివారించి చర్మానికి మంచి రంగును ఇస్తాయి.

రోజ్ వాటర్ (కొద్దిగా): ఇది చర్మాన్ని తాజాగా ఉంచి, సహజమైన టోనర్‌లా పనిచేస్తుంది.

తయారీ విధానం:
ఒక శుభ్రమైన గిన్నె తీసుకుని అందులో శనగపిండి పెరుగు వేసి బాగా కలపండి. ఆ తర్వాత చిటికెడు పసుపు సరిపడా రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేయండి. ఈ మిశ్రమం మరీ చిక్కగా లేదా మరీ పల్చగా ఉండకూడదు.

ఉపయోగించే సరైన పద్ధతి:
సిద్ధం చేసుకున్న పేస్ట్‌ను మీ ముఖానికి రాసుకుని 1 నుండి 2 నిమిషాల పాటు సున్నితంగా మసాజ్ చేయండి. దీనివల్ల చర్మం లోతుగా శుభ్రపడుతుంది. ఆ తర్వాత చల్లని నీటితో ముఖాన్ని కడిగి, పొడి టవల్‌తో మెల్లగా తట్టండి. ఈ ఫేస్ వాష్‌ను ప్రతిరోజూ లేదా వారానికి 3-4 సార్లు ఉపయోగించవచ్చు. ముఖ్యంగా వేసవిలో ఇది చర్మానికి మంచి చల్లదనాన్ని అందిస్తుంది.

ఇంట్లో తయారు చేసుకునే ఈ ఫేస్ వాష్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఒక గొప్ప మార్గం. రసాయన ఉత్పత్తుల భయం లేకుండా దీనిని వాడవచ్చు. క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మంపై మచ్చలు తగ్గి, ముఖం కాంతివంతంగా మారుతుంది.

స్టాక్ మార్కెట్ Stock Market

వినియోగదారులకు

ఎయిర్‌టెల్ షాక్..

పాపులర్ ప్రీపెయిడ్ ప్లాన్ ధర పెంపు



ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ వినియోగదారులకు షాకిచ్చింది. 84 రోజుల వ్యాలిడిటీ కలిగిన పాపులర్ ప్రీపెయిడ్ ప్లాన్ ధరను పెంచేసింది . రూ.859 ప్రీపెయిడ్ ప్లాన్ ధరను రూ.899కు పెంచింది. వినియోగదారులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఈ ధరలను సవరించింది. దీంతో ఈ ప్లాన్‌ను రెగ్యులర్‌గా రీఛార్జి చేసుకునే వినియోగదారులపై రూ.40 అదనపు భారం పడనుంది. సవరించిన ప్లాన్‌లో ఎటువంటి అదనపు ప్రయోజనాలు కల్పించకపోవడం గమనార్హం.


84 రోజుల వ్యాలిడిటీ కలిగిన రూ.899 ప్లాన్ కింద రోజుకు 1.5 జీబీ హైస్పీడ్ డేటా, అపరిమిత కాల్స్, 100 ఎస్సెమ్మెస్‌లు, ఎయిర్‌టెల్ ఫ్రీ హలోట్యూన్ బెనిఫిట్స్‌ను అందిస్తోంది. అదే సమయంలో ప్రత్యర్థి కంపెనీ అయిన రిలయన్స్ జియో రూ.899కే 2జీబీ డేటా, 84 రోజుల వ్యాలిడిటీ ప్లాన్‌ను అందిస్తోంది. దీనికితోడు 20జీబీ అదనంగా ఇస్తోంది. మరోవైపు రోజుకు 1.5 జీబీ డేటాతో 77 రోజుల వ్యాలిడిటీ కలిగిన రూ.799 ప్లాన్‌ను కూడా ఎయిర్‌టెల్ తొలగించింది. అయితే, ఇందుకుగల కారణాలను మాత్రం ఎయిర్‌టెల్ వెల్లడించలేదు. టెలికాం ఆపరేటర్ల వృద్ధిని సూచించే యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం (ఏఆర్‌పీయూ) పెంచడమే లక్ష్యంగా ఈ ధరలు పెంచినట్లు తెలుస్తోంది.

2027 వరకు పెట్రోల్ ధరలు ఎక్కువగానే..
అమెరికా ఇంధనశాఖ మంత్రి



ఇంధన రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధి (స్ట్రెయిట్ శీట ఆశీతీఎబఓ)లో మరోసారి ఉద్రిక్త వాతావరణం కనిపిస్తోంది. రెండోసారి శాంతి చర్చలపైనా స్పష్టత కనిపించడం లేదు. దాంతో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2027 వరకు అమెరికాలో పెట్రోల్ ధరలు ఎక్కువగానే ఉండొచ్చని అంచనా వేశారు. పెట్రోల్ ధర ఒక గ్యాలన్‌కు 3 డాలర్ల పైనే ఉండొచ్చన్నారు "ఒకవేళ ఈ ఏడాది చివర్లో పెట్రోల్ ధర 3 డాలర్ల కంటే తక్కువకు రావొచ్చు. లేకపోతే వచ్చే ఏడాది వరకు తగ్గకపోవచ్చు. వివాదం పరిష్కారమైతేనే ధరలు దిగొస్తాయి" అని క్రిస్‌రైట్ పేర్కొన్నారు. ఈ ధరలపై ట్రంప్ యంత్రాంగంలోని నేతలు ఒక్కొక్కరూ ఒక్కో ప్రకటన చేస్తున్నారు. ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. ఈ ఏడాది వేసవిలో 3 డాలర్లకు తగ్గొచ్చని అంచనా వేశారు. ఆదివారం అమెరికా (ఖూఖూ)లో ఒక గ్యాలన్ పెట్రోల్ ధర సగటున 4.05 డాలర్లుగా ఉంది. గతేడాది ఇదే సమయానికి ఆ రేటు 3.16 డాలర్లే. సాధారణంగా అమెరికా ముడి చమురు ఎగుమతి చేసే దేశం. అక్కడే పెట్రోల్ ధరలు అధికంగా ఉంటే.. ప్రపంచ వ్యాప్తంగా దిగుమతిపై ఆధారపడిన దేశాల పరిస్థితి మరింత దారుణంగా ఉండే అవకాశం ఉంది.

ఒడుదొడుకులు... ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు (కొశీఎన ఖుతీనివె) ఫ్లాట్‌గా ముగిశాయి. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి చర్చల విషయంలో అనిశ్చితి కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో రోజంతా సూచీలు ఒడుదొడుకులు ఎదుర్కొని చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి.


సెన్సెక్స్ ఉదయం 78,632.90 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,493.54) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,203.30-78,942.45 మధ్య కదలాడింది. చివరికి 26.76 పాయింట్ల లాభంతో 78,520.30 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 11.30 పాయింట్ల నష్టంతో 24,364.85 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 19 పైసలు క్షీణించి 93.10గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, ఎన్‌బీఐ, ఏషియన్ పెయింట్స్, ఎన్టీపీసీ, బజాజ్ ఫైనాన్స్ స్టాక్స్ లాభపడ్డాయి. బీఈఎల్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ చమురు బ్యారెల్ ధర 94.42 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4796 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

గోల్డ్, సిల్వర్ రేట్స్..

నేడు ఎలా ఉన్నాయంటే..

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో గత వారం బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనయ్యాయి. దేశంలో మేలిమి బంగారం ధర దాదాపు రూ. 3 వేల మేర పెరగ్గా వెండి ధర రూ. 15 వేల మేర ఎగబాకింది. గల్ఫ్‌లో ప్రస్తుతం పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో ఈ వారం కూడా ధరలు తీవ్ర హెచ్చుతగ్గు లకు లోనయ్యే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (ఏప్రిల్ 20) ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,55,770గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ. 1,42,790 వద్ద కొనసాగుతోంది. కిలో వెండి ధర రూ. 2,79,900గా ఉంది. ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి



ధర గరిష్ఠంగా రూ. 1,56,650గా ఉంది. ఢిల్లీలో రూ. 1,55,920ల వద్ద, ముంబైలో రూ. 1,55,770ల వద్ద కొనసాగుతోంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర చెన్నైలో రూ. 1,43,590గా ఉంది. ఢిల్లీలో ధర రూ. 1,42,940గా, ముంబైలో రూ. 1,42,790గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ల బంగారం ధర 4,782 డాలర్ల వద్ద, వెండి ధర 80 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
సింగిడి

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



కోడేరు (సింగిడి): స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలలో ఎత్తం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు పాల్గొని అంతర్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు ఎస్ జివిఫ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి పోటీలు నాగర్ కర్నూల్ లో నిర్వహించారు ఎత్తం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎం శ్రావణి మరియు అశ్విని ఇద్దరు అంతర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాధికారి భాస్కర్ శర్మ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు

వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికతో సమగ్ర అభివృద్ధి

–ఏపిడి శ్రీనివాస్



గద్వాల ప్రతినిధి (సింగిడి):
వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికతో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని ఏపీడి శ్రీనివాస్ పేర్కొన్నారు మంగళవారం గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక కార్యక్రమాన్ని ఉత్తనూరు గ్రామంలో సర్పంచ్ దగ్గుబాటు రానమ్మ ఉపసర్పంచ్ రామచంద్రారెడ్డి సమక్షంలో నిర్వహిస్తూ గ్రామ పంచాయతీ సోషల్ మ్యాప్‌ను రూపొందించారు.సోషల్ మ్యాప్ ద్వారా గ్రామంలోని నివాస ప్రాంతాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రహదారులు, నీటి వనరులను గుర్తించారు. అలాగే పారిశుద్ధ్యం, డ్రైనేజీ, సాగు భూములు, మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు.గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజల సమక్షంలో గుర్తించి వివరాలను నమోదు చేశారు.ప్రజల అవసరాలు, అభిప్రాయాలను సేకరించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తాగునీరు, రహదా రులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, పచ్చదనం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.ఉపాధి అవకాశాల పెంపు, నీటి వనరుల అభివృద్ధి పైనా ప్రణాళిక రూపొందించాలని అధికా రులు తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అవసరా లకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక రూపొందించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు.కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వృద్ధుల అనుభవాలు యువతకు స్ఫూర్తిదాయకం



గద్వాల ప్రతినిధి, (సింగిడి):
వృద్ధుల అనుభవాలు యువత పుష్పవతి దాయకమని అంగన్వాడి సూపర్వైజర్ శ్రీమతి తెల్లమ్మ పేర్కొన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం--2026 సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ మెడికొండ పాఠశాలలో మంగళవారం 'ఇంటర్జెనరేషనల్ బాండింగ్ అండ్ లెర్నింగ్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్వాడీ సూపర్‌వైజర్ శ్రీమతి తెల్లమ్మ హాజరై విద్యార్థులకు వృద్ధుల పట్ల గౌరవం, ఆప్యాయత, బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. తాతయ్యలు, అమ్మమ్మలతో విద్యార్థులు పరస్పరం సంభాషిస్తూ వారి జీవిత అనుభవాలు, సంప్రదాయ జ్ఞానం, స్థానిక సంస్కృతికి సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు.వృద్ధుల అనుభవాలు, విలువలు నేటి తరానికి ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా తెలిపారు. వృద్ధుల సంక్షేమం, గౌరవం, సామాజిక భాగస్వామ్యం పట్ల యువతలో బాధ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి. చిన్న తిమ్మప్ప, నర్సింహులు, అనుపమ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో పెబ్బేరు చెంచువాడ ప్రభుత్వ పాఠశాల

-ఉపాధ్యాయుల కొరత అరకొర వసతులతో విద్యార్థుల చదువుకు ఆటంకం

-జూన్ 16న ధర్నా చేసినా మూడు నెలలుగా పరిష్కారం కానీ సమస్య

-తక్షణమే సమస్యలు పరిష్కరించాలి.. జిల్లా విద్యాశాఖ అధికారికి ఏబీవీపీ నాయకుల వినతి



పెబ్బేరు (సింగిడి):
పెబ్బేరు మండల కేంద్రంలోని చెంచువాడ ప్రభుత్వ పాఠశాల సమస్యల వలయంలో చిక్కుకుంది. సరిపడా తరగతి గదులు లేక విద్యార్థులు రేకుల షెడ్ల కింద చదువుకోవాల్సిన దుస్థితి నెలకొనగా, మరోవైపు ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకంగా మారుతోంది. పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ దేవర్ల కార్తీక్ మంగళవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.

పాఠశాలలో నెలకొన్న ఇబ్బందులను జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లి, వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడంతో రేకుల షెడ్ల కింద తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి కొనసాగుతోందని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. అంతేకాకుండా ఒకే గదిలో కంప్యూటర్ నిర్వహణ, కార్యాలయ కార్యకలాపాలు చేపట్టడంతో పాటు ఇతర అవసరాలకు వినియోగించాల్సి వస్తోందని తెలిపారు. సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెంచువాడ పాఠశాలలో సమస్యలు నేటివి కావని, గతంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఏబీవీపీ నాయకులు గుర్తుచేశారు. పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతుల కొరతను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూన్ 16న ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అప్పట్లో స్పందించిన సంబంధిత అధికారులు సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలు గడుస్తున్నా సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని ఏబీవీపీ నాయకులు విమర్శించారు. అధికారుల హామీలు కార్యరూపం దాల్చకపోవడంతో పాఠశాల సమస్యలు యథాతథంగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయురాలు ఆరోగ్య కారణాలతో దీర్ఘకాలిక సెలవులో ఉంటున్న విషయాన్ని ముందుగానే ప్రధానోపాధ్యాయులకు తెలియజేసినట్లు ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు సైతం ఈ విషయాన్ని సంబంధిత మండల విద్యాధికారికి ముందుగానే నివేదించినప్పటికీ, ఇప్పటివరకు ప్రత్యామ్నాయ ఉపాధ్యాయుడిని నియమించకపోవడం విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దాదాపు నెల రోజులుగా తెలుగు బోధనకు ఆటంకం ఏర్పడినట్లు విద్యార్థుల నుంచి సమాచారం అందిందని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి ప్రభుత్వ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉపాధ్యాయుల కొరతతో పాఠ్యాంశాల బోధనలో జాప్యం జరిగితే విద్యార్థుల పరీక్షల సన్నద్ధతపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. విద్యా సంవత్సరం కీలక దశకు చేరుకున్న సమయంలో బోధనకు ఆటంకాలు ఏర్పడటం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల విద్యా హక్కులకు భంగం కలగకుండా వెంటనే ప్రత్యామ్నాయ ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలకు అవసరమైన తరగతి గదులు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దేవర్ల కార్తీక్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెంచువాడ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తాం

- ప్రభుత్వ ఆర్థిక సాయానికి గోల్డెన్ రాక్స్ కంపెనీ అండ

-పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



పెబ్బేరు (సింగిడి):వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని అర్హులైన ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో లబ్ధిదారులకు 'గోల్డెన్ రాక్స్' కంపెనీ సహకారం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.మంగళవారం పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన 'గోల్డెన్ రాక్స్' కంపెనీ ప్రతినిధులు, గృహ నిర్మాణ లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన అంశాలు, లబ్ధిదారులకు అందాల్సిన సహకారం, నిర్మాణ ప్రక్రియ తదితర విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం అందించే రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో పాటు 'గోల్డెన్ రాక్స్' కంపెనీ సహకారం అందిస్తే ఇళ్ల నిర్మాణం మరింత సులభతరం అవుతుందని అన్నారు. లబ్ధిదారులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ అవకాశాలను వినియోగించుకుని త్వరగా గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. పేద కుటుంబాలకు సొంత గూడు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమానికి స్థానికంగా అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు, కంపెనీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మున్సిపల్ మేనేజర్ గణేష్‌బాబు, కాంగ్రెస్ నాయకులు షకీల్, పెద్ద రాముడు, శివ, గృహ నిర్మాణ శాఖ సహాయ ఇంజినీర్ మునజ్జా ఫర్హాత్, 'గోల్డెన్ రాక్స్' కంపెనీ జిల్లా పర్యవేక్షకుడు ఎం. రామకృష్ణతో పాటు వివిధ వార్డులకు చెందిన గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

గుండె ఆరోగ్యంపై అవగాహన

కమంతప్పకుండా ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలి

–మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు



శాంతినగర్ (సింగిడి):క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని గుండె ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని మాజీ జడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ పట్టణంలోని ఏడో వార్డు ప్రాథమిక పాఠశాలనందు ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కౌన్సిలర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 1స్టెతస్కోప్ ఆర్ట్ చెకప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి టిసి వడ్డేపల్లి శ్రీనివాసులతోపాటు మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ పాల్గొని హార్ట్ చెకప్ చేయించుకున్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హృదయ ఆరోగ్యాన్ని పరీక్షించుకునే అవకాశం కల్పించడం అభినందనీయమని వారు తెలిపారు.వడ్డేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి కూడా స్టెతస్కోప్ పరికరాన్ని స్పాన్సర్ చేస్తామని వడ్డేపల్లి శ్రీనివాసులు ఆసుపత్రి సిబ్బందికి తెలిపారు.ప్రజలకు మరింత అందుబాటులో ఆధునిక హృదయ ఆరోగ్య పరీక్షలు అందించాలనే ఉద్దేశంతో ఈ పరికరాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు. గుండె ఆరోగ్యం ప్రతి ఒక్కరి బాధ్యత -- ఆరోగ్యకరమైన జీవనశైలితో గుండెను కాపాడుకుందాం" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ తిమ్మప్ప, గార్లపా డు నాగభూషణ్, వడ్డేపల్లి డాక్టర్ స్వప్న, వడ్డేపల్లి ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, వార్డు ప్రజలు మరియు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడులతో జడ్చర్ల ప్రజలు భయాందోళన

-గుంపులుగా సంచారం.. వాహనదారులు, విద్యార్థుల్లో ఆందోళన



జడ్చర్ల,(సింగిడి):
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల సంఖ్య పెరుగుతుండటంపై పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు గుంపులుగా సంచరిస్తూ వాహనదారులపైకి ఎగబడుతుండటంతో ప్రజలు రోడ్లపైకి వెళ్లేందుకు సైతం భయపడుతున్నారని చెబుతున్నారు. స్థానికుల వివరాల ప్రకారం.. బాదేపల్లి పాతబజారులో సుమారు 20, నిమ్మబావిగడ్డలో సుమారు 15 పట్టణంలోని క్లబ్ రోడ్డు ప్రాంతంలో దాదాపు 15 కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. ఇటీవల ఓ ద్విచక్ర వాహనదారుడిపై కుక్కలు దాడికి ప్రయత్నించడంతో వాహనంపై నియంత్రణ కోల్పోయి కిందపడి గాయపడ్డాడు. అనంతరం కుక్కలు అతడిని కరిచేందుకు ప్రయత్నించగా, సమీపంలో ఉన్న స్థానికులు వాటిని తరిమివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. నేతాజీ రోడ్డు, నేతాజీ చౌరస్తా, గౌరీశంకర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, సరస్వతి కాలనీ, నిమ్మబావిగడ్డ, ఫిరోజ్ నగర్, ఎర్ర సత్యం కాలనీ, సిగ్నల్ గడ్డ, క్లబ్ రోడ్, ఇంద్ర నగర్, చర్చ్, నీ బస్టాండ్, హౌసింగ్ బోర్డ్, కావేరమ్మపేటతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వీధి కుక్కల సంచారం పెరిగిందని స్థానికులు తెలిపారు. ఉదయం వాకింగ్‌కు వెళ్లే వారు సైతం చేతిలో కర్రలు పట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. గౌరీశంకర్ కాలనీ, విద్యానగర్ కాలనీల్లో పాఠశాల బస్సుల కోసం వేచి ఉండే విద్యార్థులు కూడా వీధి కుక్కల సంచారంతో భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు. జడ్చర్ల నుంచి గంగాపురం వెళ్లే రహదారి పక్కన చెత్త, కుళ్లిన ఆహార పదార్థాలు, పండ్లు పడేయడం వల్ల కుక్కల సంచారం మరింత పెరుగుతోందని ప్రజలు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సుమారు రెండు వేలకు పైగా వీధి కుక్కలు సంచరిస్తున్నాయని వారు తెలిపారు. వీధి కుక్కల సంఖ్య, వాటి సంచారాన్ని నియంత్రించడంతో పాటు ప్రజలు, విద్యార్థులు, వాహనదారుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని జడ్చర్ల

మామిడి గుండాల రాఘవేంద్రరావు భూములపై రీ సర్వే..

ఇల్లందు (సింగిడి):
ఇల్లందు మండలం మామిడి గుండాల రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న సీలింగ్ భూములను రీ సర్వే చేసేందుకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని తాసిల్దార్ కాసిం తెలిపారు. గల వారం ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ,గత 40 ఏళ్లుగా ఆ ప్రాంత గిరిజన రైతులు కొంత భూమిని సాగు చేసుకుంటూ అనువాదారులుగా ఉన్నారని వీటికి సరిహద్దులు నిర్ణయించి అర్హులైన వారికి ప్రభుత్వం నుండి పట్టాలు అందించేందుకు ప్రభుత్వం రీ సర్వే చేసేందుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. మామిడి గుండాల రెవెన్యూ విలేజ్ పరిధిలోని సువర్ణపురం రాజ్యా తండా చాపల వారి గుంపు బోటి గుంపు గ్రామాల్లో నివాసం ఉంటున్న రైతుల ఈ భూమిని గత కొన్ని సాగు చేసుకుంటూ అనుబోదారులుగా ఉన్నట్లు తెలిపారు. సర్వేకు ముందు అక్టోబర్ 3తేదీన మామిడి గుండాల గ్రామంలో గ్రామ సభ నిర్వహించనున్నట్లు ఈ గ్రామ సభకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ ఆర్డిఓ హాజరుకానున్నట్లు తెలిపారు. మీరు సాగు చేసుకుంటున్న భూమికి సరైన సరిహద్దులు పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం వల్ల ప్రభుత్వం రైతులకు మంజూరు చేసే రైతు సంక్షేమ పథకాలు రైతుబంధు వాటికి నోచుకోకుండా పోతున్నారని ఇవి వారికి అందించేందుకు సర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సర్వే పూర్తి పారదర్శకంగా ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన వారికి పట్టాలు అందేలా చూస్తామన్నారు. ప్రజలు రైతులు పూర్తిస్థాయిలో ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా బొల్లారం నారాయణ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభ సమావేశం

ఘనంగా బొల్లారం నారాయణ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభ సమావేశం



అల్వాల్, (సింగిడి):బొల్లారం బ్రాంచ్ లో విద్యార్థుల ఆధ్వర్యంలో సమావేశం నారాయణ స్కూల్, బొల్లారం బ్రాంచ్ లో పి పి 1, పి పి టు చిన్నారుల కోసం విద్యార్థుల ఆధ్వర్యంలో సమావేశం ఎంతో ఆనందంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ అభ్యాస నైపుణ్యాలను,తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను,వివిధ కార్యకలాపాలలో తమ ప్రతిభను తల్లిదండ్రుల సమక్షంలో ఎంతో ఉస్తాహంగాప్రదర్శించారు,పిల్లలఅభివృద్ధి, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత అభ్యాస పురోగతిని తల్లిదండ్రులు ప్రత్యక్షంగా వీక్షించి ఆనందించారు. ఈ సమావేశం ద్వారా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య అనుబంధం మరింత బలపడింది, చిన్నారులలో స్వయంగా నైపుణ్యం,బాధ్యతాయుతమైన ఆలోచన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమం ముఖ్యమైన పాత్ర పోషించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఏ.జీ.ఏం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ దా జాస్మిన్ మాథ్యూస్, ఆర్ హెడ్ అభిదున్నిస, కో ఆర్డినేటర్ అంబికా, వైస్ ప్రిన్సిపాల్ మానస, ఈ కిడ్జ్ ఉపాధ్యాయులుశ్రీవాణి,గిరిజ,సంగీత,శ్రీలత ,స్వాతి,శిల్పా మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

సినీ వినీలాకాశంలో హాస్యపు హరివిల్లు అల్లు

తెలుగు సినిమాకు దొరికిన అపురూపమైన కళాకారుడు అల్లు రామలింగయ్య. ఆయన నటించే ప్రతిపాత్ర ఆయనకే స్వంతమా అనే రీతితో నటించి నవ్వించిన సాటిలేని మేటి నటుడు అల్లు రామలింగయ్య. నిజానికి హాస్యానికి ఆయన అసలు చిరునామాగా మారారు. అయినా ఏ పాత్రలోకైనా పరకాయ ప్రవేశం చేసి మెప్పించారు. హాస్యాన్ని పండించారు. ఆకారంతో పనేమి? నవ్వించడమే నా అసలు పని అని నవ్వుకే నడకలు నేర్పి గలిగిన హాస్య నట దిగ్గజం అల్లు.
రేలంగి తరువాత 'పద్మశ్రీ' అందుకున్న హాస్యనటుడుగా చరిత్ర సృష్టించారు. హోమియోపతి డాక్టర్‌గా పలు సేవాకార్యక్రమాలు అందించారు. తెలుగు సినీ పరిశ్రమలో నటుడిగా ఎంత బిజీగా వున్నా వైద్య వృత్తిని మాత్రం వదల్లేదు. వీలైనప్పుడు నటీ నటులకు కూడా తన వైద్యాన్ని అందించారు. నిర్మాతగా మారి గీతా ఆర్ట్స్ బ్యానర్ స్థాపించి అనేక సూపర్‌హిట్స్ అందించారు.

ఆయన నాటి స్వతంత్ర పోరాటంలో భాగస్వామిగా, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు కూడా వెళ్లారు. అల్లు రామలింగయ్య (అక్టోబర్ 1, 1922 – జూలై 31, 2004) నటునిగా, వైద్యుడిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా, తత్వవేత్త. లోతైన తత్వవేత్తగా, నిర్మాతగా, ఎందరికో మార్గదర్శకుడిగా, గురువుగా విభిన్న సేవలు అందించారు. ఆయన కుమారుడు అల్లు అరవింద్ సినీ నిర్మాతగా, . మెగా స్టార్, చిరంజీవి అల్లుడు, మనమళ్లు చరణ్, అర్జున్, శిరీష్ సినీ పరిశ్రమలో రాణించడం విశేషం. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో 1922 అక్టోబర్ 1న అల్లు రామలింగయ్య జన్మించారు. పాలకొల్లులో ఉన్నక్షీర రామలింగేశ్వర స్వామి గుర్తుగా తల్లిదండ్రులు రామలింగయ్యని పేరు పెట్టుకున్నారు. అల్లు చదువులో పెద్దగా రాణించ లేదు. ఆకతాయిగా తిరుగుతూ అందరినీ అనుకరిస్తూ నవ్వించేవారు. ఇదే క్రమంతో నాటకాల్లో నటించాలనే ఉత్సాహం పెరిగింది. ఊళ్లోకి ఎవరు నాటకాల వాళ్ళు వచ్చినా వారి వెంటే తిరుగుతూ ఉండేవారు. వాళ్లతో స్నేహం చేయడం, ఏదైనా చిన్న వేషం ఇమ్మని అడగడం నిత్యకృత్యంగా చేసుకున్నారు.
ఓ సారి వాళ్ల ఊళ్లో 'భక్త ప్రహ్లాద' నాటకం చూస్తుండగా.. బృహస్పతి వేషం వేస్తున్న పిల్లాడు బాగా చేయడం లేదనిపించి...ఇంట్లోంచి బియ్యం దొంగతనం చేసి వాటిని అమ్మి నాటక కాంట్రాక్టరుకు మూడు రూపాయలు ఎదురిచ్చి ఆ వేషం తనే వేసిన తపన ఉన్న కళాకారులు. నాటకానుభవం పెద్దగా లేకున్నా కొద్దిపాటి నటనావగాహనతో తన వేషం మెప్పించారు. అలా మొదలైంది అల్లు నట జీవితం.



అల్లు నాటకాల్లో నటిస్తూనే, తన సామాజిక బాధ్యతను గుర్తెరిగి గాంధీజీ పిలుపు నందుకుని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు కెళ్లారు. జైలులో కూడా తోటివారిని పోగేసుకుని నాటకాలాడే వారు. మరోవైపు అంటరానితనంపై పోరు సలిపారు.అల్లు నాటాకాలు చూసిన గరికపాటి రాజారావు చిత్రసీమలో తొలిసారిగా 1952లో పుట్టిల్లు చిత్రంలో కూడు-గుడ్డ శాస్త్రి తరహా పాత్రను అల్లుచే వేయించారు. ఆ తరువాత హెచ్.ఎం.రెడ్డి వద్దంటే డబ్బులో అవకాశం వచ్చింది. పుట్టిల్లు చిత్రం నిర్మాణ కాలంలో తన భార్యా నలుగురు పిల్లలతో మదరాసుకు మకాం మార్చారు. అల్లు హాస్యపు జల్లునేకాదు కామెడీ విలనిజాన్ని కూడా రక్తి కట్టించాడు. ముత్యాల ముగ్గు సినిమా చిత్రీకరణకు ముందు అతను కుమారుడు ఆకస్మికంగా మరణించినా బాధను మనసులో అణుచుకుని షూటింగ్‌లో పాల్గొన్నారు అల్లు. సుమారు 1030 సినిమాల్లో కామెడీ విలనీ, క్యారెక్టర్ పాత్రలు చేసారు. 1116 చిత్రాల్లో నటించాలనే కోరిక అతనుకు తీరలేదు. అల్లు అభినయించిన చాలా పాటలకు బాలు గళం సరిగా సరి పోయింది. భారత ప్రభుత్వం 1990లో ' పద్మశ్రీ ' అవార్డుతో గౌరవించింది. రేలంగి తరువాత ' పద్మశ్రీ ' అందుకున్న హాస్యనటుడు అల్లునే. 2001 వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యున్నత ' రఘుపతి వెంకయ్య ' అవార్డు ఇచ్చింది. పాలకొల్లులో ఆయన విగ్రహం నెలకొల్పారు. 2013లో భారత చలనచిత్ర పరిశ్రమ పందేళ్ళ పూర్తి చేసుకున్న సందర్భంలో విడుదలయిన 50 తపాలా బిళ్ళలలో ఒకటి అల్లు రామలింగయ్య జ్ఞాపకార్థం విడుదలయింది. పాలకొల్లులో ఆయన విగ్రహం నెలకొల్పారు. అల్లు రామలింగయ్య 2004 జూలై 31 వ తేదీన తన 82 వ ఏట కన్ను మూసారు. మరణించే నాటికి తెలుగు చిత్రసీమలో అల్లు రామలింగయ్యది ప్రత్యేక స్థానం.
రేలంగి, రమణారెడ్డి, కుటుంబ రావు, బాలకృష్ణ వంటివారి కాలంతో మొదలు ఈతరం హాస్యనటుల వరకూ కొనసాగిన ఏకైక హాస్యనటుడు అల్లునే. అమ్మాయ్య.. అప్పుం అప్పుం లాంటి ఊతపదాలు అతను సృష్టించినవే. అల్లు
భౌతికంగా లేకపోయినా హాస్య రస ప్రధాన పాత్ర ధారిగా చిరంజీవిగా ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు..

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

దళిత క్రైస్తవ గర్జనకు తరలిరండి
హక్కుల సాధనకు ఉద్యమించండి
-30న వనపర్తిలో దళిత క్రైస్తవ గర్జన సభ



పెబ్బేరు (సింగిడి):
వనపర్తి పట్టణంలోని సెప్టెంబర్ 30న రాజనగరం రోడ్డులో ఉన్న ఆర్‌జీ గార్డెన్‌లో నిర్వహించనున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దళిత క్రైస్తవ గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, పెబ్బేరు మండల ఇన్‌చార్జి మీసాల నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. పెబ్బేరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేశపాగు చంద్రకాంత్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సభకు సామాజిక ఉద్యమకారుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. దళిత క్రైస్తవుల హక్కులు, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ సభకు పెబ్బేరు మండలం నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మాలపల్లి మస్యం, పెబ్బేరు మండల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు వసంతరావు, ఎమ్మార్పీఎస్ పెబ్బేరు మండల ప్రధాన కార్యదర్శి దేవర్ల వినోద్‌కుమార్, పసుపుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ
నూతన పట్టణ కమిటీ ఎన్నిక

అమరచింత, (సింగిడి):
ఆత్మకూరు పట్టణంలోని అన్ని వార్డులకు పార్టీ బలోపేతానికి నేడు పార్టీ కార్యాలయం నందు పట్టణ కమిటీ వెయనున్నట్లు మండల, పట్టణ అధ్యక్షులు నాగేశ్వర్, ఈర్ల దిన్నే శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపా ధ్యక్షులు జనరల్ సెక్రటరీలు యూత్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ బిసి సెల్ ఎస్టీసెల్ మహిళా అధ్యక్షురాలు సోషల్ మీడియాలో కు సంబంధించి ఆశావాహులు పేర్లు ఇవ్వాలని ఆయన కోరారు. నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ మాజీ ప్రజా ప్రతినిధులు వార్డ్ నెంబర్లు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ యూత్ కాంగ్రెస్ మహిళ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.



బల్మూరు మండలాన్ని కరువు
మండలంగా ప్రకటించాలి



బల్మూరు, (సింగిడి):
బల్మూరు మండలంలోని ఎండిపోయిన పంట పొలాలను సీపీఎం పార్టీ మండల నాయకులు సందర్శించి, నష్టపోయిన రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ.. బల్మూరు మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎకరాకు రూ. 70 వేల చొప్పున పంట నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బల్మూరు మండలాన్ని కరువు మండలంగా జిల్లా కలెక్టర్ ప్రకటించి, రైతులకు తక్షణ సహాయం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు ఎంతో ఆశతో సాగు చేసిన వరి పంట చేతికి రాకముందే పొలాల్లోనే ఎండిపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు రాకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి, నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల నాయకులు ఎండీ లాల్ మొహమ్మద్, ఆంజనేయులు, శ్రావణ్ కుమార్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి ప్రతిభా పరీక్షలో
తుమ్మనపేట విద్యార్థుల ప్రతిభ



బల్మూరు, (సింగిడి):
బల్మూర్ మండలం తుమ్మనపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండలస్థాయి ప్రతిభా పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు.
పాలమూరు ఎన్‌ఆర్ఐ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి ప్రతిభా పరీక్షలో తుమ్మనపేట పాఠశాలకు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. ఆరో తరగతి విభాగంలో కారుణ్య ప్రథమ బహుమతి, ఇందు ద్వితీయ బహుమతి సాధించగా, ఎనిమిదవ తరగతి విభాగంలో భరత్ ప్రథమ బహుమతి సాధించాడు. విద్యార్థుల విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.
అదేవిధంగా సంకల్ప సిద్ధి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చీవీమీ పరీక్షకు సంబంధించిన అధ్యయన సామగ్రిని అందజేశారు. ఈ మెటీరియల్ విద్యార్థులకు చీవీమీ పరీక్షకు సన్నద్ధం కావడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.ఏ. జహీర్, తుమ్మనపేట గ్రామ సర్పంచ్ పుట్ట సురేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్సూద్, పాఠశాల ఉపాధ్యాయులు హార్య, శేఖరయ్య జ్యోతి, హజీరా, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్కావెంజర్ల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

-టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి



దుబ్బాక (సింగిడి):ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్లకు గత ఎనిమిది నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారి వేతనాలను విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు.టీపీటీఎఫ్ దుబ్బాక మండల శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం మండలంలోని రాజక్కపేట, చెల్లాపూర్, దుబ్బాక, చీకోడ్, గంభీర్పూర్, రగోతంపల్లి, గోసాన్పల్లి, ఆకారం, రామక్కపేట, లచ్చపేట తదితర పాఠశాలల్లో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్లకు ఎనిమిది నెలలుగా వేతనాలు అందకపోవడం బాధాకరమన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ తీసుకుని పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని కోరారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు ఆలస్యంగా అందించడమే కాకుండా, ఇప్పటికీ అన్ని విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందకపోవడం శోచనీయమన్నారు. కొన్ని పాఠశాలల్లో అందించిన యూనిఫాంలు సరిగ్గా కుట్టకపోవడంతో విద్యార్థులకు సరైన సైజులు సరిపోక వాటిని ధరించలేని పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులందరికీ సరైన సైజుల్లో నాణ్యమైన యూనిఫాంలు అందించాలని కోరారు.ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం మేరకు పీఆర్సీ కమిటీ నివేదికను వెంటనే విడుదల చేసి, జూలై 2023 నుంచి పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారిన జీవో నంబర్ 25ను వెంటనే సవరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. నర్సింహారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు ఎం.డి. జమీర్ మోయుద్దిన్, జి. జానకిరాములు, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ సిహెచ్. గోపాల్ రెడ్డి, కృష్ణ, వెంకటేశం, చంద్రశేఖర్, వెంకట్, సంతోష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కళ్లల్లో వెలుగులు నింపుతున్న లయన్స్ క్లబ్



ఆమనగల్లు, (సింగిడి):
ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ప్రముఖ కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం కొనసాగింది. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు ఐదవ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలు ఎక్కువగా చూడటం తగ్గించి, కంటిని కాపాడుకోవాలని కోరారు. కొంతమంది విద్యార్థులకు దృష్టిలోపం వల్లే చూపు సరిగా కనిపించక ఇబ్బంది గురవుతున్నారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు చెప్పుకోలేక బాధపడుతుంటారని ఇలాంటి వారి కోసం కంటి శిబిరాల వల్ల వారికి అవసరమైన అద్దాలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థులు తమ కళ్ళను సుచి, శుభ్రత పాటించాలని కండ్లు బాగుంటేనే ప్రపంచంలో ఏదైనా చూడగలుగుతామని అన్నారు. విద్యార్థుల్లో చిన్న వయసులోనే కంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా గుర్తించి చికిత్స అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా భవిష్యత్తులో మరిన్ని పాఠశాలల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు చెప్పుకోలేక బాధపడుతుంటారని ఇలాంటి వారి కోసం కంటి శిబిరాల వల్ల వారికి అవసరమైన అద్దాలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో 180 మంది విద్యార్థులకు కంటి వైద్యులు ఎం చంద్రశేఖర్ కంటి పరీక్షలు నిర్వహించగా 15 మందికి అద్దాలు అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మధుకర్, ఉపాధ్యాయులు క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి అఖిల రాజ్ ఫౌండేషన్ చేయూత



దుబ్బాక,(సింగిడి):
విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలుస్తూ అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అఖిల రాజ్ ఫౌండేషన్ స్థాపకుడు తౌడ సత్యనారాయణ పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను కొంతవరకు తగ్గించడంతో పాటు, వారి చదువుకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, నాణ్యమైన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తే సమాజ భవిష్యత్తు అనే లక్ష్యంతో అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తౌడ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భవాని, అధ్యాపకులు, ఫౌండేషన్ సభ్యులు కీసరి స్వామి, ఇనుప రవి, సునీల్ కుమార్, వెంకటేష్, చంద్రం, కిషన్, నరేష్, రాజు, నరసింహులు, ఆసుక రాజు, నవీన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆమనగల్లు అభివృద్ధికి సహకరించాలి

-అన్ని వర్గాలను కలుపుకొని ఆమనగల్లు అభివృద్ధికి కృషి చేస్తున్నాం

-చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తమ ఉద్దేశం కాదు

-కలెక్టర్ ఆదేశాల మేరకే డబ్బాల తొలగింపు

పత్య నాయక్



ఆమనగల్లు, (సింగిడి):ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని చైర్మన్ పత్య నాయక్ కోరారు.మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం జరగకుండా అన్ని పార్టీల నాయకులను, అన్ని వర్గాలను కలుపుకొని ఆమనగల్లు అభివృద్ధికి కృషి చేస్తామని,సుమారు రూ. 25 కోట్ల నిధులతో నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగానే ఆసుపత్రి సమీపంలోని చిరు వ్యాపారుల డబ్బాలను తొలగించినట్లు చైర్మన్ పత్య నాయక్ తెలిపారు.చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మున్సిపాలిటీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మొత్తం 20 చిరు వ్యాపారుల డబ్బాలు ఉండగా, వాటిలో ఐదుగురు మాత్రమే స్వయంగా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, మిగిలిన 15 డబ్బాలను ఇతరులకు కిరాయికి ఇచ్చినట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎవరినీ విమర్శించేందుకు ప్రస్తావించడం లేదని, వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకే చెబుతున్నామన్నారు. గతంలో ఉన్న ఆసుపత్రి రెండో గేటును పునరుద్ధరించి తిరిగి ఏర్పాటు చేయడంతో పాటు, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు పార్కింగ్, రాకపోకల విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే డబ్బాలను తొలగించినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మిస్తున్నామని, ఇందులో మార్చురీ, డయాలసిస్ కేంద్రంతో పాటు ప్రజలకు అవసరమైన పలు వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఆసుపత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున పార్కింగ్, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పత్య నాయక్ తెలిపారు. గత పాలకవర్గం హయాంలో కూడా రోడ్డు విస్తరణలో భాగంగా రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు, పోలీస్ స్టేషన్ వెనుక మాడ్గుల రోడ్డు బీసీ హాస్టల్ సమీపంలో ఉన్న డబ్బాలను తొలగించిన విషయాన్ని ఆయనగుర్తుచేశారు. చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తమ ఉద్దేశం కాదని,పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు సహకరించాలని పత్య నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల,మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, శివలింగం, చేనేత సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీను, మాజీ వార్డు సభ్యులు పూసల సత్యం, మల్లేష్ నాయక్,అలీమ్,ధోని కుమార్ గౌడ్, , సురేష్ నాయక్, శివ, కొండల్ రెడ్డి, దేవరశెట్టి మహేష్, ఫెరోజ్, సురేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

సంగారెడ్డిలో నిర్మల జగ్గారెడ్డి పర్యటన

-అంబేద్కర్ స్టేడియంలో నేషనల్ లెవల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ మీట్ ఎంపిక ప్రక్రియ లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు అందజేత

-ప్రైడ్ ఆసుపత్రిలో మెకానికల్ సీపీఆర్ పరికరాన్ని ఆవిష్కరించిన నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి బ్యూరో,(సింగిడి):
మాజీ టీపీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మంగళవారం సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన నేషనల్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు.జాతీయ స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ మీట్‌కు సంగారెడ్డి జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను ఆమె పరిశీలించారు. నవంబర్ 14, 16 తేదీల్లో జిల్లాలోని వోక్సెన్‌లో జరగనున్న పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విజేతలకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోహైల్ అలీ, కార్యదర్శి జావిద్ అలీ, రవి, పీఈటీలు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.ప్రైడ్ హాస్పిటల్‌లో ఆధునిక వైద్య పరికరాల ప్రారంభంఅనంతరం సంగారెడ్డి పట్టణంలోని ప్రైడ్ హాస్పిటల్‌లో నూతన వైద్య పరికరాలను నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ఉపయోగపడే మెకానికల్ సీపీఆర్ (ఝూ=) పరికరాన్ని ఆమె ప్రారంభించారు. అలాగే గుండెలోని రక్తనాళాల్లో వాల్వ్ బ్లాకేజీ పరిమాణాన్ని గుర్తించేందుకు ఉపయోగపడే ఆధునిక వైద్య పరికరాన్ని కూడా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆధునిక వైద్య సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వేగంగా, మెరుగైన వైద్యం అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్ మాథ్యూస్, డాక్టర్ అనిల్,నాయకులు ప్రవీణ్, కూన వేణు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి రూ.లక్ష సాయం



బల్మూరు,(సింగిడి):
బల్మూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి కష్టపడి నీట్ సీటు సాధించింది. అయితే నీట్ చదవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అచ్చంపేట పట్టణానికి చెందిన ఎస్ రాజు విద్యార్థినిని కలిసి ఆర్థికంగా నిలిచాడు.తన వంతుగా రూ.లక్ష రూపాయలను విద్యార్థినికి అందజేశారు. ఎస్ రాజు చేసిన ఈ సహాయానికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , కాలనీ వాసూలు పాల్గొన్నారు.

బాలికల సాధికారత,
కౌమార దశపై అవగాహన సదస్సు
-హాజరైన అమరచింత ఎస్సై స్వాతి



అమరచింత,(సింగిడి):
మండలంలోని జడ్పీహెచ్ఎస్ మస్తిపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకటన్న అధ్యక్షతన మంగళవారం “బాలికల సాధికారత మరియు కౌమార దశ” పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమరచింత ఎస్ఐ స్వాతి హాజరై మాట్లాడుతూ.. బాలికలు ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కౌమార దశ మార్పులపై అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయాల్లో ‘షీ టీమ్స్’, 1098, డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.విశిష్ట అతిథిగా హాజరైన సర్పంచ్ డి. సాంబశివుడు మాట్లాడుతూ బాలికల విద్యకు గ్రామం తరపున పూర్తి సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామన్ గౌడ్, నాగరాజు, వరప్రసాద్, వెంకటేశ్వరమ్మ, బాలస్వామి పాల్గొన్నారు.

సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులకు క్రీడా పోటీలు



శ్రీరంగాపూర్,(సింగిడి): శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రత్యేక అవసరాల పిల్లల (సీడబ్ల్యూఎస్ఎన్) విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. మండల విద్యాధికారి టి. హనుమంతు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఈ. జ్యోతి ఆధ్వర్యంలో సీనియర్, జూనియర్ విభాగాల్లో 100 మీటర్ల పరుగు, మ్యూజికల్ చైర్స్, జిగ్‌జాగ్ పరుగు, నిమ్మకాయ-చెంచా, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్రీన్ బేగం, స్వామి, శ్రీలత, పీఈటీ మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు, బెల్టుల పంపిణీ



శ్రీరంగాపూర్, (సింగిడి):
పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నరసింహ మాట్లాడుతూ ఏకరూప దుస్తులు విద్యార్థుల మధ్య సమానత్వానికి ప్రతీకగా నిలుస్తాయని, ఎవరూ ఎక్కువా.. తక్కువా కాదనే భావనను పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల వెంకటయ్య, ఏపీసీ చైర్మన్ రేణుకమ్మ, ఉపసర్పంచ్ బంగారు బిచ్చన్న, రమేష్, చిన్నస్వామి పాల్గొన్నారు.

సంకటహర చతుర్థి
స్వామివారికి అభిషేకాలు



అల్వాల్, (సింగిడి):
కానాజీ గూడ డైరీ ఫార్మ్ రోడ్ ల వెలసినమరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం మంగళవారం సంకష్టహర చతుర్థి స్వామివారికి అభిషేకాలు హోమాలు 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకము తామెర మల్లెపూలతో లక్ష్మీ గణపతి మూల మంత్ర హవనము మహాలక్ష్మి హోమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఆలయ అభివృద్ధికి భక్తుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని వస్తు రూపేనా కానీ ధనం రూపేనా విరాళాలు అందించాలని భక్తులను కోరారు.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
సింగిడి

నిందితులను వెంటనే అరెస్టు చేయాలి



తాడూర్, (సింగిడి):
మండల కేంద్రంలోని రైస్ మిల్లులో 19.59 కోట్ల ప్రభుత్వ ధాన్యం మాయం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అంతటి కాశన్న డిమాండ్ చేశారు మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో చోటు చేసుకున్న భారీ ధాన్యం కుంభకోణం పై సమగ్ర విచారణ జరిపించి శిక్షించాలని కోరారు. శ్రీలక్ష్మి నారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో ఉద్దేశపూర్వకంగానే కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దారి మళ్ళించారని ఆరోపించారు సివిల్ సప్లై మరియు పోలీసు అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనకీలలో ప్రభుత్వ ధాన్యం కొరత ఉన్నట్లు నిర్ధారణ అయిందని తెలిపారు సంఘటనపై మిల్లు మేనేజింగ్ పార్ట్నర్ సుధాకర్ రావు తో పాటు మరో నలుగురు భాగస్వాములను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏనుపోతుల కాశన్న బాలరాజు రాములు చంద్రయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు

పోషణ మాసం – బాలల పరిరక్షణ హక్కులపై అవగాహన



తొగుట (సింగిడి):
లింగంపేట సర్పంచ్ గొడుగు జయమ్మ నర్సింలు అధ్యక్షతన పోషణ మాసం సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం మరియు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంగడి సూపర్వైజర్ శ్రీలేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పోషక విలువైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని తల్లిదండ్రులకు తెలియపరిచారు. అదేవిధంగా గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి, విద్యార్థులకు బాలల హక్కులు, బాలల పరిరక్షణ చట్టాలు మరియు పిల్లల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భారత మరియు గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీ కూడలిలో బీజేపీ నిరసన

–సీఎం దిష్టిబొమ్మ దగ్ధం .. ఉద్రిక్తత



అమరచింత, (సింగిడి):
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల "జై శ్రీరామ్", "హర హర మహాదేవ్" నినాదాలపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు ఆదేశాల మేరకు అమరచింతలో బీజేపీ నాయకులు మంగళ వారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గాంధీ కూడలిలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టి అక్కడి నుంచి బీజేపీ జెండా కట్ట వంకు ర్యాలీగా బయలుదేరారు. జెండా కట్ట వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ బీజేపీ నాయకులు దిష్టిబొమ్మను దగ్ధం చేసి, సీఎం వ్యాఖ్యలపై ఆయన హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు, 8వ వార్డు కౌన్సిలర్ మేర్వ రాజు, 9వ వార్డు కౌన్సిలర్ విష్ణు, బీజేపీ రూరల్ ప్రెసిడెంట్ డ సర్పంచ్ మల్లారెడ్డి, క్యామా భాస్కర్, గొల్ల శ్రీనివాసులు, గోవర్ధన్, అనిల్, శ్రీను, తిర్నాపల్లి రవి, హమాలీ వెంకటేష్, చాకలి రవి, తోకలి గణేష్, బీజేవైఎం టౌన్ నాయకులు వగ్గ సందీప్, ఉదయ్ గౌడ్, వగ్గ సాయి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ్యాగులు, బూట్లు, పంపిణీ



పెబ్బేరు, (సింగిడి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న బ్యాగులు, బూట్లు, సాక్సుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ భద్రాసేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు బ్యాగులు, బూట్లు, సాక్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భద్రాసేన్ మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం అవసరమైన వస్తువులను అందించడం అభినందనీయమ న్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన బ్యాగులు, బూట్లు, సాక్సులను ప్రభుత్వం అందించడం సంతోషకరమన్నారు. విద్యార్థుల చదువుకు బ్యాగులు, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు బూట్లు, క్రమశిక్షణకు అవసరమైన అలవాట్లు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. విద్యే భవిష్యత్తుకు పునాది అని, ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హనుమంత్ రెడ్డి, సి. కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్, రవీందర్, జాకీర్ హుస్సేన్, వెంకటలక్ష్మి, శిల్ప, ఈశ్వర్, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ రూ. 500కే ఇస్తామన్న మాట ఏమైంది సీఎం గారు?

వెల్దుర్తి, (సింగిడి):
మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎంఎస్ మహిళా విభాగం నాయకురాలు పల్లె పార్టీ మాధవి మాదిగ ఒక ప్రకటనలో ఈ సందర్భంగా మాట్లాడారు మంగళవారం నాడు అనగా 29 2026 మంగళవారం రోజున విషయమేమనంగా మరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చే ముందు తలపెట్టిన అటువంటి ఆరు గ్యారెంటీల హామీ పథకాలలో ఒకటైనటువంటి మరి ఉచిత గ్యాస్ 500 రూపాయలకే ఉచిత గ్యాస్ అన్నారు ఎల్పిజి గ్యాస్ హెచ్పి ఇండియన్ గ్యాస్ భారత్ గ్యాస్ ఇలా తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు మరి ఎక్కడ చూసినా 500 గ్యాస్ పస్తుందన్నమాట ఎక్కడ జనాలలో వినపడడం లేదు అని ఎమ్మార్పీఎస్



నాయకురాలు ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం 500 కు 500 అంటే రెట్టింపు ధర తీసుకుంటున్నారు అని ఫిర్యాదును నమోదు అవుతున్న సందర్భంగా మరియు మీడియాతో తెలియ జేయడమేమనగంటే మరి వారి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని గ్యాస్ ఏజెన్సీలను కాంటాక్ట్ చేసినప్పటికీ మేం అక్కడికి వెళ్లి విషయం తెలుసుకున్నప్పటికీ ప్రభుత్వం ఇవ్వకపోతే మేం మాత్రం ఏం చేయగలం అని అన్నారు లేటుగాను డబ్బులు అకౌంట్లో వస్తాయి అంటున్నారు గానీ అది కూడా గ్యారెంటీ లేదు మేమేం చెప్పలేం కదా అని అన్నారు అదేవిధంగా మాకు ఎటువంటి సమాచారం లేదని తెలిసి చెప్తున్నారు మరి గ్రామీణ ప్రాంత నివాసులు ఎలా భ్రతుకుతారు అనే విషయంపై కాస్త ప్రభుత్వం చొరవ తీసుకొని మరి 500 రూపాయలకు గ్యాస్ పంపిణీ అన్నమాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకురాలు తెలిపారు అలాగే నిరంతరం ప్రజలకు అందించాలని మరి ఎట్టి పరిస్థితుల్లోనూ 500 రూపాయలకే గ్యాస్ అందజేత చేయాలని ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం ఎంఎంఎస్ తరపున కోరుతూ విజ్ఞప్తి చేయుచున్నాము మరి లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు మరొక విషయం ఏమనగా గ్యాస్ సిలిండర్ మినిమం 14 కేజీల పైనే ఉండాలని నిర్దిష్టమైన తూకం ఉంది మరి చాలామంది తక్కువ తూకం వస్తుందని కొన్ని కొన్ని పట్టణాలలో గ్రామాలలో ఆరోపణలు ప్రజలు ఎదుర్కొంటున్నారు మెదక్ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల వినపడుతున్నవి వెలుగులోకి వస్తున్నాయి ఇట్టి విషయాన్నీ డిస్ట్రిబ్యూటర్లు కానీ అటు ప్రభుత్వం గానీ శ్రద్ధ తీసుకొని మరి ప్రజలకు అండగా నిలవాలని మెదక్ జిల్లా మహిళా విభాగం ఎంఎంఎస్ పల్లెపాటి మాధవి మాదిగ కోరుతున్నాము అని అన్నారు

పేదల బతుకులతో చెలగాటం ఆడొద్దు

-చిరు వ్యాపారులకు అండగా బీజేపీ ధర్నా

-చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం చూపించాలి

-తల్లోజు ఆచారి

ఆమనగల్లు, (సింగిడి):
ఆమనగల్లు ప్రభుత్వాసుపత్రి ముందు 40 ఏళ్లుగా చిరువ్యాపారాలు చేసుకుంటున్న వారిని ముందస్తు సమాచారం లేకుండా మున్సిపల్ సిబ్బంది తొలగించడంపై జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం డబ్బాల తొలగింపు సందర్భంగా చిరు వ్యాపారులకు స్థానిక బీజేపి నేతలు మద్దతుగా నిలిచారు. చిరు వ్యాపారులతో కలిసి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేపట్టారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఆమనగల్లు



పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి ముందు 40 సంవత్సరాలుగా చిరు వ్యాపారాలు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నాయని, డబ్బాలు తొలగించి వారి జీవనోపాధి మీద పోట్ట కోట్టకూడదన్నారు. గతంలో షాద్నగర్, హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిని అనుసరించి ఉన్న 250 డబ్బాలను తొలగించడంతో చిరు వ్యాపారులు వలసలు వెళ్లారని, తోలగించిన స్థానంలో ఇటీవల కొత్తగా డబ్బాలను ఏర్పాటు చేసుకున్నారని, డబ్బాలను తోలగించడం వల్ల ఎవరికి లాభం జరిగిందని ప్రశ్నించారు. ట్రాఫిక్, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేని ఆసుపత్రి ముందు డబ్బాలను ఎందుకు తోలగిస్తున్నారని మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. పాత బస్టాండ్ స్కూల్ వద్ద పెద్ద పెద్ద గుడిసెలను ఏర్పాటు చేసుకోని, రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్కు అంతరాయం ఏర్పాటు చేస్తుంటే కనబడడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వాసుపత్రి ముందు డబ్బాలను తోలగిస్తే వందలాది కుటుంబాలు వలసపోయే ప్రమాదం నెలకోందని ఆరోపించారు. చిరు వ్యాపారులకు ఎలాంటి సమాచారం అందించకుండా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయడం సరికాదని, బాధితుల జీవనోపాధిని దెబ్బతీయకుండా, పేదల బతుకులతో చెలగాటం ఆడవద్దని అధికారులను హెచ్చరించారు. అధికారులు వెంటనే వారికి ప్రత్యామ్నాయ స్థలం చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మాజీ జెడ్పిటిసి కండె హరి ప్రసాద్, మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గీత ఆచారి, కౌన్సిలర్లు సునీత ప్రశాంత్ నాయక్, మొక్తాల వెంకటయ్య, నిరంజన్ నాయక్, ధోళి, ఎర్రవోలు మహేష్, కో ఆప్షన్ నెంబర్స్ అల్లాజ గౌడ్, మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్స్ కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, చెక్కల లక్ష్మణ్, కృష్ణ నాయక్, శ్రీశైలం యాదవ్, కండె భాస్కర్, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, వడ్డే రాజు, గోరటి భరత్, ఎర్రవోలు కృష్ణ, బైకని అశోక్, పెద్దయ్య, తోట మల్లేష్, గోజే ఆనంద్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, చిరు వ్యాపారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం

జిన్నారం /గుమ్మడిదల , (సింగిడి):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు హిందూ సమాజంపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అన్నారం గ్రామం వద్ద మెదక్--హైదరాబాద్ జాతీయ రహ దారిపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రజల మనోభావాలను అగౌరపరుస్తూ



బాధ్యతా యుతంగా మాట్లాడాలని బీజేపీ నాయకులు మండి పడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హిందూ సమాజంపై అనుచిత వ్యా ఖ్యలు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగతంగా లేదా ఏదైనా సమాజం మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయకూడదని బీజేపీ నాయకులు అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలను బీజేపీ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోదీ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో సేవలు

జిన్నారం /గుమ్మడిదల,(సింగిడి):
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలోని సేవా ఆశ్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు వృద్ధులకు మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు పండ్లను పంపిణీ చేశారు. వృద్ధులతో కొంత సమయం గడిపిన నాయకులు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సేవాభావం, మానవత్వం, పెద్దల పట్ల



గౌరవాన్ని చాటిచెప్పే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మోదీ జన్మదిన వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావాలనే ఉద్దేశంతో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోణం విఠల్, జిల్లా ఇన్‌చార్జి రమన్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ నల్లగండ్ల అశోక్ కుమార్, గుమ్మడిదల మున్సిపాలిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఐలేష్, గడ్డపోతారం మున్సిపాలిటీ అధ్యక్షుడు మద్దూరి రాజు, ఓబీసీ మోర్చా గుమ్మడిదల మున్సిపాలిటీ అధ్యక్షుడు శివరాత్రి రాజు, ఓబీసీ మోర్చా జిన్నారం మున్సిపాలిటీ అధ్యక్షుడు వై. శ్రీను యాదవ్, మల్లేశం, బాగయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

బిజినపల్లి, (సింగిడి):
పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బిజినపల్లి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు



ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పేద కుటుంబాలు సొంత ఇల్లు నిర్మించుకునేలా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులకు మంజూరు పత్రాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇంకా సంక్షేమ పథకాలు అందాల్సిన అర్హులందరికీ త్వరలోనే ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, తహశీల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో కథలప్ప, గృహ నిర్మాణ శాఖ సహాయ ఇంజినీర్ అంజలి దేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు, నాయకులు అల్లిపురం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నజీర్, గోవిందు నాయక్, మండల నాయకులు నాగేష్, నిరంజన్ రావు, పండ్ల పాషా, బాల పీర్, మిద్దె సూరి, లేట్ల బాలస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు, మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పెబ్బేరు వార్డుల్లో అపరిశుభ్రత రాజ్యం

– మున్సిపల్ అధికారుల తీరుపై బీజేపీ ఆగ్రహం



పెబ్బేరు (సింగిడి):
పెబ్బేరు పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, పదకొండు, పన్నెండు వార్డుల్లో నెలకొన్న పారిశుధ్య సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అపరిశుభ్రతతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించారు. పలు ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురికి కాలువలు పూడుకుపోవడం, కంపచెట్లు విపరీతంగా పెరగడం, మ్యాన్‌హోళ్లు దెబ్బతినడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పట్టణంలోని నాలుగు, ఐదు, ఆరు వార్డుల పరిధిలో డి. శ్రీదేవి ఇంటి నుంచి కుమ్మరి వీధి వంకు వెళ్లే రహదారి వెంట కంపచెట్లు విపరీతంగా పెరిగి, చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారిందని బీజేపీ నాయకులు తెలిపారు. ఏడో వార్డులోని ఎంఆర్ఓ కార్యాలయ రహదారిపై చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు పందులు సంచరిస్తూ పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిదో వార్డులో మురికి కాలువలు చెత్తతో నిండిపోయి మురుగునీరు నిల్వ ఉండటంతో దోమల బెడద తీవ్రంగా మారిందని, దీనివల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పదకొండో వార్డులో భూగర్భ మురుగునీటి కాలువలపై ఉన్న మ్యాన్‌హోల్ మూతలు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయని, ఎలాంటి ప్రమాదాలు జరగకముందే వాటికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. అదేవిధంగా పన్నెండో వార్డులోని ఉన్నత పాఠశాల పరిసర ప్రాంతాలు, కుమ్మరి గిరి ప్రాంతంలో దట్టంగా కంపచెట్లు పెరిగి, తీగలు అల్లుకుపోవడంతో పాటు దోమల సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులు ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారడమే కాకుండా ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య నిర్వహణపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తక్షణమే తొలగించాలని, మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు కోరారు. దెబ్బతిన్న మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేపట్టి, ప్రమాదకరంగా మారిన కంపచెట్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి రాఘవేంద్ర గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రంగస్వామి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నరసింహనాయుడు, రాష్ట్ర సీనియర్ నాయకుడు చింతల రామకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు బలరాం, సత్తన్న గౌడ్, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనకు అక్టోబర్ 2న నిరసనలు



పెబ్బేరు (సింగిడి):
వనపర్తి జిల్లా పెబ్బేరు జర్నలిస్టుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం, సామాజిక, ఆర్థిక ప్రయోజనాల సాధన కోసం అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు తెలిపారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించనున్న 'డిమాండ్ల దినోత్సవం'లో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ సముదాయ భవనంలో జిల్లా కార్యదర్శి బి. రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం అక్టోబర్ 2న తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్లు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులకు జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి మీడియా రంగంలో వస్తున్న మార్పులు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లకు అనుగుణంగా నూతన మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని మాధవరావు డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు చోటుచేసుకోకుండా వారి భద్రతకు ప్రత్యేక జాతీయ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో జర్నలిస్టులకు చట్టబద్ధంగా కల్పించిన ఉద్యోగ భద్రత, సేవా నిబంధనలు, వేతనాలు, ఫిర్యాదుల పరిష్కారానికి సంబం ధించిన హక్కులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ధరల పెరుగుదల, జీవన వ్యయానికి అనుగుణంగా జర్నలి స్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బందికి న్యాయమైన వేతనాలు అందించేందుకు నూతన వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది ఎదుర్కొంటున్న వేతన, ఉద్యోగ భద్రత సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత కల్పించాలి:
తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని మాధవరావు కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు జారీ చేసి, నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయాలు కల్పించడంతో పాటు అక్రిడిటేషన్ కార్డులు, గుర్తింపు క

కిషన్‌నగర్ వద్ద ప్రమాదకరంగా గుంత..
వాహనదారులకు తప్పని ఇబ్బందులు



హుస్నాబాద్ (సింగిడి):హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామ సమీపం లోని కిషన్‌నగర్ హనుమాన్ దేవాల యం వద్ద హుస్నాబా ద్--జనగాం ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. గుంత వాహనదా రులు దగ్గరకు వచ్చే వరకు స్పష్టంగా కనిపించకపోవడంతో ఒక్కసారిగా గుంతను తప్పించుకు నేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చే వాహ నాలతో ఇబ్బందులు ఏర్పడుతున్నా యని వాహనదా రులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంత కనిపిం చక పోవడంతో ప్రమాదాల ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే రహదారికి సమీపంలో సమీకృత కార్యాలయం ఉండటంతో నిత్యం వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి రాకపోకలు సాగిస్తున్నారు. అంతేకాకుండా ఉన్నతాధికారులు సైతం ఇదే రహదారి మీదుగా నిత్యం ప్రయాణం కొనసాగిస్తుంటారు. ఇంత రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతను అధికారులు పట్టించుకోకపో వడంపై స్థానికులు, వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిన్న గుంత పెద్ద ప్రమాదానికి దారితీయక ముందే ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి వెంటనే గుంతను పూడ్చి రహదారిని సరిచేయాలని వాహనదారులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామాభివృద్ధికి బాటలు..
కొయ్యూరులో వికసిత్ భారత్ ప్రణాళిక
- గ్రామాభివృద్ధి పనులకు ప్రాధాన్యత..

జీపీడీపీ 2026-27 ప్రత్యేక ప్రణాళికపై చర్చ



మల్హర్,(సింగిడి): కొయ్యూరు గ్రామ పంచా యతీలో వికసిత్ భారత్--గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (జీపీడీపీ) 2026-27 ప్రత్యేక ప్రణాళిక సమావేశాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్, మల్హర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో వార్డు సభ్యుడు శశివర్ధన్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గుర్తించారు. గ్రామస్తుల నుంచి సూచనలు, అభిప్రాయా లను స్వీకరించి, వాటి ఆధారంగా అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికలో చేర్చారు. టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వికసిత్ భారత్ లక్ష్యాలు, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు. సమావేశంలో మహిళా నాయకులు తేప్పల రజిత, వేమనూరి రమ, యూత్ అధ్యక్షుడు లాకావత్ రాజేందర్, దేవేందర్, గుంటి వెంకటేష్, వేల్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో
మోదీ జన్మదిన వేడుకలు
వృద్ధులకు అన్నదానం..


పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ...



ములుగు (ప్రతినిధి),(సింగిడి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా మంగపేట మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కస్తూరిబాయి మహిళా మండలిలోని వృద్ధాశ్రమంలో సుమారు 60 మంది వృద్ధులకు అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఓబీసీ అధ్యక్షుడు దండిగ వెంకటేశ్వర్లు, జిల్లా ఓబీసీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో నిత్యం పారిశుధ్య సేవలు అందిస్తున్న కార్మికులను గౌరవిస్తూ మంగపేట గ్రామపంచాయతీ సిబ్బందికి కూరగాయలు, బియ్యం పంపిణీ చేశారు. మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పళ్ల బుచ్చయ్య చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం పంచాయతీ కార్యదర్శిని శాలువాతో సన్మానించారు. పంచాయతీ కార్యాలయ పరిసరాల్లో జిల్లా మహిళా కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం బీజేపీ కార్యాలయం ఎదుట ఎస్ఐఆర్ (ఎస్ఐఆర్) అం శంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపిస్తూ రాష్ట్ర పార్టీ సూచన మేరకు మండల అధ్యక్షుడు రావుల జానకిరావు ఆధ్వ ర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల కమిటీ, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పిఆర్టియూ టీఎస్ మల్హార్
నూతన కార్యవర్గం ఎన్నిక
- మండల అధ్యక్షుడిగా పాకాల తిరుపతిరెడ్డి..

కార్యదర్శిగా గజాడి మహేష్



మల్హర్, (సింగిడి): పిఆర్టియూ టీఎస్ మల్హర్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పాకాల తిరుపతిరెడ్డి, కార్యదర్శిగా గజాడి మహేష్ ఎన్నికయ్యారు. సహాయ అధ్యక్షులుగా మహేందర్, గీత, ఉపాధ్యక్షులుగా మహిపాల్, శైలజ, కార్యద ర్శులుగా సాంబయ్య, శాంతిలత ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు రేగురి సుభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కుసుమ కిరణ్‌కుమార్ ఆధ్వ ర్యంలో ఎన్నికలు నిర్వహించగా, ఎన్నికల పరిశీలకుడిగా సురేష్ వ్యవహరించారు. నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా, రాష్ట్ర నాయ కులు అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణతో పాటు సంఘాన్ని మరింత బలోపేతం చేసేం దుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం
అక్టోబర్ 2న దేశవ్యాప్త నిరసనలు

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల నిరసన.
రాష్ట్రపతికి డిమాండ్ల లేఖ..
నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.
జర్నలిస్టులకు జీవిత భద్రత కల్పించాలి.

డోర్నకల్/మరిపెడ (సింగిడి):జర్నలిస్టుల హక్కులు, వృత్తిపరమైన భద్రత,సామాజిక సంక్షేమం కోసం అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా "డిమాండ్ల దినోత్సవం" నిర్వహించనున్నట్లు టీయూ డబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు తెలిపారు.ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కార్యక్రమాలను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.విరాహత్ అలీ,కె.రాంనారాయణ పిలుపునిచ్చారు. అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద అక్టోబర్ 2న ఉదయం 10 గంటలకు జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించను న్నారు.అనంతరం జిల్లా కలెక్టర్,ఎంపీ,ఎమ్మెల్యేలకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు అందజేయనున్నట్లు జిల్లా యూనియన్ నాయకులు తెలిపారు.కర్ణాటకలోని బెంగళూరులో ఇటీవల జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై "డిమాండ్ల దినోత్సవం" నిర్వహిం చాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ ఆందోళనలో భాగంగా మీడియా రంగం ఎదుర్కొంటున్న కీలకమైన నిర్మాణాత్మక, చట్టపరమైన సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని కోరనున్నట్లు తెలిపారు.పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు జర్నలిస్టులు,మీడియా సిబ్బందికి సామాజిక,ఆర్థిక భద్రత కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

- ప్రజాస్వామ్య పరిరక్షకులపై దాడులు అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలి..

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా భావించే జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని యూనియన్ నాయకులు పేర్కొన్నారు .ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యతలో ఉన్న జర్నలిస్టులపై దాడులు,బెదిరింపులు,వేధింపులు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు సంపూర్ణ భద్రత కల్పించడంతో పాటు,వారిపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు.జర్నలిస్టుల జీవితాలకు భద్రత కల్పిస్తూ,వారు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ వృత్తి బాధ్యతలు నిర్వర్తించేలా ప్రభుత్వం చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం,ప్రభుత్వ పాలనలో లోపాలను ప్రశ్నించడం,ప్రజల గొంతుకగా నిలవడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని,అలాంటి వృత్తిలో ఉన్నవారిపై దాడులు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆందోళనక రమని పేర్కొన్నారు.జర్నలిస్టుల భద్రతకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు,రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి, వారి విధులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

- జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇవ్వాలి...

వార్తా సేకరణలో భాగంగా జర్నలిస్టులు నిత్యం వివిధ ప్రాంతాలకు ప్రయాణించాల్సి ఉంటుందని,ముఖ్యంగా రైల్వే ప్రయాణాలు వృత్తిపరమైన విధుల్లో కీలకంగా ఉంటాయని యూనియన్ నాయకులు తెలిపారు.దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి ప్రజా సమస్యలు,సామాజిక అంశాలు,ప్ర భుత్వ కార్యక్రమాలు,ప్రజలకు సంబంధించిన పరిణామా లను క్షేత్రస్థాయిలో సేకరించి వార్తలుగా అందించేందుకు జర్నలిస్టులకు ప్రయాణ సౌకర్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.గతంలో జర్నలిస్టులకు అందుబాటులో ఉన్న రైల్వే పాస్ సౌకర్యాన్ని పునరుద్ధరించి,అర్హులైన జర్నలి స్టులకు రైల్వే పాసులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వార్తా సేకరణ కోసం దేశ వ్యాప్తంగా ప్రయాణించే జర్నలిస్టులకు రైల్వే ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి వృత్తిపరమైన బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

- నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి..

చివరి పత్రికా కమిషన్ తన నివేదికను దశాబ్దాల క్రితం సమర్పించిందని,అప్పటి నుంచి మీడియా రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని నాయకులు తెలిపారు.ముద్రిత పత్రికలతో పాటు ప్రసార మా ధ్యమా లు,ఆన్‌లైన్ వార్తా వేదికలు,సామాజిక మాధ్యమాలు విస్తరించిన నేపథ్యంలో మీడియా రంగాన్ని సమగ్రంగా అధ్యయనం చేసేందుకు నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మీడియా యాజమాన్య కేంద్రీకరణ,నియంత్రణ చట్టాలు,డిజిటల్ మాధ్యమాల్లో ఆదాయ మార్గాలు,జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యలు,నైతిక ప్రమాణాలు తదితర అంశాలను పరిశీ



లించి,మీడియా రంగానికి అవసరమైన విధానాలను రూపొందించేలా నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల భద్రతకు జాతీయ చట్టం తీసుకురావాలి..

దేశవ్యాప్తంగా జర్నలిస్టులు విధి నిర్వహణలో వివిధ రకాల సమస్యలు, ఒత్తిళ్లు,బెదిరింపులు,దాడులు,వేధింపులు ఎదు ర్కొంటున్నారని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టులు,వార్తా సంస్థలకు భౌతిక భద్రతతో పాటు చట్టపరమైన రక్షణ కల్పించే విధంగా ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులు భయం,ఒత్తిడి,ప్రతీకార చర్యలకు గురికాకుండా తమ ప్రజాస్వామ్య బాధ్యతలను స్వేచ్ఛగా నిర్వహించే వాతావర ణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.జర్నలిస్టులపై దాడులు జరిగినప్పుడు వేగంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.

- రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల కింద హక్కులను పునరుద్ధరించాలి...

1955 నాటి వర్కింగ్ జర్నలిస్ట్ అండ్ అదర్ న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ చట్టం,1958 నాటి వర్కింగ్ జర్నలిస్ట్ వేతనాల నిర్ణయానికి సంబంధించిన చట్టాల స్థానంలో కొత్త కార్మిక చట్టాలు రావడంతో జర్నలిస్టుల ఉద్యోగ భద్రత,పని పరిస్థి తులు,చట్టబద్ధమైన హక్కులకు సంబంధించిన అంశాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని యూనియన్ నాయ కులు తెలిపారు.జర్నలిస్టులు,న్యూస్‌రూమ్ సిబ్బంది ప్రాథ మిక ఉద్యోగ హక్కులు,చట్టబద్ధమైన పని పరిస్థితు లు,ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన రక్షణలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

నూతన వేతన మండలి ఏర్పాటు చేయాలి..

జర్నలిస్టులు,జర్నలిస్టేతర మీడియా సిబ్బంది వేతనాలను ప్రస్తుత జీవన వ్యయాలకు అనుగుణంగా సవరించేందుకు కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని కోరారు.మజితియా వేతన మండలి ఏర్పాటై చాలా కాలం గడిచిందని,అప్పటి నుంచి జీవన వ్యయం,ద్రవ్యోల్బణం గణనీయంగా పెరిగిన నేపథ్యంలో మీడియా సిబ్బంది వేతనాలను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ముద్రిత,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలు,ఉద్యోగ భద్రత, పని పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కొత్త వేతన మండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,ఇళ్లు ఇవ్వాలి..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు,ఇళ్లు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే నాయకులు కోరారు.ఎన్నో ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తింపు ఇచ్చి,గృహ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

- జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు, నగదు రహిత వైద్యం అందించాలి...

ప్రభుత్వ ఉద్యోగులకు అందుతున్న తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేసి,నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని కోరారు.జర్నలిస్టులు తమ వృత్తిలో నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ విధులు నిర్వహిస్తున్నం దున వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.అక్టోబర్ 2న నిర్వహించే "డిమాండ్ల దినోత్సవం"లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు,ధ ర్నాలు,సమావేశాలు నిర్వహించడంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించాలని టీయూడబ్ల్యూజే పిలుపునిచ్చింది.మహ బూబాబాద్ జిల్లా కేంద్రంలో అక్టోబర్ 2వ తేదీ ఉదయం 10 గంటలకు గాంధీ విగ్రహం వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి జిల్లా,మండల యూనియన్ బాధ్యులు,జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు సిహెచ్. శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి కోరారు..

కెరీర్ లక్ష్యంతో ముందుకు సాగాలి

నల్లబెల్లి, (సింగిడి):విద్యార్థినులు తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలని నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు.విద్యార్థులు భవిష్యత్తులో సాధించా లనుకునే లక్ష్యాలను ఇప్పటి నుంచే నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా చదువుపై దృష్టి సారించాలని తహసీల్దార్ సూచించారు. అనంతరం పాఠశాలలోని వివిధ రికార్డులను పరిశీలించారు. పాఠశాల ఆవరణ, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను తనిఖీ చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలపై సిబ్బందికి తగు సూచనలు చేశారు.

ప్రతిభావంతులకు సన్మానం

9, 10వ తరగతుల్లో మంచి ప్రగతి సాధించిన విద్యార్థినులను సామాజిక ఉద్యమకారుడు బట్టు సాంబయ్య



చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ప్రేరణ కలిగించేలా పలు సూచనలు చేశారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలనిఆకాంక్షించారు.కార్యక్రమంలో రంగా పురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకూబ్‌రెడ్డి, నల్లబెల్లి గ్రామ సర్పంచి నాగెల్లి జ్యోతి ప్రకాశ్, రంగాపురం మాజీ సర్పంచి చీకటి ప్రకాశ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల ప్రత్యేక అధికారి ఆవుల సునీత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు



పాల్గొన్నారు.

కుస్తీలో రాష్ట్రస్థాయికి ముగ్గురు

హన్మకొండ జేవీఎస్‌లో ఈ నెల 28న నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ కుస్తీ పోటీల్లో నల్లబెల్లి కేజీబీవీ విద్యార్థినులు సత్తాచాటారు. అండర్-17 విభాగంలో ఏ. మానస, అండర్-14 విభాగంలో డి. శ్రీవిద్య, జి. మోక్షిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు అభినందించారు.

కష్టకాలంలో కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ అండ
దశదిన కర్మలకు రూ.10 వేల ఆర్థిక సాయం



ములుగు (సింగిడి):కార్యకర్తల కుటుం బాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగపేట మండలం బోర్‌నర్సాపురం గ్రామానికి చెందిన కర్రి రామకృష్ణ భార్య తిరుమల గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రేపు నిర్వహించనున్న దశదిన కర్మల కోసం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఈ ఆర్థిక సాయం అందించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు నూతనకంటి రాజు, సీనియర్ నాయకులు కబ్బాక లక్ష్మణ్, కొబ్బాక శేషు, జోగా రామచంద్రయ్య, నారా సంబయ్య, ఇర్సవడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ప్రారంభించిన ఇంటికే బిల్లు కష్టాలు..!

బుగ్గారం పంచాయతీ సెక్రటరీ బాగోతం...?

జగిత్యాల, (సింగిడి)::రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో దారుణం వెలుగుచూసింది. బుగ్గారం మండల కేం ద్రానికి ఎండి రఫిక్ కు మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కాగా లబ్ధి దారుడు ఇళ్ళు పూర్తి చేసి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఇళ్ళు ప్రారంభింప చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్సాగౌడ్, పంచాయతీ పాలక వర్గం పాల్గొన్నారు. అయితే ఈ ఇంటికి లాస్ట్ బిల్లురావాల్సి ఉంది. దీనికి పంచాయతీ కార్యదర్శి అక్బర్, హౌసింగ్ ఏఈ ఇబ్బం దులు పెడుతున్నారని మంగళ వారం రఫిక్ విలేకరులకు తెలిపారు. సాక్షా త్తు రాష్ట్ర సంక్షే మ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారం భించబడిన ఎండి రఫిక్ ఇందిరమ్మ ఇంటికి లాస్ట్ బిల్ ఇవ్వ డంలో పంచాయతీ కార్య దర్శి అక్బర్ తీవ్ర ఇబ్బందులకు గురిచేసు ని లబ్ధిదారుడు వాపోతున్నారు.

లబ్ధిదారుడి ఆవేదన ఏంటంటే...

"నల్లాలు ఫిట్ చేయలేదు, బిల్లు పంపితే రాకుంటే నన్ను ఏమనొద్దు అంటున్నాడు. నల్లాలు ఫిట్ చేస్తా, చేసినంక ఫొటో కొట్టి రాయండి అంటే కూడా వినడం లేదని, మంత్రి లక్ష్మణ్ కుమార్ కు చెప్పుకున్నా... నాకేమి కాదు....నీకు లాస్ట్ బిల్ ఇవ్వడం కష్టమేనని పంచాయతీ కార్యదర్శి అంటు న్నాడని లబ్ధిదారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అంతే కాదు, హౌసింగ్ ఏఈ కి ఫోన్ చేస్తే "నాకెందుకు ఫోన్ చేశావ్? నా నంబర్ ఎవరి చ్చారు?" అంటూ బెదిరిస్తు న్నారని రఫిక్ ఆరోపిస్తు న్నారు. మంత్రి ప్రారంభిం చిన ఇంటికే ఈ పరిస్థితి ఉంటే, సామాన్య లబ్ధిదారుల పరిస్థితి ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నాకు బిల్లు ఇప్పించి న్యాయం చేయాలనీ, ఇబ్బందులు, బెదిరింపులకు పాల్పడిన పంచాయతీ కార్య దర్శి అక్బర్, ఎఇ పై చర్యలు తీసుకోవాలని రఫిక్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల జిల్లా కలెక్టర్ ను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో అధికా రుల బెదిరింపులు, వేధింపులు

ఆపాలని, వెంటనే ఉన్నతాధి కారులు జోక్యం చేసుకుని లబ్ధిదారుడికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆపదలో అండగా షబ్బీర్ అలీ..
వైద్యానికి రూ.2.50 లక్షల ఎల్ఓసీ

బిక్కనూర్,(సింగిడి): పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన మట్ట భూపాల్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మహమ్మద్ షబ్బీర్ అలీ చొరవ తీసుకుని వైద్య చికిత్స కోసం రూ. 2. 50 లక్షల విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. హైదరాబాద్‌లోని షబ్బీర్ అలీ నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూపాల్ కుటుంబ సభ్యులు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బాగారెడ్డి ఉపసర్పంచ్ పొట్లూరి చైతన్య కొండల్‌రెడ్డి, ఏర్వ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యం ఎలా ఉంది..? రోగులను అడిగి తెలుసుకున్న సర్పంచ్ బండి స్వామి
- తాడిచర్ల పీహెచ్‌సీకి సర్పంచ్ బండి స్వామి ఆకస్మిక తనిఖీ
- వైద్య సేవలు, సమస్యలపై డాక్టర్‌తో చర్చ

మల్హర్, (సింగిడి): మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సర్పంచ్ బండి స్వామి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ వినయ్ భాస్కర్‌ను అడిగి తెలుసుకున్నారు.పీహెచ్‌సీకి ప్రతిరోజూ 200 మందికి పైగా ఓపీకి వస్తున్నారని డాక్టర్ వినయ్ భాస్కర్ తెలిపారు. జ్వరం, ఇతర ఆరోగ్య సమస్యలతో వచ్చే ప్రతి ఒక్కరినీ పరీక్షించి, అవసరమైన చికిత్స



అందించడంతో పాటు ఆరోగ్య జాగ్రత్తలపై సూచనలు చేస్తున్నామని వివరించారు. అనంతరం పీహెచ్‌సీలో నెలకొన్న పలు సమస్యలను డాక్టర్ సర్పంచ్ బండి స్వామి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను ఐటీ, పరిశ్రమల శాఖ



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

singidinews@gmail.com

అశ్లీల సన్నివేశాలు..

అలాంటి సినిమా ఇప్పుడైతే చేయను..: అమలాపాల్

తమిళ చిత్రం 'ఆడై' 019లో విడుదలై సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ మూవీని తెలుగులో 'ఆమె'గా రిలీజ్ చేశారు. ఇందులోని ఓ కీలక సన్నివేశంలో నటించేందుకు తాను తీసుకున్న రిస్క్ గురించి నటి అమలాపాల్తాజాగా వెల్లడించారు. ఇప్పుడు అలాంటి అవకాశం వస్తే.. కచ్చితంగా తిరస్కరిస్తానని స్పష్టం చేశారు.

"ఈ సినిమాలో నటించాలంటే చాలా భయమేసింది. దర్శకుడు రత్నకుమార్ ఆ సున్నితమైన అంశాన్ని ఎలా డీల్ చేస్తారో అనిపించింది. కథ కాకుండా కేవలం ఆ బోల్డ్ అంశంపైనే దృష్టి పెడతారేమోనని భయపడ్డా. చిత్రబృందం ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకోవడానికి నాకు దాదాపు రెండు నెలల సమయం పట్టింది. ఈ సినిమాలో నటిస్తే నా ఇమేజ్ ఏమవుతుందోనని చాలా ఆలోచించా. ఇలాంటి పాత్రలకే నన్ను పరిమితం చేస్తారేమో అనుకున్నా. దర్శకుడు, సినిమాటోగ్రాఫర్పై పూర్తి నమ్మకం వచ్చాకే ఈ ప్రాజెక్టుకు ఓకే చెప్పా. ఆ అశ్లీల సన్నివేశం చిత్రీకరణ సమయంలో.. సెట్లో అతి తక్కువ మందితో నాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకున్నారు" అని అమలాపాల్ గుర్తుచేసుకున్నారు. రత్నకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కామిని అనే టీవీ జర్నలిస్ట్గా అమలాపాల్ కనిపించారు.



తమన్నా సినిమాకు థియేటర్లలో ప్రసాదాలు



థియేటర్లో సినిమా చూస్తున్నప్పుడు నచ్చిన పాటలకు డ్యాన్స్ చేయడం, డైలాగులకు విజిల్స్ వేయడం మామూలే. అయితే ఓ బాలీవుడ్ సినిమాకు మాత్రం థియేటర్లో ప్రసాదాలు పంచి పెడుతున్నారట. తమన్నా, సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ది పవన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్'). ఇందులో బిహార్తో పాటు ఉత్తరాది ప్రజలు జరుపుకొనే ఛత్ పూజ నేపథ్యంలో తమన్నాపై ఓ పాటను చిత్రీకరించారు. దివంగత గాయని శారదా సిన్హా ఆలపించిన ఓ గీతం ఆధారంగా తెరకెక్కించిన 'ఛఠీ మైయా..' అనే ఆ పాటకు ప్రేక్షకులు, ముఖ్యంగా మహిళల నుంచి మంచి స్పందన వస్తోంది. తమ సంస్కృతిని ఆవిష్కరించిన ఈ పాట తమకెంతో నచ్చిం దని వారు చెబుతున్నారు. ఛత్ వేడుకల సమయంలో ప్రసాదంగా స్వీకరించే రెకువా (ఠ్రవనిఖు) అనే స్వీట్ కుకీలను వారు థియేటర్లలోకి తీసుకెళ్తున్నారు. 'ఛఠీ మైయా..' పాట వచ్చిన సమ యంలో రెకువాను తోటి ప్రేక్షకులకు పంచిపెడుతు న్నారు. బిహార్లోని ఓ థియేటర్కు ఛత్ పూజ సమయంలో ధరించే సంప్రదాయ వస్త్రధారణతో వచ్చిన ఓ ప్రేక్షకురాలు రెకువాను పంచుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది.

సిన్మా సింగిడి
Cinma Singidi
గురువారం
1-10-2026

ఎవరూ అడగరనేగా మీ ధైర్యం..


యూట్యూబర్లపై నటి రాధిక ఫైర్

సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్ల తీరుపై సీనియర్ నటి, నిర్మాత రాధిక శరత్కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సినిమాలతో పాటు నటీనటులు, వారి కుటుంబ సభ్యులపై కొందరు అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రివ్యూల పేరుతో హద్దులు దాటుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఈ తరహా వ్యాఖ్యలు చేశారు.



"డిజిటల్ మీడియా విస్తరిస్తున్న కొద్దీ ఇన్ఫ్లుయెన్సర్లకు విమర్శలు చేయడం చాలా సులువైంది. సినిమాలు, నటీనటులు, మహిళలు, వారి కుటుంబాల గురించి చాలా దారుణంగా మాట్లాడుతున్నారు. తమను అడిగేవారు, ఆ పేవారు ఎవరూ లేరనే ధైర్యంతోనే వాళ్లు ఇలా చేస్తున్నారు. స్మార్ట్ఫోన్లు, ఇంటర్నెట్ సులభంగా అందుబాటులోకి రావడం వల్లే ఇలాంటివి పెరిగిపోతున్నాయి" అని రాధిక పేర్కొన్నారు.

"ప్రస్తుతం సినిమా రివ్యూలు ఎవరి నియంత్రణలోనూ లేకుండా పోయాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమ స్యే అయినా, మన దగ్గర మరీ ఎక్కువగా ఉంది. కొన్నిసార్లు సినిమా బాగున్నా.. బాగాలేదంటూ కావాలనే తప్పుడు రివ్యూలను ప్రచారం చేస్తున్నారు. ఇది చాలా బాధాకరం" అని రాధిక ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఫిర్యాదులపై చర్యలు తీసుకునేందుకు ఒక బలమైన వ్యవస్థ అవసరమన్నారు



రజనీకాంత్ 'జైలర్ 2'

నాలుగో పాట రిలీజ్..

డ్యాన్స్తో అదరగొట్టిన నోరా

రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'జైలర్ 2). నెల్సన్ దిలీప్కుమార్ దర్శకుడు. సూపర్హిట్ చిత్రం 'జైలర్'కు సీక్వెల్గా ఇది తెరకెక్కుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి 'బందాస్..' పాటను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ప్రత్యేక గీతానికి జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. నోరా ఫతేహి హుషారైన స్టెప్పులతో అదరగొట్టింది. అనిరుధ్ స్వరాలందించిన ఈ పాట ఆకట్టుకుంటోంది.

ధురంధర్'కు మరోసారి సెన్సార్..

ఈసారి 50 కట్స్!

పాన్ ఇండియా స్థాయిలో ఘనవిజయం సాధించిన చిత్రం 'ధురంధర్'. రెండు భాగాలుగా వచ్చిన ఈ సినిమా ఓటీటీలోనూ విశేషాదరణ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. రణ్వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన ఈ మూవీ తాజాగా మరోసారి సెన్సార్ బోర్డు ముందుకు వెళ్లింది. సెన్సార్ బోర్డు దాదాపు 50 కట్స్ను సూచించింది. ఇప్పటికే విడుదలైన చిత్రం మళ్లీ సెన్సార్కు ఎందుకు వెళ్లిందనుకుంటున్నారా? బుల్లితెర ప్రేక్షకుల కోసం 'ధురంధర్: ది రివెంజ్' ను టెలివిజన్లో ప్రసారం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.
థియేటర్లలో విడుదలైనప్పుడు ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. దీంతో టీవీలో ప్రసారం చేయాలంటే, మరోసారి సెన్సార్ బోర్డు అనుమతి తీసుకోవాలి. ఈ నేపథ్యంలోనే సినిమాను మళ్లీ



సెన్సార్ చేయించారు. సినిమాను వీక్షించిన సెన్సార్ బోర్డు బుల్లితెర ప్రేక్షకులకు ఇబ్బందిగా అనిపించే దృశ్యాలను తొలగించాలని చెప్పింది. మొత్తంగా 45-50 కట్స్ను సూచించింది. వాటిని తొలగించిన అనంతరం 'యూ/ఏ 16o' సర్టిఫికెట్ను జారీ చేసింది. దీంతో సినిమా నిడివి దాదాపు 10 నిమిషాలు తగ్గినట్లు తెలుస్తోంది. అక్టోబరు 18న ఈ చిత్రం స్టార్గోల్డ్లో ప్రసారం కానుంది.

సినిమా అంటే వినోదం మాత్రమే కాదు..

మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్

సినిమా అంటే వినోదం మాత్రమే కాదని.. సందేశం కూడా ఉంటుందన్నారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్. 'ప్రహార్' సినిమా ట్రైలర్ లాంచ్ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 26/11 ముంబయి ఉగ్రదాడి తర్వాత సాగిన న్యాయపోరాటం నేపథ్యంలో దీనిని తెరకెక్కించారు. "కావాలనుకుంటే మనం కసబ్ను అక్కడికక్కడే కాల్చి చంపేసి ఉండేవాళ్లం. కానీ మన పోలీస్, న్యాయ వ్యవస్థలు ప్రపంచానికి సందేశం ఇచ్చాయి. భారతదేశం చట్ట ప్రకారం నడుచుకునే దేశమని నిరూపించాయి. ఉగ్రవాదికి ఉరిశిక్ష పడేలా చేయడమే కాకుండా, దాని వెనుక ఉన్న కుట్రను ప్రపంచం ముందు



ఉంచినందుకు ఉజ్వల్ నికమ్కు ప్రత్యేక ధన్యవాదాలు. ఆ దాడుల్లో పాకిస్థాన్ కుట్ర ఉందనే విషయాన్ని ఆయన న్యాయస్థానంలో రుజువు చేశారు" అని చెప్పారు. ఈ సందర్భంగా నటుడు రాజ్కుమార్ రావుపై సీఎం ప్రశంసలు కురిపించారు. గొప్ప ప్రతిభావంతుడని కొనియాడారు. అవినాష్ అరుణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఉజ్వల్ నికమ్ పాత్రలో రాజ్కుమార్ రావు నటించగా.. వామిగా గబ్బి కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా అక్టోబర్ 16న థియేటర్లలో విడుదల కానుంది. 26/11 ముంబయి ఉగ్ర దాడుల విచారణ కేసులో కీలక పాత్ర పోషించిన ప్రముఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్ జీవితం, ఉగ్రవాది అజ్మల్ కసబ్ కోర్టు విచారణ ఆధారంగా ఈ కోర్టు రూమ్ డ్రామాను తెరకెక్కించారు. 'ది అన్టోల్డ్ స్టోరీ ఆఫ్ ఉజ్వల్ నికమ్' అనేది దీని ఉపశీర్షిక.

శివ కందుకూరి 'టాల్కమ్ పౌడర్' సినిమా రిలీజ్ డేట్ ఫిక్స్..

టాలీవుడ్ యంగ్ హీరో శివ కందుకూరి 'చూసి చూడంగానే' చిత్రంతో ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆతర్వాత గమనం, మను చరిత్ర, భూతద్దం భాస్కర్, అనగనగా, 'మనమే' వంటి వైవిధ్యమైన సినిమా లతో ప్రేక్షకులను అలరించారు. ఇటీవల 'నవాబ్ కేఫ్'తో వచ్చినప్పటికీ ఆశించిన విజయం దక్కలేదు. అయినప్పటికీ ఏమాత్రం నిరాశ చెందకుండా తన కొత్త సినిమాతో అదృష్టాన్ని పరీక్షించుకోవడా నికి సిద్ధమయ్యారు. తాజాగా, శివ కందుకూరి నటిస్తున్న చిత్రానికి సంబంధించిన టైటిల్ గ్లింప్స్ విడుదల కాగా, అది ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తోంది. ఈ సినిమాకు 'టాల్కమ్ పౌడర్' అనే ఒక క్రేజీ టైటిల్ను ఖరారు చేశారు. ధర్మపత క్రియేషన్స్ బ్యానర్పై రాజ్ కందుకూరి ఈ



చిత్రాన్ని నిర్మిస్తుండగా, సాయినాథ్ పొన్న దర్శకత్వం వహిస్తున్నారు. ఇది పూర్తి స్థాయి కామెడీ ఎంటర్టైనర్గా తెరకెక్కు తున్నట్లు గ్లింప్స్ చూస్తే స్పష్టమవుతోంది. ఇందులో శివ కందుకూరి కామెడీ టైమింగ్ అదిరిపోయింది. బంటీ, అతని సాహసాలు అనే పేరుతో విడుదలైన గ్లింప్స్ చివర్లో వచ్చే "అతిగా ఆశపడే పెద్దర్... అతిగా ఆవేశపడే డీలర్ బాగుపడినట్టు చరిత్రలో లేదు. పని చేస్కో" అనే డైలాగ్ సోషల్ మీడియాలో హైలైట్ అవుతోంది. ఈ ఫన్ రైడర్ మూవీని నవంబర్ 13న గ్రాండ్గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాతో శివ కందుకూరి సరైన హిట్ కొట్టడం పక్కా అని అభిమానులు భావిస్తున్నారు.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737